మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక

www.mediatodaydaily.com

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక :185 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 7-10-2026 పేజీలు 15 వేల 5/-

సైబర్ మోసాల గుట్టురట్టు

- దక్షిణాదిని కుదిపేసిన మెగా ఆపరేషన్
- వంద మందికి పైగా అరెస్టు.. మ్యూల్ ఖాతాల ముఠాలపై ఉక్కుపాదం
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఏకకాల సోదాలు
- విదేశీ సైబర్ నేరగాళ్లతో సంబంధాలపై లోతైన దర్యాప్తు



హైదరాబాద్, అక్టోబర్ 6

దేశవ్యాప్తంగా పెరుగుతున్న సైబర్ మోసాల వెనుక పనిచేస్తున్న భారీ నెట్‌వర్క్‌పై సైబర్ సెక్యూరిటీ బ్యూరో సంచలనాత్మక చర్యలు చేపట్టింది. సైబర్ నేరగాళ్లకు మ్యూల్ బ్యాంకు ఖాతాలు, గుర్తింపు పత్రాలు, ఆర్థిక లావాదేవీలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్న ముఠాలను లక్ష్యంగా చేసుకుని గత రెండు వారాలుగా నిర్వహించిన మెగా ఆపరేషన్‌లో వంద మందికి పైగా ఏజెంట్లను అరెస్టు చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో ఒకేసారి చేపట్టిన ఈ సోదాలు సైబర్ నేరాల చరిత్రలోనే అతిపెద్ద చర్యలలో ఒకటిగా నిలిచాయి. దేశవ్యాప్తంగా వేలాది మంది ప్రజల నుంచి కోట్ల రూపాయలు కాజేస్తున్న అంతర్రాష్ట్ర సైబర్ మోసగాళ్లకు ఈ ముఠాలు కీలక సహాయకులుగా వ్యవహరిస్తున్నట్లు దర్యాప్తులో వెలుగులోకి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. సైబర్ నేరగాళ్లు నేరుగా డబ్బును తమ ఖాతాల్లోకి మళ్లించకుండా అమాయకుల పేర్లతో తెరిచిన బ్యాంకు ఖాతాలను వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వీటినే మ్యూల్ ఖాతాలుగా పిలుస్తారు. నిరుద్యోగులు, పేద ప్రజలు, గ్రామీణ ప్రాంతాల యువకులను ప్రలోభపెట్టి వారి పేర్లతో ఖాతాలు తెరిపించి, వాటిని సైబర్ మోసాలకు వినియోగిస్తున్నట్లు తేలింది. ఖాతాలకు సంబంధించిన డెబిట్ కార్డులు, పాస్‌బుక్‌లు, మొబైల్ నంబర్లు, గుర్తింపు పత్రాలను సేకరించి నేరగాళ్లకు అందించే ప్రత్యేక నెట్‌వర్క్ పనిచేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవస్థ ద్వారానే మోసపూరితంగా సేకరించిన డబ్బు దేశంలోని వివిధ ప్రాంతాలకు, విదేశాలకు తరలుతున్నట్లు సమాచారం. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యుడిని లక్ష్యంగా చేసుకుని జరిగిన భారీ మోసం కేసు దర్యాప్తులో ఈ నెట్‌వర్క్ బట్టబయలైంది.

మిగతా 13లో...

ఎర్రవల్లిలో ఆ భూముల లెక్కలు తేల్చండి..

అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు



సిద్దిపేట అక్టోబరు 6 : మీడియా టుడే

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల భూముల అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రెండు గ్రామాల్లో సర్వే వివరాలను సీఎంకు అధికారులు వివరించారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ - 325లో మొత్తం 388 ఎకరాల భూమి ఉందని అధికారులు తెలిపారు. రెవెన్యూ అధికారుల సర్వేలో 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు గుర్తించారని అన్నారు. ఈ సర్వే నంబర్‌లో 45 ఎకరాల భూమి కనిపించలేదని అధికారులు చెప్పుకొచ్చారు. ఆ 45 ఎకరాలు ఎక్కడుందో తేల్చాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆ భూమి గుర్తింపు కోసం ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల్లో సర్వే నోటిఫికేషన్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందులో భాగంగానే ఆ భూమి సరిహద్దులో ఉన్న మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులకు రెవెన్యూ రికార్డులు సబ్‌మిట్ చేయాలని అధికారులు నోటీసులు జారీ చేయనున్నారు. సర్వే నంబర్ - 325లో ఉన్న భూమిని స్థానిక అర్హులైన రైతులకు ప్రభుత్వం పంపిణీ చేయనుంది. సర్వే నంబర్-325లో తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం తెలంగాణ అమరవీరుల కాలనీ నిర్మాణం చేయాలని సీఎం ఆదేశించారు. తెలంగాణ అమరవీరుల కాలనీలో అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, సకల సౌకర్యాలతో కాలనీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. కాలనీ నిర్మాణ బాధ్యతలను హౌసింగ్ బోర్డుకు అప్పగించాలని ఆదేశించారు. జూన్ 2వ తేదీలోగా అమరవీరుల కాలనీ నిర్మాణం పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం యువత ముందుకు రావాలి: గవర్నర్




మెదక్, అక్టోబరు 6 :మీడియా టుడే

మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం యువత ముందుకు రావాలని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా రామాయంపేటలో గవర్నర్ శుక్లా మంగళవారం పర్యటించారు. మెదక్ - సిద్దిపేట నేషనల్ హైవే 765 DG వెంట జీడిమామిడి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. నేషనల్ హైవే 765పై రామాయంపేట నుంచి సిద్దిపేట వరకు జీడీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని గవర్నర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం అనుకుంటే ఏదైనా సాధించి తీరుతుందని తెలిపారు. గతంలో గ్రామాల్లో తుపాకుల గర్జనలు ఉండేవని చెప్పుకొచ్చారు. అలాంటి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల నుంచి ప్రజలకు విముక్తి కల్పించామని వెల్లడించారు. దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. అందరం కలిసికట్టుగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని గవర్నర్ పేర్కొన్నారు.

గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

ఏడుగురి మృతి



గుజరాత్, అక్టోబర్ 6 :మీడియా టుడే

గుజరాత్‌లో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భావ్‌నగర్ జిల్లాలో వేగంగా వస్తున్న ఓ కారు ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకరాం.. ఈ ఏడుగురూ అలంగ్‌లో ఓ షిప్‌యార్డులో పనిచేస్తున్నారు. ఈరోజు ఉదయం గుజరాత్‌లోని భావ్‌నగర్ నుంచి అలంగ్‌కు కారులో బయలుదేరారు. ఈ క్రమంలో సోమ్‌నాథ్ హైవే సమీపంలో ఉన్న ఓ సర్వీసు రోడ్డుపై ఆగి ఉన్న ట్రక్కును వీరి కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే మరణించగా, మరో వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు. ప్రమాదానికి గురైన వాహనం పూర్తిగా ధ్వంసమైంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి చేస్తాం: మంత్రి

- 480 కుటుంబాలకు ఇళ్ల కేటాయింపు
- పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు
- నిర్మాణాలు వేగంగా పూర్తి చేస్తే ప్రత్యేక ప్రోత్సాహకాలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, అక్టోబర్ 6మీడియా టుడే

రాష్ట్రంలో పేదలకు గౌరవప్రదమైన గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్‌ను ఏడాదిలోపే పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలు అందజేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో తొలి విడతగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్‌కు సహచర మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, లబ్ధిదారులతో కలిసి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల గృహ కలలను నిజం చేసే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రయోగాత్మకంగా చేపడుతున్న లక్ష ఇళ్ల నిర్మాణ కార్యక్రమంలో ఇందిరమ్మ టవర్స్ కీలక ఘట్టమని మంత్రి పేర్కొన్నారు. నిర్మాణాలు నాణ్యతతో పాటు వేగంగా పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. కాంట్రాక్టర్లకు ఏడాది గడువు నిర్దేశించిన ప్రభుత్వం పనులను నిర్ణీత సమయానికి ముందుగానే పూర్తి చేసే వారికి భారీ ప్రోత్సాహకాలను ప్రకటించిందన్నారు. ఒక నెల ముందుగా పనులు పూర్తి చేస్తే రూ. 45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ. 90 లక్షల వరకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. దీంతో నిర్మాణాల్లో జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

మిగతా 13లో...

రాజకీయ పార్టీల ప్రతినిధుల భేటీపై ఈసీ కీలక ప్రకటన



ఢిల్లీ, అక్టోబరు 6: మీడియా టుడే

రాజకీయ పార్టీల ప్రతినిధుల భేటీపై కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు కీలక ప్రకటన చేశారు. మంగళవారం సాయంత్రం 4 గంటల వరకు ఏ రాజకీయ పార్టీ తమతో భేటీ కోసం సమయం కోరలేదని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఎంపీల ప్రతినిధి బృందం తమను కలవాలనుకుంటున్నట్లు 4 గంటల తర్వాత ఢిల్లీ పోలీసుల ద్వారా తమకు సమాచారం అందిందని వెల్లడించారు. రాజకీయ పార్టీలతో భేటీలకు 2025లోనే ఈసీ ప్రత్యేక విధానం రూపొందించిందని చెప్పుకొచ్చారు. ఈసీని కలవాలంటే అధికారిక ప్రతినిధి ద్వారా ముందుగా సమయం కోరాలని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. రెండు పక్షాల పరస్పర అంగీకారంతో భేటీ సమయం ఖరారవుతుందని చెప్పారు. 240 మంది ఎంపీలతో సమావేశం కావాలని ప్రతిపాదన వచ్చినట్లు ఢిల్లీ పోలీసుల సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. సమావేశం వేదికగా పార్లమెంట్ అనెక్స్‌ను ప్రతిపాదించారన్నారు. పార్లమెంట్ అనెక్స్‌లో భేటీ ప్రతిపాదన అసాధారణమని చెప్పారు. ప్రోటోకాల్ ప్రకారం ఈసీ కార్యాలయ ప్రాంగణంలోనే భేటీలు జరగాలని స్పష్టం చేశారు. ఎంపీల వినతిపత్రం స్వీకరించేందుకు సీనియర్ అధికారిని పంపుతామని ప్రతిపాదన చేశామని పేర్కొన్నారు. తమ ప్రతిపాదనను ఎంపీలు తిరస్కరించారని ప్రెస్‌నోట్‌లో తెలిపారు. పార్లమెంటరీ, ప్రజాస్వామ్య ప్రక్రియలను ఈసీ గౌరవిస్తుందని స్పష్టం చేశారు. ఎవరైనా, ఏ రాజకీయ పార్టీ ఎప్పుడైనా ఈసీతో భేటీకి అభ్యర్థించవచ్చని తెలిపారు. అనుకూల సమయంలో భేటీ తేదీ, సమయాన్ని ఈసీనే నిర్ణయిస్తుందని పేర్కొన్నారు.

ఎవ్వరూ తప్పించుకోలేరు

రాహుల్ గాంధీ హెచ్చరిక..



న్యూఢిల్లీ, అక్టోబర్ 6 :మీడియా టుడే

ఎన్నికల సంఘం కార్యాలయం వద్ద విపక్షాల నిరసన కొనసాగుతున్న వేళ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. ఓటర్ల జాబితా అవకతవకలకు బాధ్యులైనవారెవరూ తప్పించుకోలేరని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితా అక్రమాలపై తమ పోరాటం కొనసాగుతుందని ఆయన అన్నారు. పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వైపు ఇండియా కూటమి ఎంపీలు చేపట్టిన మార్చ్‌ను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఎన్నికల కమిషనర్లను కలిసేందుకు వచ్చారని రాహుల్ గాంధీ తెలిపారు. ఎన్నికల సంఘం కార్యాలయం కొద్ది దూరంలోనే ఉన్నప్పటికీ తమను ఎందుకు అడ్డుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు.

హోర్ముజ్‌లో నౌకపై క్షిపణి దాడి..

11 మంది భారతీయులకు గాయాలు..



న్యూఢిల్లీ, అక్టోబర్ 6 :మీడియా టుడే

హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకపై దాడి జరిగింది. పనామా జెండాతో ప్రయాణిస్తున్న ఎంటీ ఆన్ పీస్ అనే వాణిజ్య నౌకపై గుర్తుతెలియని వ్యక్తులు క్షిపణి దాడికి పాల్పడ్డారు. ఒమన్ తీరానికి సమీపంలో హోర్ముజ్ జలసంధి గుండా వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో 12 మంది సిబ్బంది గాయపడగా.. వారిలో 11 మంది భారతీయులు ఉన్నారు భారత విదేశాంగ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎంటీ ఆన్ పీస్ నౌకలో మొత్తం 19 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో 17 మంది భారతీయులు. నౌకను గుర్తుతెలియని క్షిపణి తాకడంతో 12 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో 11 మంది భారతీయులు ఉన్నారు. గాయపడిన సిబ్బందిని ఒమన్ అధికారుల సహకారంతో నౌక నుంచి తరలించారు. వారిని ఒమన్‌లోని ఖసాబ్ ప్రాంతంలో వైద్య చికిత్స కోసం చేర్చారు వాణిజ్య నౌకపై జరిగిన దాడిని భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ ప్రాంతంలో నౌకలపై వరుసగా జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. వాణిజ్య నౌకలు, నావికులు, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం తక్షణమే ఆపాలని భారత్ కోరింది. అంతర్జాతీయ జలమార్గాల్లో నౌకాయానం, వాణిజ్య కార్యకలాపాలు వీలైనంత త్వరగా సాధారణ స్థితికి రావాలని ఆకాంక్షించింది. కాగా, ఈ దాడికి బాధ్యులు ఎవరనే విషయంపై ఇప్పటివరకు సమాచారం లేదు.

కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయాలు..

ఢిల్లీ, అక్టోబరు 6 మీడియా టుడే

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన మంగళవారం ఢిల్లీలో కేంద్ర కేబినెట్ సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై మంత్రులతో మోదీ చర్చించారు. ఈ సందర్భంగా ITLA ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రవాణా, లాజిస్టిక్స్ రంగాల్లో పరిశోధనకు ITLA రవాణా రంగాల అనుసంధానానికి జాతీయ మాస్టర్ ప్లాన్ రూపొందించింది. అలాగే, రైల్వేలు, రోడ్లు, పోర్టులు, ఏవియేషన్‌కు ప్రణాళికలను సిద్ధం చేసింది. భారీ మౌలిక ప్రాజెక్టుల పర్యవేక్షణకు ITLA ఏర్పాటు చేసింది.

వృద్ధులను లక్ష్యంగా చేసుకుని 'హనీ ట్రాప్' సైబర్ మోసానికి పాల్పడిన నిందితుడి అరెస్టు

డిప్యూటీ పోలీస్ కమిషనర్ - సైబర్ నేరాలు, హైదరాబాద్



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 06: 17.06.2025న, హైదరాబాద్ నగరానికి చెందిన 70 ఏళ్ల వయసున్న ఒక రిటైర్డ్ ఉద్యోగి (బాధితుడు) పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు ఫేస్‌బుక్‌లో ఒక మహిళ పేరుతో ఉన్న ఐడి (×ణ) నుండి ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చిందని, దానిని తాను అంగీకరించిన తర్వాత ఆమెతో చాటింగ్ ప్రారంభించానని ఆయన తెలిపారు. ఆమె తనను తాను పరిచయం చేసుకుని, ఇంటి అవసరాల పేరుతో బాధితుడి నుండి డబ్బు తీసుకుంది. ఆ తర్వాత, సదరు మహిళ బంధువునని చెప్పుకుంటూ మరొక వ్యక్తి బాధితుడిని సంప్రదించాడు. కొంతకాలం గడిచాక, ఆమె లైంగికపరమైన విషయాల గురించి చాట్ చేయడం మరియు ఆకర్షణీయమైన మాటలతో బాధితుడిని మభ్యపెట్టడం మొదలుపెట్టింది. ఆపై, ఫేస్‌బుక్ చాట్‌లో ఆమెపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ బాధితుడిని బ్లాక్‌మెయిల్ చేశారు. అంతేకాకుండా, క్రిమినల్ కేసులు పెడతామని బెదిరించి రూ. 38,00,000/- (ముప్పై ఎనిమిది లక్షల రూపాయలు) వసూలు చేశారు.అరెస్టు చేసిన నిందితుడి వివరాలు: వయసు: 26 ఏళ్లు; నివాసం: పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పిన్ కోడ్: 534260.కేసు వివరాలు :1104/2025; సెక్షన్లు: 66జ, 66ణ (×ు చట్టం) మరియు 308(2), 318(4), 319(2) (దీమీ)స్వాధీనం చేసుకున్న వస్తువులు: - మొబైల్ ఫోన్లు-2

మోసం చేసిన,చేసే పద్ధతి:
మోసగాళ్లు యువతులు/బాలికల పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ప్రొఫైల్‌లను సృష్టిస్తారు. వారు వయసు పైబడిన పురుషులకు ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు పంపుతారు. రిక్వెస్ట్‌ను అంగీకరించిన తర్వాత, వారు ఆప్యాయంగా చాట్ చేసి నమ్మకాన్ని పొందుతారు. ఇంటి అవసరాలు, వైద్య అత్యవసర పరిస్థితి, బహుమతులు మొదలైన వాటి పేరుతో డబ్బు డిమాండ్ చేస్తారు. ఆ తర్వాత వారు బాధితురాలిని లైంగిక చాట్‌లలోకి లాగి, మైనర్ బాలికపై లైంగిక వేధింపులు/దోపిడీ ఆరోపణలతో బ్లాక్‌మెయిల్ చేస్తారు. ఇదే విధంగా మోసగాళ్లు పోలీసు అధికారులుగా నటిస్తూ, బాధితులపై క్రిమినల్ కేసులు పెడతామని బెదిరించి, భారీ మొత్తంలో డబ్బును వసూలు చేస్తారు. దీని ప్రకారం, నిందితుడు ఒక మహిళ పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతాను సృష్టించి, బాధితుడికి ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు పంపాడు. అతను వాటిని అంగీకరించిన తర్వాత, ఒక మైనర్ బాలికపై లైంగిక దోపిడీ ఆరోపణలతో బాధితుడిని బ్లాక్‌మెయిల్ చేసి, అతని నుండి సుమారు రూ.38 లక్షలు వసూలు చేశాడు.

ప్రజలకు మరియు వయోవృద్ధులకు సూచన:
(1): ఫేస్‌బుక్/ఇన్‌స్టాగ్రామ్ మరియు ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించవద్దు.(2): తెలియని ఐడీలతో వ్యక్తిగత / సన్నిహిత చాట్‌లలో పాల్గొనవద్దు.(3): ఏ కారణంతోనైనా తెలియని వ్యక్తులకు ఎప్పుడూ డబ్బు బదిలీ చేయవద్దు.(4): ఏ కేసునైనా పరిష్కరించడానికి పోలీసులు ఫోన్‌లో ఎప్పుడూ డబ్బు అడగరని గుర్తుంచుకోండి.(5): ఎవరైనా పోలీసులమని చెప్పుకుంటూ ఫోన్ చేసి డబ్బు అడిగితే, అది 100% మోసం.(6): మీ సోషల్ మీడియా ప్రొఫైల్‌లను ప్రైవేట్‌గా ఉంచుకోండి.): ఎవరైనా మిమ్మల్ని క్రిమినల్ కేసులతో బెదిరిస్తే, వెంటనే కాల్/చాట్‌ను డిస్‌కనెక్ట్ చేయండి.

కుటుంబ సభ్యులకు సూచన:
దయచేసి మీ కుటుంబంలోని పెద్దవారికి ఇటువంటి సైబర్ మోసాల గురించి అవగాహన కల్పించండి. వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను స్నేహపూర్వకంగా గమనిస్తూ ఉండండి. ఫిర్యాదు చేయడానికి సిగ్గుపడవద్దు. వెంటనే ఫిర్యాదు చేయడం సహాయపడుతుంది. మోసపూరిత మొత్తాన్ని స్తంభింపజేయండి. మీరు సైబర్ క్రైమ్ మోసానికి బాధితులైతే:వెంటనే 1930కు డయల్ చేయండి (లేదా)సహాయం కోసం @https:// cybercrime.gov.in/ని సందర్శించండి


భూగర్భజల నాణ్యతపై అప్రమత్తత అవసరం: జలమండ

బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 06:
సోషల్ మీడియాలో వీడియో సర్వేలో పరీక్షించినవి భూగర్భజల నమూనాలే.. జలమండలి సరఫరా చేసే శుద్ధి చేసిన నల్లా నీరు కాదుపొంతాన్నిబట్టి మారే భూగర్భజల నాణ్యత.. తాగేముందు పరీక్షించుకోవాలిరోజుకు 560 వీ+ణ నీటి శుద్ధి.. సుమారు 5,500 నమూనాల పరీక్షలు మూడు దశల్లో క్లోరినేషన్.. 'నాణ్యత' యాప్‌తో రియల్‌టైమ్ పర్యవేక్ష లీకేజీలు, కలుషిత సమస్యల గుర్తింపునకు +×ూ ఆధారంగా 10 ప్రత్యేక బృందాలు హైదరాబాద్‌లో తాగునీటి నాణ్యతపై ఇటీవల సోషల్ మీడియాలో ప్రచారంలోకి వచ్చిన వీడియో/సర్వేలో పరీక్షించినవి భూగర్భజల నమూనాలేనని, అవి జలమండలి శుద్ధి చేసి నల్లాల ద్వారా సరఫరా చేసే తాగునీటి నమూనాలు కావని జలమండలి స్పష్టం చేసింది. భూగర్భజల పరీక్షల ఫలితాలను జలమండలి సరఫరా చేసే నీటికి అన్వయించడం సరికాదని పేర్కొంది భూగర్భజల నాణ్యత ప్రాంతాన్నిబట్టి మారుతుందని, సహజ భౌగోళిక, స్థానిక పరిస్థితుల కారణంగా కొన్ని ప్రాంతాల్లో ుఉూ, హార్డ్‌నెస్, ఫ్లోరైడ్, నైట్రేట్ తదితర పారామీటర్లు నిర్దేశిత ప్రమాణాలకు భిన్నంగా ఉండవచ్చని తెలిపింది. అందువల్ల బోరు లేదా ఇతర భూగర్భజలాలను తాగేముందు నాణ్యత పరీక్షించుకోవాలని సూచించింది.

రోజుకు 560 వీ+ణ నీటి శుద్ధి.. 5,500 నమూనాల

పరీక్షలు:
జలమండలి వివిధ జలవనరుల నుంచి సేకరించే రోజుకు సుమారు 560 వీ+ణ నీటిని నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధి చేసిన అనంతరమే సరఫరా చేస్తోంది. నీటి వనరు నుంచి వినియోగదారుడి నల్లా వరకు వివిధ దశల్లో రోజుకు సుమారు 5,500 నమూనాలను-ూూ, ూడవీ సిబ్బంది, లైన్‌మెన్లు, థర్డ్ పార్టీ సంస్థల ద్వారా పరీక్షిస్తోంది. ప్రతికూల ఫలితం నమోదైతే కారణాన్ని గుర్తించి దిద్దుబాటు చర్యలు చేపట్టి, తిరిగి నమూనాలను పరీక్షిస్తోంది.ఆసిఫ్‌నగర్‌లోని చీూదీూ గుర్తింపు పొందిన కేంద్ర ప్రయోగశాలతో పాటు ఇతర ప్రయోగశాలల్లో ×ూ 10500:2012 ప్రమాణాలకు అనుగుణంగా భౌతిక, రసాయన, బ్యాక్టీరియాలజికల్ పరీక్షలు నిర్వహిస్తోంది.


మూడు దశల్లో క్లోరినేషన్.. రియల్‌టైమ్ పర్యవేక్షణ:
తాగునీటి భద్రత కోసం ప్రీ, పోస్ట్, బూస్టర్ దశల్లో క్లోరినేషన్ నిర్వహిస్తూ, టెయిల్ ఎండ్ వరకు అవసరమైన అవశేష క్లోరిన్ ఉండేలా చర్యలు తీసుకుంటోంది. సుమారు 330 క్లోరినేషన్ ప్లాంట్లు పనిచేస్తున్నాయి. 'నాణ్యత' మొబైల్ యాప్ ద్వారా క్షేత్రస్థాయి పరీక్షలను రియల్‌టైమ్‌లో పర్యవేక్షిస్తోంది.పైప్‌లైన్ లీకేజీలు, స్థానిక కలుషిత సమస్యలను త్వరగా గుర్తించి పరిష్కరించేందుకు +×ూ సాంకేతికతతో అన్ని జోన్లలో 10 ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి.



శుద్ధి చేసిన నీటికి ప్రాధాన్యం ఇవ్వాలి: ఎండీ అశోక్ రెడ్డి
భూగర్భజల నాణ్యత ప్రాంతాన్నిబట్టి మారుతుందని, బోరు నీటిని తాగేముందు పరీక్షించుకోవాలని జలమండలి ఎండీ కె. అశోక్ రెడ్డి, ఐఏఎస్ సూచించారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీటిని అందించడమే జలమండలి ప్రథమ ప్రాధాన్యమని, తాగునీటి నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.సుదూర జలవనరుల నుంచి తీసుకొచ్చి శుద్ధి చేస్తున్న విలువైన నీటిని వృథా చేయకుండా ప్రధానంగా తాగునీటి అవసరాలకు వినియోగించాలని కోరారు. ప్రతి నీటి బొట్టును బాధ్యతగా వినియోగించి, అందరికీ సమానంగా నీరు అందేలా జలమండలికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ ట్విట్టర్లో మమ్మల్ని ఎందుకు బ్లాక్ చేశారో చెప్పాలి

సేవ్ కేబీఆర్ స్వచ్ఛంద సంస్థ



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 06:
మేము అంటే సేవ్ కేబీఆర్ సంస్థ శాస్త్రీయ ఆధారాలను అడిగింది.పౌరులకు ప్రభుత్వం ఇచ్చే స్పందన ఒక సరైన సమాధానం రూపంలో ఉంటుందని మేము భావించాము.కానీ దానికి బదులుగా, మాకు ఎదురైంది కేవలం 'బ్లాక్' (నిరోధించడం) మాత్రమే.50,000 మందికి పైగా హైదరాబాద్ నగరవాసులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సేవ్ కేబీఆర్ 'ఘుజవఖదీ=' సంస్థ, గత 10 ఏళ్లుగా కేబీఆర్ పార్క్,కాసు బ్రహ్మానందరెడ్డి జాతీయ వనం చుట్టూ చేపట్టే ఫ్లైఓవర్ల ఆధారిత అభివృద్ధిని ప్రశ్నిస్తూనే ఉంది.

మా ప్రశ్న చాలా సరళమైనది:
హైదరాబాద్‌కు ప్రధాన ఊపిరితిత్తి లాంటి కాసు బ్రహ్మానందరెడ్డి జాతీయ వనం,కేబీఆర్ నేషనల్ పార్క్‌కు ఎటువంటి హాని కలగకుండా, దీర్ఘకాలంలో నగర ట్రాఫిక్ సమస్యను ఈ ఫ్లైఓవర్లు పరిష్కరిస్తాయనడానికి ఉన్న శాస్త్రీయ ఆధారం ఏమిటి?గతంలో ప్రతిపాదించిన ు-జ×ు× ప్రణాళికలో ఖదీ= చుట్టూ 7 ఫ్లైఓవర్లు మరియు 7 అండర్‌పాస్‌లు నిర్మించాలని అనుకున్నారు.పౌరులు నిరసన తెలిపారు. మేము చర్చను కోరాము. ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న శాస్త్రీయ అధ్యయనాల వివరాలను అడిగాము.ఇప్పుడు 14 నిర్మాణాల ప్రణాళికను, జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ నుండి ఎన్ఎఫ్‌సిఎల్ జంక్షన్ వరకు 4.3 కిలోమీటర్ల, 6 లేన్ల ఎలివేటెడ్ కారిడార్‌గా పునఃరూపకల్పన చేశారు, దీని అంచనా వ్యయం ?1,090 కోట్లు.కాబట్టి...తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ని మరియు కమీషనర్ +ఎవీజ ని మేము అవే ప్రశ్నలను మళ్ళీ అడుగుతున్నాము:(1): వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (ఴూ=) ఎక్కడ ఉంది??(2): సమగ్ర పర్యావరణ ప్రభావ అంచనా ఎక్కడ ఉంది??(3): సామాజిక-ఆర్థిక మరియు అంతర తరాల ప్రభావ అంచనాలు ఎక్కడ ఉన్నాయి ??(4): ఏ స్వతంత్ర శాస్త్రవేత్తలు, పర్యావరణ నిపుణులు మరియు పట్టణ-రవాణా నిపుణులను సంప్రదించారు (5): మరియు మరో ?1,090 కోట్ల ప్రజాధనాన్ని కేటాయించే ముందు, ఈ సవరించిన ప్రాజెక్టును పరిశీలించి, స్పందించేందుకు పౌరులకు అవకాశం ఇచ్చారా కేబీఆర్ పార్క్ యొక్క పర్యావరణ సున్నిత ప్రాంతంలో ఈ కారిడార్ "జీరో ఫుట్‌ప్రింట్" కలిగి ఉంటుందని మరియు ఇప్పటికే ఉన్న పచ్చదనంపై ప్రభావాన్ని తగ్గిస్తుందని జీహెచ్ఎంసీ ఇప్పుడు చెబుతోంది.ఆ వాదన వెనుక ఉన్న శాస్త్రీయతను మేము చూడాలనుకుంటున్నాము.కేబీఆర్ పార్క్ పరిసరాల్లో ట్రాఫిక్‌ను విభిన్నంగా నిర్వహించవచ్చని ఏకమార్గ ట్రాఫిక్ విధానం ఇప్పటికే నిరూపించింది.ఒకవేళ అసలైన 14 నిర్మాణాల ప్రణాళికను రద్దు చేసి, తిరిగి రూపొందించాల్సి వస్తే, గత ప్రణాళికలో ఏం తప్పు జరిగిందో, ఇప్పటికే ఎంత ప్రజాధనం ఖర్చు చేయబడిందో, మరియు ఈ కొత్త ప్రతిపాదన ఎందుకు సరైన దీర్ఘకాలిక పరిష్కారమో ప్రభుత్వం ముందుగా వివరించాలి కదా?ప్రాజెక్టును మార్చడం వల్ల ప్రశ్నలు లేదా ఇప్పటికే ఖర్చు చేసిన డబ్బు మాయం కాదు.ప్రతి పైసా పన్ను చెల్లింపుదారుల డబ్బే.ప్రతి ప్రధాన మౌలిక సదుపాయాల నిర్ణయానికి ఆధారాలు, పరిశీలన మరియు జవాబుదారీతనం అవసరం

జపాన్ రైడ్ లో గీతం పూర్వ విద్యార్థి

ఆసియా పసిఫిక్ రైడ్ లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న త్రిలోక్ కొత్తపల్లి

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 6 :
క్యాన్సర్ పరిశోధన, రోగుల సంరక్షణ కోసం ముంబైలోని టాటా మెమోరియల్ ఆస్పత్రికి మద్దతుగా నిధులు సేకరించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమంలో గీతం పూర్వ విద్యార్థి పాల్గొని, తనవంతు చేయూతను అందిస్తున్నారు. ఇందుకోసం నిర్వహిస్తున్న అంతర్జాతీయ సైక్లింగ్ కార్యక్రమం సీ2సీ4సీ (కాంటినెంట్ 2 కాంటినెంట్ 4 క్యాన్సర్) ఆసియా ఫసిఫిక్ రైడ్ లో త్రిలోక్ కొత్తపల్లి భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బ్రిస్టల్ మైయర్స్ స్క్విబ్ నేతృత్వంలో, యూనియన్ ఫర్ ఇంటర్నేషన్ క్యాన్సర్ కంట్రోల్ (యూఐసీసీ) మద్దతుతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. 15 రోజుల పాటు, దాదాపు 1800 కిలోమీటర్ల ఈ సైక్లింగ్ రిలేలో ఆస్ట్రేలియా, చైనా, భారతదేశం, జపాన్, సింగపూర్, అమెరికా వంటి ఆరు దేశాల నుంచి 55 మందికి పైగా రైడర్లు ఐదు జట్లుగా పాల్గొంటున్నారు. వీరు 2026 అక్టోబరు 6 నుంచి 20 వరకు జపాన్ లో సైకిల్ యాత్ర చేస్తారు. అక్టోబరు 12-14 తేదీలలో నగానాలోని ఉయెడా నుంచి గిఫు వరకు సైకిల్ యాత్ర చేసే మూడో బృందంలో త్రిలోక్ పాల్గొంటున్నారు. త్రిలోక్, గీతంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో బీటెక్ పూర్తిచేశాక, కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ లో మాస్టర్స్ చేశారు. ప్రస్తుతం ఆయన హైదరాబాదులోని బ్రిస్టల్ మైయర్స్ స్క్విబ్ లో పనిచేస్తున్నారు. తన వృత్తి జీవితంతో పాటు ఆయనకు ఎండ్యూరెన్స్ (ఓర్పును పరీక్షించే) క్రీడలపై మక్కువ పెరిగింది. తన తొలి పరుగు అనుభవాల నుంచి సుదూర పరుగు, సైక్లింగ్ సవాళ్ల వరకు త్రిలోక్ క్రమంగా పురోగమిస్తున్నారు."నాకు, ఈ రైడ్ నేను సైకిల్ తొక్కే దూరం గురించి కాదు, ఆ దూరం దేనికి ప్రతీకగా నిలుస్తుందనే దాని గురించి. క్యాన్సర్ నా సొంత కుటుంబాన్ని కూడా తాకింది. రోగులు, వారి కుటుంబాలు మోసే అనిశ్చితి, దృఢత్వం, ఆశను నేను చూశాను. నాకంటే చాలా పెద్దదైన ఒక ఆశయానికి తోడ్పడటానికి నేను ఎండ్యూరెన్స్ క్రీడలను



ఉపయోగిం చాలనుకున్నాను" అని త్రిలోక్ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా, త్రిలోక్ వ్యక్తిగతంగా లక్ష రూపాయల నిధులను సేకరించి, తన నిబద్ధతను చాటుకున్నారు. భారతీయ సీ2సీ4సీ రైడర్ బృందం సమిష్టిగా దాదాపు 12 లక్షల రూపాయలను సేకరించింది. ఈ నిధులు క్యాన్సర్ పరిశోధన, రోగుల సంరక్షణ కోసం ముంబైలోని టాటా మెమోరియల్ ఆస్పత్రికి అందజేస్తారు. ఈ క్రీడలలో పాల్గొనడం ద్వారా తన విద్యా ప్రస్థానాన్ని, వృత్తిపరమైన అనుభవాన్ని, ఓర్పుతో కూడిన క్రీడల ద్వారా పొందిన వ్యక్తిగత పరివర్తనను త్రిలోక్ అలవరచుకోవడమే కాకుండా, తనకు వ్యక్తిగతంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఒక ఆశయానికి తోడ్పడే అవకాశాన్ని కూడా పొందుతున్నాడు.

కొంగరకలాన్‌లో అఖిలపక్ష మహా ధర్నా



కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 06 న్యూస్
రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి చిగిరింత పారిజాత నరసింహారెడ్డి నాయకత్వంలో కొంగరకలాన్‌లోని కలెక్టర్ కార్యాలయం వద్ద అఖిలపక్ష మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాల్సిన పలు అంశాలపై నిర్వహించిన ఈ ఆందోళనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే భీమ్ భరత్ తదితరులు హాజరై ధర్నాకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ధర్నా కార్యక్రమంలో మీర్పేట్ 60వ డివిజన్ అధ్యక్షులు చల్లా బాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పైల శేఖర్ రెడ్డి, కర్మన్‌ఘాట్ టెంపుల్ డైరెక్టర్ కొంద్ర సంతోష్ కుమార్, రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా ప్రతినిధి ఐత భాస్కర్, మీర్పేట్ సోషల్ మీడియా ప్రతినిధి బావోజు సిద్ధేశ్వర చారి, కోళ్ల పరుశురాం, సైదులు యాదవ్, కుతాడి సుధాకర్, రవీందర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అఖిలపక్ష మహా ధర్నాతో కొంగరకలాన్ కలెక్టర్ కార్యాలయం వద్ద సందడి నెలకొంది. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ గళాన్ని వినిపించారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



జగిత్యాల మీడియా టుడే- అక్టోబర్ 6
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పూల మొక్కల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణంలోని 22వ వార్డులో ఇంటింటికీ పూల మొక్కలను పంపిణీ చేశారు.22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజలకు పూల మొక్కలను అందజేశారు.పట్టణాన్ని పచ్చదనంతో, ఆహ్లాదకరమైన వాతావరణంతో తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి సంరక్షించాలని కౌన్సిలర్ అరవ లక్ష్మి ప్రజలను కోరారు..

దళితుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేయాలి

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

నూతనంగా నియమితులైన కాంగ్రెస్ ఎస్సీ విభాగం నాయకులకు నియామక పత్రాల అందజేత



బాలాపూర్ (మీడియా ప్రతినిధి) అక్టోబర్ 06 న్యూస్
దళితుల అభ్యున్నతి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం నాయకులు అహర్నిశలు కృషి చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ విభాగం చైర్మన్ జాంగారి రవి, ఐదు మండలాల ఎస్సీ విభాగం అధ్యక్షులకు నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ఎస్సీ విభాగం నాయకులపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలనలో రైతులు, మహిళలు, యువత, పేదలు, సామాన్య ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, దళితుల అభివృద్ధికి నూతనంగా నియమితులైన ఎస్సీ విభాగం నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

ఐదు మండలాలకు ఎస్సీ విభాగం అధ్యక్షుల నియామకం
షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులను నియమించారు.ఫరూఖ్‌నగర్ మండలం: చిన్న చినొళ్ళ శివకుమార్ (బూర్గుల)కొత్తూరు మండలం: పెంటనొల్ల ఆంజనేయులు (ఇన్ముల్‌నర్వ)కొందుర్గ్ మండలం: మల్లని యాదయ్య (చెరుకుపల్లి)నందిగామ మండలం: గునుగుర్తి రాజశేఖర్ (చేగూరు)కేశంపేట్ మండలం: గోపని భీమయ్య (కాకునూర్)వీరికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ క్యారగారి శ్రీధర్ నియామక పత్రాలు అందజేశారు.ఎస్సీ విభాగం గౌరవ సలహాదారులుగా పలువురుషాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం గౌరవ సలహాదారులుగా బాధేపల్లి సిద్ధార్థ, కరోల్ల సురేందర్, కొమ్ము కృష్ణ, కేకే కృష్ణ, ఏరోల్ల జగన్, చిన్నాంతగారి మల్లేష్, ఈరాని జంగయ్య, జనిగే జగన్, చెన్నిగారి నర్సింహులు, బోరిగె నరేందర్, పద్మరం అశోక్, చెన్నగల్ల జంగయ్య, కరోల్ల యాదయ్య, కొత్తపేట సాయిలు, జాంగారి జంగయ్య తదితరులు ఎన్నికయ్యారు.నాయకులకు కృతజ్ఞతలునూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ విభాగం నాయకులు మాట్లాడుతూ తమకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఎస్సీ విభాగం చైర్మన్ శ్రీధర్, తాలూకా సమన్వయ కమిటీ కన్వీనర్ రఘునాయక్‌తో పాటు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, ఎస్సీ విభాగం సీనియర్ నాయకులు బాధేపల్లి సిద్ధార్థ, కరోల్ల సురేందర్, కొమ్ము కృష్ణ, ఏరోల్ల జగన్, వడ్ల జంగయ్య, మారటి రాజు, రమేష్, చిన్నాంతగారి మల్లేష్, నాగి సాయిలు, చెన్నిగారి నర్సింహులు, బోరిగె నరేందర్, పద్మరం అశోక్, చెన్నగల్ల జంగయ్య, కొత్తపేట సాయిలు, నేదునూరి శ్రీను, కరోల్ల యాదయ్య, జాంగారి జంగయ్య, సింగపాగ అనిల్ కుమార్, జక్కని రవి కుమార్, నాగిల్ల భాస్కర్, హరి ఆనందం, పిట్ట రజిత, భూమాగల్ల శ్రీనివాస్, జిల్లాల జంగయ్య, దుర్గని శ్రీను, గుండె రాణి, కాకునూర్ లింగం, చెన్నగల్ల రామకృష్ణ, అన్నారం రామకృష్ణ, తుంపల్లి రాజు, దిద్దెల రఘుపతి, కావాలి నర్సింహులు తదితర కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ విభాగం నాయకులు, మండలాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీర్‌పేట్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలి


ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 06 న్యూస్
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఇందులో భాగంగా బడంగ్‌పేట్ సర్కిల్ 60వ డివిజన్ మీర్‌పేట్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. మీర్‌పేట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మెయిన్ రోడ్డు నుంచి దాతునగర్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిపై మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, స్థానికులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్న సమయంలో స్థానిక ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా మోదీ పాలన

బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 6 :
దేశ ప్రధాని నరేంద్ర మోదీ రెండున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్థానం దేశ ప్రజల సంక్షేమం కోసమే అంకితమైందని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి కొనియా డారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో అంకితభావంతో అరుదైన 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని చేపట్టిన నెల రోజుల 'సేవ సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గంలోని రామచంద్రాపురంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రం వేదికగా ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ?ఈ సందర్భంగా రామచంద్రాపురం అంగన్వాడీ కేంద్రంలో సేవలు అందిస్తున్న అంగన్వాడీ టీచర్లను ఘనంగా శాలువాలతో సన్మానించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎలా అందుతున్నాయి అనే దానిపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా పేదల ఖాతాల్లోకి చేరుతున్నాయని స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రఘు, బీజేపీ జిల్లా స్పోర్ట్స్ సెల్ కన్వీనర్ కృష్ణమూర్తి, బీజేపీ మహిళా మోర్చా నాయకులు గీత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్‌లో ప్రజా సమస్యలపై బీజేపీ భారీ నిరసన

సబితా ఇంద్రారెడ్డి వైఫల్యంతోనే మహేశ్వరం నియోజకవర్గంలో

అభివృద్ధి కుంటుపడింది: అందెల శ్రీరాములు



బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి)అక్టోబర్ 06 న్యూస్

బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, ఫాగింగ్ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బడంగ్‌పేట్ సర్కిల్ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం భారీ నిరసన, రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరై నిరసనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డి ఉన్నప్పటికీ నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికార యంత్రాంగంపై తగిన స్థాయిలో ఒత్తిడి తీసుకురావడం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే వైఫల్యం కారణంగానే మహేశ్వరం నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు.బడంగ్‌పేట్, నాదర్‌గుల్, బాలాపూర్

మూడు వారాల్లో పెన్షన్ బకాయిలు చెల్లించాలని నిమ్స్ NIMS

డైరెక్టర్‌కు తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ GHRC ఆదేశం



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, అక్టోబర్ 06:

డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్, గౌరవ చైర్‌పర్సన్ అధ్యక్షతన తెలంగాణ మానవ హక్కుల కమిషన్ TGHRC, నిమ్స్ **NIMS**, హైదరాబాద్‌లో అనస్థీషియాలజీ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ మంత శ్రీనివాస్‌కు దాదాపు 12 సంవత్సరాలుగా పెన్షన్ ప్రయోజనాలు చెల్లించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.డాక్టర్ శ్రీనివాస్ 13.11.2014న స్వచ్ఛంద పదవీ విరమణ ఎ౨ా పొందారని, పెన్షన్ ప్రయోజనాలను విడుదల చేయాలని ప్రభుత్వం అక్టోబర్ 2023లో ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇప్పటివరకు ఆయనకు రావాల్సిన పెన్షన్ ప్రయోజనాలు చెల్లించలేదని కమిషన్ గమనించింది.పెన్షన్ అనేది ఉద్యోగి తన సేవల ద్వారా సంపాదించుకున్న విలువైన హక్కు అని, వృద్ధాప్యంలో ఆర్థిక భద్రతతో పాటు గౌరవప్రదమైన జీవితం గడపడానికి అది అవసరమని కమిషన్ పేర్కొంది. ఇంత సుదీర్ఘకాలం పెన్షన్ ప్రయోజనాలను పెండింగ్‌లో ఉంచడంపై నిమ్స్ చీ×మీ అధికారుల నిర్లక్ష్య వైఖరిని కమిషన్ తీవ్రంగా తప్పుబట్టింది.డాక్టర్ శ్రీనివాస్‌కు చెల్లించాల్సిన మొత్తం పెన్షన్ ప్రయోజనాలను మూడు వారాల్లోగా విడుదల చేసేలా నిమ్స్ చీ×మీ డైరెక్టర్ వ్యక్తిగతంగా ఈ విషయాన్ని పర్యవేక్షించాలని, అలాగే చర్యల నివేదికను కమిషన్‌కు సమర్పించాలని కమిషన్ సిఫారసు చేసింది.నిర్దేశించిన గడువులోగా చర్యలు తీసుకోకపోతే,నిమ్స్ చీ×మీ డైరెక్టర్ స్వయంగా కమిషన్ ఎదుట హాజరై, మరియు ఆదేశాల అమలులో వైఫల్యానికి గల కారణాలను వివరించాల్సి ఉంటుంది.ఈ కేసును 02.11.2026న అమలు నివేదిక కోసం విచారణకు ఉంచింది.

రాష్ట్రస్థాయి గట్కా పోటీలకు మోకా అక్షయ ఎంపిక



కోదాడ, అక్టోబర్ 06 (మీడియా టుడే)–:

యాదాద్రి భువనగిరి జిల్లాలోని వత్సల్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎస్‌జీఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన 70వ ఎస్‌జీఎఫ్‌ఐ యూనిఫైడ్ నల్గొండ జిల్లా స్థాయి గట్కా పోటీల్లో కోదాడ పీఎం శ్రీ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని మోకా అక్షయ అండర్–14 బాలికల విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సుశీలాబాయి అక్షయను ప్రత్యేకంగా అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించేలా పాఠశాలలో నిరంతరం ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అక్షయ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలతో పాటు కోదాడ, సూర్యాపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.అక్షయకు క్రమశిక్షణతో గట్కా శిక్షణ అందించిన మాస్టర్ కొండపల్లి క్రాంతి కుమార్‌ను కూడా ప్రధానోపాధ్యాయురాలు అభినందించారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ నాణ్యమైన శిక్షణ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.అక్షయ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల సముదాయానికి శంకుస్థాపన

ఇళ్లతో పాటు మౌలిక వసతులు కల్పించాలి:

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబర్ 6

: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125--గాజుల రామారం డివిజన్ కైసర్ నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం సమీపంలో తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్ల సముదాయానికి మంగళవారం శంకుస్థాపన జరిగింది. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, స్థానిక శాసనసభ్యులు, బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు లబ్ధిదారులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ప్రభుత్వం సమగ్రంగా కల్పించాలని కోరారు. కేవలం ఇళ్ల నిర్మాణంతోనే బాధ్యత పూర్తయిందని భావించకుండా, ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కూడా అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల సముదాయాల్లో నివసించే కుటుంబాలకు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతులను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. అలాగే ప్రార్థనా మందిరాలు, వైకుంఠధామాల కోసం అవసరమైన స్థలాలను కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు.హౌసింగ్ కార్పొరేషన్, స్థానిక మున్సిపల్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవసరమైన సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పించాలని కేపీ. వివేకానంద్ సూచించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు, వారు నివసించే ప్రాంతాలను అన్ని సౌకర్యాలతో కూడిన నివాస ప్రాంతాలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం కావడంతో పాటు, మౌలిక వసతుల అభివృద్ధికి కూడా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇవ్వాలని కేపీ. వివేకానంద్ స్పష్టం చేశారు..

ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్ పూర్తి చేసి లబ్ధిదారుల చేతికి తాళాలిస్తాం

ఇందిరమ్మ టవర్స్ వేగంగా నిర్మించే కాంట్రాక్టర్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు

5,218 మంది అర్హుల నుంచి లక్కీ డ్రా.. 480 కుటుంబాలకు ఇళ్ల కేటాయింపు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: అక్టోబర్ 06

క్యూర్ పరిధిలో తొలివిడత ప్రయోగాత్మకంగా నిర్మిస్తున్న లక్ష ఇళ్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేసి ఏడాదిలోగా అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా ఏడాది గడువును కాంట్రాక్టర్లకు నిర్దేశించామని అయితే ఒక నెల ముందుగా పూర్తి చేస్తే రూ.45 లక్షలు, రెండు నెలల ముందుగా పూర్తి చేస్తే రూ. 90 లక్షలు ప్రోత్సాహక బహుమతిగా ఇస్తామని చెప్పామని వివరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు సహచర మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే కే.పీ, వివేకానంద, పలువురు లబ్ధిదారులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు 23 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఇందిరమ్మ టవర్స్ ను నిరంతర ప్రక్రియగా నిర్మిస్తామని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇళ్ల కోసం 7,000 మందికి పైగా దరఖాస్తులు అందగా, పరిశీలన అనంతరం 5,218 మంది అర్హులుగా తేలారని అర్హులైన వారిలో లబ్ధిదారుల ఎంపికను బహిరంగంగా లక్కీ డ్రా ద్వారా చేపట్టి, 480 మంది లబ్ధిదారులను తుది జాబితాలో ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఎంపిక ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా నిర్వహించామని, ఎవరికి ఏ విధంగా ఇల్లు మంజూరైందనే వివరాలను కూడా లబ్ధిదారులకు తెలియజేయడంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను అందజేస్తామని చెప్పారు.ప్రస్తుతం కేటాయించిన ఇళ్లతో కార్యక్రమం ముగియదని, మరో మూడు విడతల్లోనూ ఇళ్ల నిర్మాణాన్ని చేపడతామని మంత్రి చెప్పారు. ప్రస్తుతం సుమారు 7.5 ఎకరాల స్థలం అందుబాటులో ఉందని, దీనితో పాటు నియోజకవర్గంలో ఉన్న ఇతర ప్రభుత్వ, హౌసింగ్ శాఖ భూములను గుర్తించి అక్కడ కూడా పేదలకు ఇళ్లు నిర్మించే చర్యలు చేపడతామని తెలిపారు. ఈ మేరకు హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులకు ఇప్పటికే సూచనలు చేసినట్లు వెల్లడించారు.ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని మంత్రి అన్నారు. లబ్ధిదారులు కూడా తమ ఇళ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. మీ కళ్ల ముందే మీ ఇల్లు నిర్మించబడాలి.. నాణ్యతతో కూడిన ఇంటిని సొంతం చేసుకున్నామనే తృప్తి, ఆనందం మీకు కలగాలి" అనేదే ఇందిరమ్మ ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు.పేదల చిన్న చిన్న కోరికలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు.పేదవాడి సొంతింటి కలను కేవలం హామీగా కాకుండా, కార్యరూపంలోకి తీసుకు వస్తున్నామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ శాఖ సెక్రటరీ వి.పి.గౌతమ్, కలెక్టర్ మను చౌదరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

మన అంగన్వాడీ.. మన బాధ్యత

తొమ్మిదవ జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహణ



కోదాడ, అక్టోబర్ 06 (మీడియా టుడే)–:

"మన అంగన్వాడీ.. మన బాధ్యత" అనే నినాదంతో తొమ్మిదవ జాతీయ పోషణ అభియాన్ కార్యక్రమాన్ని కోదాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు మాట్లాడుతూ పోషకాహార లోపాన్ని తగ్గించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే పోషణ అభియాన్ ప్రధాన లక్ష్యమన్నారు. ఆరోగ్యకరమైన బిడ్డ జన్మించాలంటే గర్భిణీ తల్లి తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించారు.కోదాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ జి.వి. సత్యనారాయణరావు మాట్లాడుతూ తల్లి గర్భంలో ఉన్నప్పటి నుంచే పోషకాహార లోపం ప్రారంభమయ్యే అవకాశం ఉందని, అందువల్ల గర్భిణీ దశ నుంచే తగిన పోషకాహారం తీసుకోవాలన్నారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సంపూర్ణ భోజనాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .పోషకాహార లోపాన్ని నివారించడం ద్వారా ఆరోగ్యవంతమైన పౌరులను దేశానికి అందించవచ్చని, మానవ వనరుల అభివృద్ధే దేశ అభివృద్ధికి మూలమని సీడీపీఓ పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా సుమారు 50 మంది గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ప్రీ స్కూల్‌లో కొత్తగా చేరే చిన్నారులకు అక్షరాభ్యాసం, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాలను జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం అంగన్వాడీ టీచర్లు స్థానికంగా లభించే ఆహార పదార్థాలతో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందే విధంగా తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. వాటి తయారీ విధానం, పోషక విలువలను అధికారులు పరిశీలించి అంగన్వాడీ టీచర్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో కోదాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓ సత్యనారాయణ, ఏసీడీపీఓ కిరణ్మయి, జిల్లా పోషణ అభియాన్ డీసీ కృష్ణ, ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు సరిత, సూర్యకళ, త్రివేణి, పూజ, వీణ, హబీబున్నిసా, పి.సరిత, శ్రీలత, రజని, కోదాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు పోషణ అభియాన్ బీసీ ఫరీద్, డీఈఓ వీరయ్య, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించిన ఎస్ ఈ బి.బిక్షపతి

విద్యుత్ సరఫరా పరిస్థితిపై అధికారుల తో సమీక్ష

ములుగు జిల్లా నర్సాపూర్ అక్టోబర్(మీడియా టుడే)

విద్యుత్ సరఫరా వ్యవస్థ పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయ విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలని ఎస్ఈ ఆపరేషన్ బి.బిక్షపతి అధికారులను ఆదేశించారు.మంగళవారం ములుగు డివిజన్ పరిధిలోని వెంకటాపూర్ సెక్షన్‌లో ఉన్న నర్సాపూర్ సబ్‌స్టేషన్‌ను కన్న రాజు డీఈ/టెక్నికల్ మరియు ఆపరేషన్/ ములుగు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌స్టేషన్‌లోని విద్యుత్ సరఫరా పరిస్థితి, పరికరాల పనితీరు, లోడ్ల స్థితిగతులను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఫీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ పరికరాల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని, ఏవైనా లోపాలు గుర్తించిన వెంటనే మరమ్మతులు చేపట్టి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలు, లో–వోల్టేజ్ లేదా ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తినప్పుడు క్షేత్రస్థాయి సిబ్బంది వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించేలా సమన్వయంతో పనిచేయాలని ఎస్ఈ సూచించారు. విఫలమైన ట్రాన్స్‌ఫార్మర్లను ఆలస్యం లేకుండా మార్చి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని తెలిపారు.విద్యుత్ మౌలిక వసతుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి



సారిస్తూ, వినియోగదారులు, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

నిజమైన లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి

ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ఖానాపూర్:(మీడియా టుడే)అక్టోబర్ 06, 2026

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటిస్తూ, నిజమైన అర్హులకే ప్రభుత్వ ప్రయోజనం అందేలా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని సూచించారు.మంగళవారం ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై సమీక్షించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన వారికే అందేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారులను ఎంపిక చేసే ముందు క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో పరిశీలన నిర్వహించి, అర్హతలను నిర్ధారించిన తర్వాతే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించాలని ఆదేశించారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని, నిర్మాణ పనులు వేగంగా జరిగేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. ప్రభుత్వ భూములు, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే భూ సంబంధిత సమస్యలను పరిశీలించి, అర్హత మేరకు పరిష్కరించాలని అన్నారు.మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, అధికారులు ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందే ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూడాలని, లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకత పాటించాలని అన్నారు. ముఖ్యంగా స్థానిక గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు ఎదురవుతున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని, అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, ఆర్డీవో దేవీదాస్, డీవైఎస్‌వో శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దార్లు సుజాత, ఖాజా మొయినుద్దీన్, ఎంపీడీవో రాధా రాథోడ్, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నకిలీ సందేశాలకు ఎవరూ స్పందించవద్దు

ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి-జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.

ములుగు జిల్లా అక్టోబర్06(మీడియా టుడే)

తన పేరు, ఫొటోను ఉపయోగించి గుర్తుతెలియని వ్యక్తులు పంపుతున్న నకిలీ వాట్సాప్ సందేశాలకు ఎవరూ స్పందించవద్దని,ప్రజలు, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తన పేరు, ఫొటోను వాట్సాప్ డి.పి.లో పెట్టుకుని ం66 98 476 2993 నంబర్ నుంచి అధికారులకు సందేశాలు పంపుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ నంబర్ నుంచి వచ్చే సందేశాలను నమ్మవద్దని, వెంటనే సంబంధిత నంబర్‌ను బ్లాక్ చేసి, వాట్సాప్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.తన పేరు, ఫొటో కనిపించినంత మాత్రాన అపరిచిత నంబర్ల నుంచి వచ్చే సందేశాలను విశ్వసించవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాంటి సందేశాల ద్వారా డబ్బులు, బహుమతి కార్డులు అడిగినా స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, రహస్య సంకేత సంఖ్యలను ఎవరికీ ఇవ్వవద్దని కోరారు.సైబర్ నేరగాళ్లు ప్రముఖుల పేర్లు, ఫొటోలను ఉపయోగించి ప్రజలను నమ్మించి మోసాలకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు. తన పేరుతో అనుమానాస్పద సందేశాలు వస్తే సంబంధిత సైబర్ నేరాల విభాగం పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఇలాంటి మోసాల బారిన పడకుండా ప్రజలు, అధికారులు, సిబ్బంది జాగ్రత్త వహించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు



సిఈసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి సర్ ప్రక్రియను నిలిపివేయాలి

డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా



ఆలేరు ఆర్సీ, అక్టోబరు6/మీడియా టుడే:

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్)ప్రక్రియకు వ్యతిరేకంగా మంగళవారం రోజు భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.ప్రజల ఓటు హక్కును పరిరక్షించడంలో కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఈసి) జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.సర్ ప్రక్రియలో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాధ్యులను అరెస్ట్ చేయాలని కోరారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. సర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలను పూర్తి పారదర్శకంగా రూపొందించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియను నిలిపివేసి,అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యబద్ధంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం సర్ ప్రక్రియపై తమ అభ్యంతరాలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, ఎఎంసి చైర్మన్లు, పిఏసిఎస్ చైర్మన్లు, ఆత్మ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అఖిలపక్షాల నాయకులు, ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హ్యాపీ మెడోస్ ప్రెసిడెన్సీ ప్రైమరీ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఆలేరు ఆర్సీ,అక్టోబరు 6/మీడియా టుడే:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పుష్పాల పండుగ బతుకమ్మ వేడుకలను హ్యాపీ మెడోస్ ప్లే స్కూల్, విద్యానగర్ మరియు ప్రెసిడెన్సీ ప్రైమరీ స్కూల్, గంజ్, భువనగిరిలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎంతో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మన అనుబంధానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మను వివిధ రకాల రంగురంగుల పుష్పాలతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎంతో అందంగా అలంకరించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు ఆలపిస్తూ, ఆనందంగా నృత్యాలు చేస్తూ పండుగ సంబరాలను జరుపుకున్నారు.పాఠశాల ప్రాంగణమంతా పూల పరిమళంతో, పాటలతో, పిల్లల చిరునవ్వులతో తెలంగాణ పల్లె వాతావరణాన్ని తలపించింది .బతుకమ్మ పండుగ ఆడబిడ్డల గౌరవానికి, స్త్రీత్వానికి, ప్రకృతికి మనం ఇచ్చే గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగ ద్వారా చిన్నారులకు మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేయడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్‌పర్సన్ శ్రీమతి తేగల జయలక్ష్మి మాట్లాడుతూ"మన పండుగలు కేవలం వేడుకలు మాత్రమే కాదు అవి మన సంస్కృతిని, మన మూలాలను, మన విలువలను తరువాతి తరాలకు అందించే వారధులు. అందుకే ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ప్రతి పండుగను విద్యార్థులతో కలిసి ఆనందంగా జరుపుకుంటున్నాం.బతుకమ్మ వంటి పండుగల ద్వారా పిల్లలు మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడంతో పాటు, కలిసి పనిచేయడం, ఒకరినొకరు గౌరవించడం, స్నేహభావం, ఐక్యత, టీమ్ స్పిరిట్ వంటి విలువలను నేర్చుకుంటారు. పూలన్నీ వేర్వేరు రంగులు, రూపాలు కలిగి ఉన్నప్పటికీ కలిసి బతుకమ్మగా అందాన్ని పంచినట్లే మనమంతా కలిసి ఉంటేనే సమాజం మరింత అందంగా, ఆనందంగా ఉంటుంది."విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చారు. తల్లిదండ్రులు,



ఉపాధ్యాయులు కూడా చిన్నారులతో కలిసి ఉత్సాహంగా పాల్గొనడం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూలతో అలంకరించిన బతుకమ్మలు...పాటల్లో పలికిన తెలంగాణ సంస్కృతి చిన్నారుల చిరునవ్వుల్లో కనిపించిన ఆనందం అందరినీ ఒక్కటిగా కలిపిన ఆత్మీయత ఇలా బతుకమ్మ వేడుకలు విద్యార్థులకు ఒక మధురమైన జ్ఞాపకంగా నిలిచాయి. మన సంస్కృతిని తెలుసుకుంటూ, మన సంప్రదాయాలను ప్రేమిస్తూ, ఐక్యతతో ముందుకు సాగే భావితరాన్ని తీర్చిదిద్దడమే పాఠశాలల లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై కూన శ్రీశైలం గౌడ్ అవగాహన



మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబర్ 6

షాపూర్‌నగర్‌లో పట్టభద్రులకు ఓటరు నమోదు, ఓటు హక్కుపై విస్తృత అవగాహనహైదరాబాద్: హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావడానికి ఉన్న అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలు, దరఖాస్తు విధానం తదితర అంశాలను కూన శ్రీశైలం గౌడ్ వివరించారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా తన పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకుని, ప్రజాస్వామ్యంలో తన ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు. పట్టభద్రులు పెద్ద సంఖ్యలో ఓటరు నమోదులో పాల్గొని, ఎన్నికల ప్రక్రియలో తమ భాగస్వామ్యాన్ని పెంచుకోవాలని కోరారు.నవంబర్ 6 ఓటరు నమోదు చివరి తేదీ అని పేర్కొంటూ, అర్హత కలిగిన పట్టభద్రులందరూ గడువులోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు నమోదు విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత అధికారుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకుని ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కూన శ్రీనివాస్ గౌడ్, స్థానిక పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు అందజేసిన శాసనసభ్యులు : కుంభం అనిల్ కుమార్ రెడ్డి

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కుంభం

మీడియా టుడే భువనగిరి అక్టోబర్ : 06

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలోని రావి భద్రారెడ్డి గార్డెన్స్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భువనగిరి పట్టణం, మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాపాలనలో భాగంగా అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భువనగిరి నియోజకవర్గంలో 13 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందే ప్రయోజనాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు సౌకర్యం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి, ఆర్డీఓ కృష్ణారెడ్డి, భువనగిరి పిఏసిఎస్ చైర్మన్ పక్కీర్ కొండల్ రెడ్డి, చందుపట్ల పిఏసిఏస్ చైర్మన్ జిలుగు సతీష్ పవన్, ఎఎంసి చైర్‌పర్సన్ శ్రీరేఖ-బాబురావు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, పిఏసిఏస్



డైరెక్టర్లు, పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

భానూరు గ్రామ అభివృద్ధికి బిడిఎల్ పరిశ్రమ యాజమాన్యం సహకరించాలి

పరిశ్రమ యాజమాన్యాన్ని కోరిన పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి




పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 6 :

భానూరు గ్రామ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులను కేటాయించి, గ్రామ ప్రజలకు మరింత మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు బిడిఎల్ పరిశ్రమ యాజమాన్యం సహకరించాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం భానూరు గ్రామ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులతో కలిసి బిడిఎల్ పరిశ్రమ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంపత్ కుమార్‌ను ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా భానూరు గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా కంచర్లగూడెం ప్రాథమిక పాఠశాలకు నూతన భవన నిర్మాణం, స్మశాన వాటిక అభివృద్ధి, భానూరు--కంచర్లగూడెం బీటీ రోడ్డు మరమ్మతులు తదితర అత్యవసర అభివృద్ధి పనులకు బిడిఎల్ సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా ఆర్థిక సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా భానూరు గ్రామానికి చెందిన పలువురు కార్మికులు గత 25 సంవత్సరాలుగా బిడిఎల్ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న విషయాన్ని ఎమ్మెల్యే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం వారిని తొలగించి వారి స్థానంలో కాంట్రాక్ట్ ఉద్యోగులను నియమించే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొంటూ, సుదీర్ఘకాలంగా సంస్థకు సేవలందిస్తున్న కార్మికుల విషయంలో మానవీయ కోణంలో ఆలోచించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. భానూరు గ్రామం బిడిఎల్ పరిశ్రమకు సమీపంలో ఉన్నందున సంస్థ సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామ అభివృద్ధికి నిరంతరం సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. విద్య, రహదారులు, పారిశుధ్యం, మౌలిక వసతుల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులను వినియోగించాలని సూచించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తికి బిడిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంపత్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. భానూరు గ్రామ అభివృద్ధికి బిడిఎల్ తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని, త్వరలోనే సీఎస్ఆర్ నిధులను కేటాయించి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఈడీ హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు పరిశ్రమల సామాజిక బాధ్యత కూడా కీలకమని, భానూరు గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అందరి సహకారంతో సమగ్రంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకటరెడ్డి, వార్డు సభ్యులు ప్రవళిక నరేందర్, రవీందర్ రెడ్డి, నీతీష మాణిక్యం, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, పాండు, ముత్తిరెడ్డి, తిరుపతి, శివయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురం గ్రామంలో రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమం

ఆలేరు ఆర్సీ, అక్టోబరు6/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో మంగళవారం రోజు వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు రైతు ఐడి కోసం రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొస్న లక్ష్మికిష్టయ్య యాదవ్, ఏఈఓ రాజశేఖర్, విబి-జీ రామ్ జీ రోజ్గార్ సేవకుడు(ఫీల్డ్ అసిస్టెంట్)ఎన్ రవిందర్ రెడ్డి, గ్రామ రైతులు తుమ్మల సుదర్శన్ రెడ్డి, ఏనుగు సంజీవరెడ్డి, కొల అంజయ్య గౌడ్, బొంత అండమ్మ యాదయ్య, గొడ్డటి ఎల్లయ్య, తోల్పునూరి భారతమ్మ, బట్టు భిక్షపతి, బొంత మాధవి, దిగోజు నరసింహ చారి,తదితర రైతులు పాల్గొన్నారు. అనంతరం ఏఈఓ రాజశేఖర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని అని అన్నారు.ఆత్మకూరు క్లస్టర్ పరిధిలోనీ ఆత్మకూరు, ధర్మపురం, సర్వేపల్లి రెవిన్యూ మొత్తం రైతులు 3017 ఉన్నారు.రైతు రిజిస్ట్రేషన్ నమోదు చేయించుకున్న రైతులు 2202 మంది,ఎన్ని సార్లు సమాచారం



ఇచ్చినను ఇంకను రైతు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోని రైతులు 814 మంది ఉన్నారు. తప్పనిసరి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని లేని యెడల రైతులకు ఫెర్టిలైజర్ బుకింగ్ కాదని, వరి మరియు ప్రత్తి , కందులు ,కొనుగోలు జరగవని మరియు రైతు భరోసా,రైతు బీమా , వ్యవసాయాంత్రికరణ మరియు పీఎం కిసాన్ స్కీం వర్తించవని రైతులకు తెలియజేయడం జరుగుతుంది అని ఏఈఓ మాట్లాడుతూ తెలిపారు.

ఢిల్లీలో మెరిసిన ఆలేరు చిన్నారి గాండ్ల రియా

ఆలేరు ఆర్సీ, అక్టోబరు6/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన గాండ్ల శ్రీధర్ - రేవతి దంపతుల కుమార్తె గాండ్ల రియా (అక్కి) ఢిల్లీ వేదికగా తన ప్రతిభతో అందరినీ ఆకట్టుకుంది. ఢిల్లీలో జరిగిన మెగా ఇంటర్ స్కూల్ పోటీలలో ఇండియన్ ఫోక్ కల్చర్ మిక్సింగ్ సాంగ్ కు అద్భుతమైన నృత్య ప్రదర్శన ఇచ్చి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. భారతీయ జానపద కళలు, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తన ప్రతిభను చాటిన రియా ప్రదర్శనకు విశేష ప్రశంసలు లభించాయి. చిన్న వయసులోనే జాతీయ స్థాయిలో తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఆలేరు బిడ్డ జాతీయ వేదికపై సత్తా చాటడం పట్ల ఆలేరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, గాండ్ల రియా అక్కికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ బిడ్డను ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు, ఆలేరు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

శారాజీపేట గ్రామంలో బీజేవైఎం సమావేశం



ఆలేరు ఆర్సీ, అక్టోబరు6/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజీపేట గ్రామం మంగళవారం రోజు భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక పాత గ్రామ పంచాయతీ దగ్గర బీజేవైఎం మండల అధ్యక్షుడు మంత్రి సాయి ప్రసాద్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పేరపు ఆనంద్ మరియు ఆలేరు 5వ వార్డు కౌన్సిలర్ పాశికంటి సంపత్ పాల్గొనడం జరిగింది.ఈ సమావేశాన్ని ఉదేశించి మాట్లాడుతూ సేవా సంకల్ప అభియాన్లో భాగంగా అక్టోబర్ 7న నిర్వహించే సేవ జ్యోతి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బీజేవైఎం ఆధ్వర్యంలో భారీగా బైక్ ర్యాలీతో స్థానిక భువనగిరిలో సాయిబాబా టెంపుల్ నుండి ప్రిన్స్ కార్నర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది.ఈ యొక్క కార్యక్రమానికి సంబంధించి బిజెపి బీజేవైఎం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో అజయ్, మనోజ్, దుర్గ ప్రసాద్, గౌరవదీప్, తదితరులు పాల్గొన్నారు.

దత్తాయపల్లిలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్

ఆలేరు ఆర్సీ,అక్టోబరు6/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మార్నింగ్ వాక్ చేపట్టారు. గ్రామంలో ప్రజా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, సంక్షేమాలను, అభివృద్ధి పనులను, పరిశీలించి ఇందిరమ్మ ఇళ్ల పురోగతి వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు.

లక్ష్మీ పార్థివదేహానీకి నివాళులు అర్పించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆలేరు ఆర్సీ, అక్టోబరు6/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కాచారం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి శ్రీనివాస్ మాతృమూర్తి కందుకూరి లక్ష్మీ మరణించిన విషయం తెలుసుకొని వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.

వంగపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు పంట రుణాల పంపిణీ



ఆలేరు ఆర్సీ, అక్టోబరు6/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామం మంగళవారం రోజు వంగపల్లి పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు పంట రుణాల పంపిణీ చేయడం జరిగింది.దానిలో భాగంగా వంగపల్లి, చిన్న కందుకూరు గ్రామాలకు చెందిన రైతులకు పంట ఋణం మంజూరు చేయబడింది.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నెమ్మాని సుబ్రహ్మణ్యం,డైరెక్టర్లు కొక్కలకొండ ఉపేందర్,గుజ్జ బలరాం,జోగు శంకర్,జోగు ఐలయ్య,గద్ద లలిత మరియు సీఈఓ భద్రయ్య,వడ్లకొండ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

ఆలేరు ఆర్సీ, అక్టోబరు6/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుర్కలరేపాక(టి రేపాక)గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏనూతుల నవీన్, ఉపాధ్యక్షులుగా ఏనూతుల యాకూబ్, ఏనూతుల రఘు, ప్రధాన కార్యదర్శిగా ఏనూతుల మల్లేష్, కార్యదర్శిగా ఏనూతుల ప్రభాస్, కోశాధికారిగా ఏనూతుల సురేష్ ఎన్నికయ్యారు. సలహాదారులుగా ఏనూతుల బన్ని, ఏనూతుల విష్ణు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు అంబేద్కర్ ఆశయాల సాధనకు, యువత అభ్యున్నతికి మరియు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

ఘనంగా వాకర్స్ అసోసియేషన్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం

వాకర్స్ సంక్షేమం, సమాజ ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలి: డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్



నర్సంపేట అక్టోబర్ 6 మీడియా టుడే న్యూస్

హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వాకర్స్ ఇంటర్నేషనల్-303 ఎం జీ ఎఫ్ గవర్నర్, ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా డా. పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. వాకర్స్ అసోసియేషన్ ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిం చడంతో పాటు వాకర్స్‌కు అవసరమైన సౌకర్యాల కల్పనకు మరింత కృషి చేయాలని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నడకకు వచ్చే వారికి మెరుగైన వసతులు, పరిశుభ్రమైన వాతావరణం, విశ్రాంతి సౌకర్యాలు కల్పించేందుకు సభ్యులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.నూతన కార్యవర్గం అధ్యక్షులు: గారు రాజిరెడ్డిఉపాధ్యక్షులు: అక్కినేని రవి గుప్తప్రధాన కార్యదర్శి: యండి. అబ్దుల్ కరీమ్‌కోశాధికారి: సుంకరి రవి కుమార్ జాయింట్ సెక్రటరీ: గుడిమెట్ల రాజిరెడ్డిఐ.సి. మెంబర్లు: వేణం రమణారెడ్డి, పులి హన్మంత కార్యక్రమంలో పీఏవీపీ జంగా గోపాల్ రెడ్డి, పీఏవీపీ తాడ్కా కుమారస్వామి గౌడ్, క్యాబినెట్ చీఫ్ అడ్వైజర్ పచిమట్ల ఎల్ల గౌడ్, డిప్యూటీ గవర్నర్ చాడ దశరథ రామిరెడ్డి, కె. శోభ, నాగమళ్ల సుధీర్, బల్లె భరత్ బాబు, బొమ్మల అంబేద్కర్‌తో పాటు సీనియర్ వాకర్స్ పి. ఉపేందర్ రెడ్డి, బి. రామ్ చందర్, బి. శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.నూతన సభ్యులు వాకర్స్ అసోసియేషన్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ వాకర్స్ సంక్షేమంతో పాటు సమాజ ఆరోగ్య పరిరక్షణకు తమ వంతు సేవలందించాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు.

కైసర్ నగర్‌లో ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన

మాజీ ఎమ్మెల్యేకూన శ్రీశైలం గౌడ్

మీడియా టుడే కుత్బుల్లాపూర్ ప్రతినిధి అక్టోబర్ 6

పేదల సొంతింటి కల సాకారం దిశగా మరో అడుగుకూన శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో మంత్రులకు ఘన స్వాగతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని కైసర్ నగర్‌లో 480 ఫ్లాట్లతో నిర్మించనున్న నాలుగు ఇందిరమ్మ టవర్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని మంత్రులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. కైసర్ నగర్‌లో 480 కుటుంబాలకు సొంత గృహాలు అందుబాటులోకి రానుండటం సంతోషకరమన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కీలక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఇళ్ల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, వేగంగా పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన అందించాలని అధికారులను కోరారు. ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాలతో పేద కుటుంబాలకు భరోసా కలుగుతుందని అన్నారు.అనంతరం మంత్రులతో కలిసి ఇళ్ల లబ్ధిదారులకు గృహ పత్రాలను కూన శ్రీశైలం గౌడ్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారి గౌతమ్, జిల్లా కలెక్టర్ మనో చౌదరి, కార్పొరేషన్ చైర్మన్లు అజయ్, చరణ్ కౌశిక్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోలన్ హనుమంత్ రెడ్డి, కూన శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్



నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

నిబద్ధత గల ఉపాధ్యాయులను ప్రోత్సహించడమే 'లీడ్ బెస్ట్ టీచర్ అవార్డ్స్' లక్ష్యం

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలకు గుర్తింపు

గురువుల సేవలను సమాజం గుర్తించి గౌరవించాలి: లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, శోభారాణి



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి
అక్టోబర్ 6 మీడియా టుడే న్యూస్

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, విద్యా ప్రమాణాల పెంపునకు నిబద్ధతతో కృషి చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి, ప్రోత్సహించడమే 'లీడ్ బెస్ట్ టీచర్ అవార్డ్స్--2026' ప్రధాన లక్ష్యమని లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్, శోభారాణి తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, నర్సయ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి కేవలం పాఠ్యాంశాలను బోధించడానికే పరిమితం కాదన్నారు. విద్యార్థుల్లో జ్ఞానం, విలువలు, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యతలను పెంపొందిస్తూ వారి జీవితాలకు దిశానిర్దేశం చేయడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ మాట్లాడుతూ.. తరగతి గదిలో అనేక సవాళ్లను ఎదుర్కొంటూ విద్యార్థుల కోసం నిస్వార్థంగా శ్రమిస్తున్న ఉపాధ్యాయుల సేవలను సమాజం గుర్తించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఉద్దేశంతోనే 'లీడ్ బెస్ట్ టీచర్ అవార్డ్స్--2026' కార్యక్రమాన్ని నిర్వహించి, విశిష్ట సేవలందిస్తున్న ఉపాధ్యాయులను సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ అవార్డులు ఉపాధ్యాయుల్లో మరింత స్ఫూర్తిని నింపడంతో పాటు ఇతర ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఈ సందర్భంగా అవార్డులకు ఎంపికైన సత్యనారాయణ, నర్సయ్య, రాజేంద్ర ప్రసాద్, స్రవంతి, నర్సింహాచారి, సుదర్శనం, సుధాకర్, స్వాతి, ప్రతిభ, సమత, స్వప్న, కిరణ్, స్వామి, శంకర్ బాబులకు నిర్వాహకులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.భవిష్యత్తులోనూ నిబద్ధతతో పనిచేస్తున్న మరెందరో ఉపాధ్యాయులను గుర్తించి, వారికి గౌరవం కల్పించే కార్యక్రమాలను కొనసాగిస్తామని లీడ్ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీరామ్ కిరణ్, శ్రీధర్, రాజ్ కుమార్‌తో పాటు అవార్డు గ్రహీతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

విజ్ఞానం, క్రమశిక్షణతోనే ఉన్నత భవిష్యత్తు

ఓయూ వీసీ ఆచార్య కుమార్ మొలుగురం

అవంతి డిగ్రీ, పీజీ కళాశాలలో ఘనంగా 'ఉమంగ్-2026' నూతన విద్యార్థుల స్వాగత వేడుకలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 6

హైదరాబాద్,నాగోలులోని కళ్యాణ లక్ష్మి గార్డెన్స్‌లో అవంతి డిగ్రీ మరియు పీజీ కళాశాల ఆధ్వర్యంలో నూతన విద్యార్థుల స్వాగత వేడుకలు 'ఉమంగ్-2026' పేరుతో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.అవంతి విద్యాసంస్థల చైర్మన్ ఎం. శ్రీనివాసరావు దీపారాధన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రకృతి పరిరక్షణకు ప్రతీకగా ముఖ్య అతిథులకు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగురం మాట్లాడుతూ, ఇప్పటివరకు ఆరు లక్షలకు పైగా విద్యార్థులను తీర్చిదిద్దిన అవంతి విద్యాసంస్థల సేవలను, క్రమశిక్షణను ప్రశంసించారు. అవంతి విద్యాసంస్థలు ప్రస్తుతం 16 శాఖలుగా విస్తరించి విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే న్యాయం, క్రమశిక్షణ, సమయస్ఫూర్తి, మంచి--చెడులను విచక్షణతో గుర్తించే జ్ఞానం అవసరమని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్--2047' లక్ష్య సాధనలో విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) సీఈఓ నితిన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్--ూ×) అభివృద్ధి చెందుతున్నందుకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. అయితే మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోకపోతే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడం కష్టమవుతుందని తెలిపారు.అవంతి విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడుఎం.శ్రీనివాసరావు మాట్లా డుతూ, అవంతి కళాశాల ర్యాగింగ్‌కు తావులేని ప్రశాంతమైన విద్యా వాతావరణాన్ని అందిస్తోందన్నారు.వి ద్యార్థులు తమ యువతను ఉన్నత లక్ష్యాల సాధనకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంభాషణ ఆధారిత కృత్రిమ మేధ సాధనాలపై మితిమీరిన ఆధారపడటం మంచిది కాదని హెచ్చరించారు.ప్రత్యేక అతిథిగా హాజరైన బ్రహ్మకు మారీస్ కవిత సోదరి మాట్లాడుతూ, విద్యార్థులు ప్రతిరోజూ సానుకూల ఆలోచనలు, ఆధ్యాత్మిక దృక్పథాన్ని అలవర్చు కోవాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బ్రైస్ స్వాతి విద్యా



సంవత్సర నివేదికను సమర్పించగా, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం. ప్రియాంక స్వాగత ప్రసంగం చేశారు.వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలాపనలు, వ్యక్తిగత ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. జాతీయ కేడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ) విద్యార్థుల దేశభక్తి గీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.సౌందర్య, వ్యక్తిత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు 'మిస్టర్ ఫ్రెషర్', 'మిస్ ఫ్రెషర్', 'మిస్టర్ అవంతి', 'మిస్ అవంతి' కిరీటాలు, జ్ఞాపికలను అందజేశారు. క్రీడా పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

హుజూరాబాద్ రత్నం.. అంతర్జాతీయ వేదికపై సత్యం గౌడ్ ప్రభంజనం!

'వండర్ ఇండియా రికార్డ్స్'లో సువర్ణాక్షరాలతో లిఖితం

రవీంద్రభారతి వేదికగా ప్రతిష్టాత్మక 'భారత్ గౌరవ్' పురస్కార ప్రదానం

హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రముఖులు, సాహితీ లోకం

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 6

హుజూరాబాద్ గడ్డ ఖ్యాతి మరోసారి అంతర్జాతీయ స్థాయిలో మార్మోగింది. సమాజ హితం, నిస్వార్థ సేవ, ఆధ్యాత్మిక విలువల పరిరక్షణే శ్వాసగా జీవిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, ప్రజాకవి, మానవ విలువల పరిరక్షణ ట్రస్ట్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నాగుల సత్యం గౌడ్‌కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన సముచిత గౌరవం దక్కింది. ఆయన నిరంతర సామాజిక, ఆధ్యాత్మిక సేవలను గుర్తిస్తూ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సంస్థ 'వండర్ ఇండియా రికార్డ్స్' తమ అధికారిక రికార్డుల పుస్తకంలో చోటు కల్పించడంతో పాటు అత్యున్నత 'భారత్ గౌరవ్ పురస్కార్'తో ఘనంగా సత్కరించింది. హైదరాబాద్‌లోని లక్డీకాపూల్ రవీంద్రభారతి మెయిన్ హాల్ వేదికగా గాంధీ జయంతి, దసరా ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వైభవ సభలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. భారత్ వరల్డ్ రికార్డ్, ఏబీసీడీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కదరి వెంకటరమణ రావు సమక్షంలో ప్రముఖుల చేతుల మీదుగా సత్యం గౌడ్‌ను



పట్టుశాలువాతో ఘనంగా సన్మానించారు. మెడలో ఐడెంటిటీ కార్డు వేసి, కోటుపై అంతర్జాతీయ రికార్డు పతకాన్ని అలంకరించి ప్రశంసాపత్రంతో పాటు ప్రతిష్టాత్మక 'భారత్ గౌరవ్' అవార్డును అందజేసి నీరాజనాలు పలికారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ప్రసంగిస్తూ.. రచనలు, ఉపన్యాసాల ద్వారా సమాజంలో మానవీయ విలువల బీజాలు నాటుతూ, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పంచుతున్న సత్యం గౌడ్ సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు. ఆయన నిస్వార్థ సమాజ సేవ నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు.సన్మాన గ్రహీత డా. నాగుల సత్యం గౌడ్ మాట్లాడుతూ.. సమాజ వికాసానికి అహింసా మార్గమే ప్రధాన రాజమార్గమని, ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని వీడి లోకకళ్యాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని దేశ పురోగతికి బాటలు వేయాలని సూచించారు. కళాకారులను, రచయితలను ప్రోత్సహిస్తున్న సంస్థల కృషిని అభినందిం చారు.ఈ కార్యక్రమంలో వినియోగదారుల ఫోరం చైర్మన్ మందడి కృష్ణారెడ్డి, సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞశర్మ, సీఏ ప్రతినిధి బొగ్గారపు భాగ్యలక్ష్మి, ప్రధాన నృత్య గురువులు పి.రంగనాయకి, వినయ్ రాథోడ్, అసలం, ఆదర్శ ఫౌండేషన్ నిర్వాహకులు కుసుమ భోగరాజు, తోట వందన, పల్లి శిరీష, కీర్తనలతో పాటు పలువురు రచయితలు, కళాకారులు, సామాజికవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హుజూరాబాద్ ముద్దుబిడ్డ అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత గుర్తింపు సాధించడం పట్ల నియోజకవర్గంతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, సాహితీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనల వర్షం కురిపించారు.

పటాన్ చెరు మాజీ జడ్పిటిసి జైపాల్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 6 :

పటాన్ చెరు మాజీ జడ్పిటిసి ఎం జైపాల్ ముదిరాజ్ 84వ పుట్టినరోజు సందర్భంగా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అందులో సడబోని రవి ముదిరాజ్,మందు మూల శ్రీనివాస్ ముదిరాజ్, నాగసాని గణేష్ ముదిరాజ్, కేకేసి రాజు ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ వెంకటేష్ ముదిరాజ్, నరేందర్ యాదవ్ లు ఘనంగా సన్మానించారు. పటాన్ చెరు అభివృద్ధికి జైపాల్ ముదిరాజు ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని కోరారు.



3వ,5వ సెమిస్టర్ లలో బ్యాక్ లాక్ ఉన్నటువంటి విద్యార్థులకు పరీక్ష రాసుకునే అవకాశం



యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 06:రామన్నపేట,ప్రతినిధి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలలో గతంలో డిగ్రీ పూర్తి చేసి మూడవ, ఐదవ సెమిస్టర్ లలో బ్యాక్ లాగ్ ఉన్నటువంటి విద్యార్థులకు పరీక్షలు రాసుకునే ఒక అవకాశం విశ్వవిద్యాలయం కల్పించిందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం తెలిపారు. 2021 నుండి 2025 వరకు గల విద్యాసంవత్సరాల్లో మూడవ సెమిస్టర్,ఐదవ సెమిస్టర్ బ్యాక్ లాగ్ ఉన్న విద్యార్థులు పరీక్ష ఫీజులను కళాశాలలోని పరీక్షల విభాగంలో ఈ నెల 15వ తేదీలోగా చెల్లించగలరని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

బతుకమ్మ దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, అక్టోబర్ 6 :



పటాన్ చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మునిసిపల్ పరిధిలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా బతుకమ్మ, విజయదశమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మల్లేపల్లి సోమిరెడ్డి తెలిపారు. అక్టోబర్ 10న ఎంగిలి పూల బతుకమ్మ, 18న సద్దుల బతుకమ్మ, 20న దసరా వేడుకలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి తెల్లాపూర్ చెరువును సోమిరెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ ప్రముఖులు, స్థానికులు, యువకులు పాల్గొన్నారు.

సిఐ రవికి శుభాకాంక్షలు తెలిపిన దళిత సంఘాల నేతలు

యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,అక్టోబర్ 06: రామన్నపేట,ప్రతినిధి



రామన్నపేట సర్కిల్ ఇన్స్ పెక్టర్ మొలుగూరి రవి ని సోమవారం తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రుద్రాల స్వామి,మాదిగ,దళిత సంఘాల జేఏసీ చైర్మెన్ ఈదుల పరశురాం మాదిగ,నాయకుడు బొల్గురి నరసింహ మాదిగ ఉన్నారు.

అంగన్వాడి టీచర్లకు ఆయాలకు శాలువాతో సన్మానం చేసిన కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్

మీడియా టుడే వలిగొండ
అక్టోబర్ : 06



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సేవా సంకల్ప కార్యక్రమంలో భాగంగా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్ ఆధ్వర్యంలో సంగెం గ్రామంలో 4 అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు శాలువాతో సన్మానించిన భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్ గౌడ్. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి అంగన్వాడీ కేంద్రంలను బలోపేతము చేయడమే కాకుండా పిల్లలకు తల్లులకు పౌష్టికాహారం అందించడం లక్ష్యంగా ప్రధాని మన నరేంద్ర మోడీ అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గంగాపురం నరేశ గంగాపురం శ్రీను గంగాపురం భాస్కర్ బండ్యాల మహేష్ మెడగొని వీరేశం పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న కోదాడ మార్కెట్ చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్

నడిగూడెం, అక్టోబర్ 06. మీడియా టుడే:



గ్రామం తోపాటు మండల లో చుట్టుపక్కల గ్రామాల నుండి నిరుద్యోగ యువకులు పోలీస్ నియామ కలకు సిద్ధమవు తుండడంతో స్థానిక హై స్కూల్ గ్రౌండ్ లో రన్నింగ్ జంపింగ్ వాకింగ్ చేయాలంటే మైదానంలో పిచ్చి చెట్లు మొలిచి రాళ్లు తేలి ప్రమాదకరంగా గుంటలు ఏర్పడి ఉండటంతో దెబ్బలు తగిలి కాళ్లు చేతులు విరిగే ప్రమాదం ఉన్నదని రన్నింగ్ చేయాలంటే ఇబ్బందిగా ఉన్నదని యువకులు విషయాన్ని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ను కోరడం తో వెంటనే స్పందించి డోజర్ సహాయంతో మైదానాన్ని శుభ్రం చేసి యువకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యను పరిష్కరించారు చెప్పిన వెంటనే సమస్యను పరిష్కరించిన చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్ కు యువకులు ,మార్నింగ్ వాకర్స్ కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ నియమాలకు సిద్ధమవుతున్న యువతీ యువకులు ఉద్యోగులు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకొని తల్లిదండ్రులకు గ్రామానికి చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు చదువుకొనే నిరుపేద విద్యార్థులకు తన వంతుగా సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్ యువకులకు తెలిపారు.వారి వెంట వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లపు నాగేశ్వరరావు ఎండి సమద్ మేకపోతుల దినేష్ మేకల సాయి వీరబాబు విశ్రాంత ఉద్యోగులు మండవ వెంకటేశ్వర్లు రణబోతు అప్పిరెడ్డి యువకులు తదితరులు ఉన్నారు

త్రాగు నీరు కొరకు నూతన బోరు ఏర్పాటు.


నడిగూడెం, అక్టోబర్ 06. మీడియా టుడే:



నడిగూడెం మండల పరిధిలోని తెల్లబల్లి గ్రామం లో గత కొద్ది కాలం గా ఎస్ సి కాలనీలో త్రాగు నీరు లేక ఇబ్బంది గా ఉండుటవలన గ్రామ ప్రజలు సమస్య ను సర్పంచ్ ఉప సర్పంచ్ ల కు తెలియచేయగా వారు సమస్య ను గుర్తించి కాలనీలో నీరు సమస్య తలేత్తకుండా నూతన బోరు ఏర్పాటు చేశారు. నీళ్ళ కొరత తీర్చినందుకు గ్రామ ప్రజలు ఆనందవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ లు వార్డు మెంబర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గద్వాల పట్టణ వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులకు ఘన సన్మానం

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 06)



జోగులాంబ గద్వాల పట్టణంలోని వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షులు కోక్కుల శ్రీనివాసులు నరహరి హనుమంతయ్య లను ఘనంగా సన్మానించరూ క్లబ్ అధ్యక్షులుగా పని చేసిన సమయం లో వారు అందించిన విలువైన సేవలను,నాయకత్వాన్ని, క్లబ్ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించి,వారి సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు రాబోయే రోజుల్లో కొత్త సంఘానికి మంచి సూచనలు సలహాలు అందిస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.వారి సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షిస్తూ వాసవి వనిత క్లబ్ సభ్యులు అన్నారు ఈ కార్యక్రమంలోవాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు పత్తి శ్రీహరి వనిత క్లబ్ అధ్యక్షురాలు పత్తి హరిత పత్తి శ్రీ హరి కొండ శ్రీకాంత్ కొండ నవీన్ కందూరి శరత్ నరహరి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్
ప్రతినిధి వైష్ణవ్ అక్టోబర్ 6



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం గర్రెపల్లి గ్రామంలోని ఛత్రపతి శివాజీ చౌరస్తాలో తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ తీగలను వెంటనే సరిచేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. చౌరస్తా వద్ద విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దసరా, దీపావళి, బతుకమ్మ వేడుకల సమయంలో మహిళలు, పిల్లలు, యువత పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తారని, ఆ సమయంలో తక్కువ ఎత్తులో ఉన్న తీగలు మరింత ఇబ్బందికరంగా మారుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. అలాగే ఛత్రపతి శివాజీ జయంతి, వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసే సమయంలోనూ తీగలు తగిలే ప్రమాదం ఉందన్నారు.మరోవైపు పశుగ్రాసం, పత్తి తదితర వ్యవసాయ ఉత్పత్తులను ట్రాక్టర్లపై తరలించే సమయంలోనూ విద్యుత్ తీగలు తగులుతున్నాయని తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కాకుండా ముందుగానే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.విద్యుత్ తీగలను ఎత్తుకు మార్చడంతో పాటు అవసరమైన చోట ఎత్తైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి, తీగలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని బీఆర్ఎస్ గ్రామ శాఖ దోకిడి అధ్యక్షుడు తిరుపతి కోరారు.

సొంత నిధులతో కాలనీకి రోడ్డు వేయించిన ఉప్పరి లక్ష్మణ్ సాగర్

నారాయణఖేడ్ మండలం, సంజీవనరావుపేట:



సంజీవనరావుపేట గ్రామంలోని తోట చివరి కాలనీలో చాలా కాలంగా రహదారి సౌకర్యం లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడేది. కాలనీ సమస్యను పరిష్కరించేందుకు పలుమార్లు ప్రయత్నించినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో కాలనీవాసులు తీవ్ర నిరాశకు గురయ్యారు.ఈ సమస్యను తెలుసుకున్న గ్రామానికి చెందిన ఉప్పరి లక్ష్మణ్ సాగర్ గారు స్పందించి, కాలనీవాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తన సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు చేపట్టి, అవసరమైన చోట కొత్తగా రోడ్డు వేయించారు.దీంతో తోట చివరి కాలనీకి రాకపోకలకు మంచి మార్గం సుగమమైంది. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రహదారి సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలపై స్పందించి, ఎలాంటి స్వార్థం లేకుండా తన సొంత ఖర్చులతో రహదారి పనులు చేపట్టిన ఉప్పరి లక్ష్మణ్ సాగర్ గారి సేవలను గ్రామంలోని విద్యావేత్తలు, ప్రముఖులు, గ్రామ పెద్దలు మరియు కాలనీవాసులు అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా దృక్పథంతో ముందుకు రావాలని వారు కోరారు.

8న నారాయణఖేడ్‌లో ఘనంగా ఉర్స ఏ షరీఫ్ ఉత్సవాలు

అక్టోబర్ 06



సంగారెడ్డి జిల్లా :-నారాయణఖేడ్ పట్టణ శివారులోని ఆస్థాన-ఏ-చిస్తియా, చిస్తీ నగర్‌లో హజ్రత్ ఖ్వాజా షా సయ్యద్ మొహమ్మద్ అహ్మద్ ఖాన్ చిస్తీ సబ్జ్ పోష్ ఖిబ్లా రహెమతుల్లాహి అలైహి వారి వార్షిక ఉర్స ఏ షరీఫ్ ఉత్సవాలను ఈ నెల 8వ తేదీ అనగా గురువారం ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మొహమ్మద్ మజహర్ ఖాన్ చిస్తీ, మొహమ్మద్ అజహర్ ఖాన్ చిస్తీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉత్సవాల్లో భాగంగా 8వ తేదీ రాత్రి 8 గంటలకు అన్నదానం, రాత్రి 10 గంటలకు ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం 9వ తేదీ శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు సందల్,గంధాల కార్యక్రమం నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 6 గంటల తర్వాత ఫాతేహా, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఉర్సు షరీఫ్ ఉత్సవాలకు భక్తులు, మత పెద్దలు, పట్టణ ప్రజలు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్ అక్టోబర్ 06 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



సైబర్ నేరాలపై అవగాహన పోస్టర్లను ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఆవిష్కరించారు.అనుమానాస్పద కాల్స్ లింకులు, సందేశాల విషయంలో ఆగి.. ఆలోచించి.. ధృవీకరించుకోవాలని సూచించారు.ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు వివరాలను ఎవరికీ చెప్పవద్దన్నారు.నకిలీ రుణ యాప్‌లు, ఆన్‌లైన్ పెట్టుబడులు, ఉద్యోగాల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ నేరాల సహాయవాణికి ఫిర్యాదు చేయాలని సూచించారు.కార్యక్రమంలో సైబర్ నేరాల అధికారులు, డబ్ల్యూఎస్ఐ శ్రావణి, ఎస్ఐ ముత్యం పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే హెచ్ 143 నారాయణఖేడ్ డివిజన్ కార్యవర్గం ఎన్నిక





నారాయణఖేడ్ నియోజకవర్గ టియుడబ్ల్యూజే హెచ్ 143 నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సగర,టెంజ్ రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,రాష్ట్ర ,జిల్లా నాయకులు ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డివిజన్ టిఎన్జేయు గౌరవ అధ్యక్షులుగా శ్రీకాంత్ కులకర్ణి,అధ్యక్షుడిగా అమృత్, ప్రధాన కార్యదర్శిగా నర్వ పండరి సగర, ఉపాధ్యక్షులుగా వి. పండరెడ్డి,పాండు,మారుతి రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఎన్ ప్రవీణ్ కుమార్ బి ప్రవీణ్ కుమార్ ,బీమ్ సింగ్, కోశాధికారిగా వాజీద్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కంతి శ్రీనివాస్, సలహాదారులుగా నర్సింలు,సంతోష్ ,రవి చారి, ఈసీ మెంబర్స్ గా రాజ్ కుమార్,రామచందర్, విజయ్, రమేష్, హులిగొండ, నరసింహారెడ్డి, జనార్ధన్ గౌడ్, అబ్దుల్ సయ్యద్, ప్రభాకర్, ప్రశాంత్, శ్రీనివాస్, బస్సు టి దత్తాత్రేయ,వెంకట్, సుధాకర్ రెడ్డి, తుక్కరెడ్డి గార్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎన్నిక కాబడిన సభ్యులందరికీ రాష్ట్ర జిల్లా నాయకులు ఘనంగా సత్కరించారు.

టెంజు హెచ్143 నారాయణఖేడ్ డివిజన్ కార్యవర్గం ఎన్నిక





నారాయణఖేడ్ నియోజకవర్గ టెంజు హెచ్ 143 నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సగర,టెంజ్ రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,రాష్ట్ర ,జిల్లా నాయకులు ఆధ్వర్యంలో ప్రశాంత వాతావ రణంలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డివిజన్ టెంజు అధ్యక్షులుగా పరమేష్, ప్రధాన కార్య దర్శిగా శివకుమార్ ఉపాధ్యక్షులుగా మధుసూదన్ రెడ్డి,సంయుక్త కార్యదర్శిగా బాలరాజ్, కోశాధికారి గా రమేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సయ్యద్ లను ఎన్నుకున్నారు.ఎన్నిక కాబడిన సభ్యులందరికీ రాష్ట్ర జిల్లా నాయకులు ఘనంగా సత్కరించారు.

పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల సందర్భంగా లఘుచిత్రం, ఫోటోగ్రఫీ పోటీలు

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 06)

జోగుళాంబ గద్వాల జిల్లాలో పోలీస్ ఫ్లాగ్ డే (అమరవీరుల స్మారక వారోత్సవాలు) 21ర అక్టోబర్ సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 3 నిమిషాల లఘుచిత్రం (షార్ట్ ఫిల్మ్) ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు.ఈ పోటీలలో పాల్గొనే ఆసక్తి ఉన్న ఫోటోగ్రాఫర్లు,వీడియో గ్రాఫర్లు సృజనాత్మక ప్రతిభ కలిగిన వారు పోలీస్ శాఖ వారి విధులు, ప్రజలకు అందిస్తున్న సేవలు, పోలీస్--ప్రజల స్నేహపూర్వక సంబంధాలు, అమరవీరుల త్యాగాలు, మహిళలు పిల్లల భద్రత, ట్రాఫిక్, రోడ్డు భద్రత, నేర నియంత్రణ, సామాజిక అవగాహన కార్యక్రమాలు తదితర పోలీస్ శాఖకు సంబంధించిన అంశాలను ప్రతిబింబించేలా లఘుచిత్రాలు, ఛాయాచిత్రాలను రూపొందించవచ్చని తెలిపారు.లఘుచిత్రం గరిష్టంగా 3 నిమిషాల నిడివితో ఉండాలని, ఫోటోగ్రఫీ పోటీలో ఇటీవల తీసిన పోలీస్ శాఖకు సంబంధించిన అంశాలను ప్రతిబింబించే ఉత్తమ ఛాయాచిత్రాలను సమర్పించాలని సూచించారు.పోటీలలో పాల్గొనదలచిన వారు తమ లఘుచిత్రాలు మరియు ఛాయాచిత్రాలను ఈ నేల 23వ తేదీ లోపు జిల్లా పోలీస్ కార్యాలయంలోని ్రా=ా ఛీుజవవఅ -- 8712661828 కు అందజేయాలని అన్నారు జిల్లా స్థాయిలో న్యాయనిర్ణేతల ద్వారా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మూడు లఘుచిత్రాలు, మూడు ఉత్తమ ఛాయా చిత్రాలను ఎంపిక చేసి, విజేతలకు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు, చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా



పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో ఎంపికైన టాప్--3 లఘుచిత్రాలు మరియు ఛాయాచిత్రాలను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విజేతలకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ప్రతిభా పత్రాలు, బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.పోలీస్ శాఖ సేవలను, అమరవీరుల త్యాగాలను, సమాజ భద్రత కోసం పోలీసులు చేస్తున్న కృషిని సృజనాత్మకంగా ప్రజలకు చేరువ చేసే ఈ అవకాశాన్ని ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు,కోరారు

చదువుకు ప్రోత్సాహం దేగాం విద్యార్థులకు ఉచిత యూనిఫాంలు

భైంసా అక్టోబర్ 6 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:



భైంసా మండలంలోని దేగాం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా యూనిఫాంలను పంపిణీ చేశారు. పాఠశాల ఉపాధ్యాయురాలు ఉమా, ఐకేపీ వీఓఏ సాయిబాబా కలిసి విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు. యూనిఫాంలు అందుకోవడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు ఉమా మాట్లాడుతూ.. విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరం కాకుండా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంద న్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు యూని ఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర విద్యా సామగ్రిని అందిస్తూ చదువుకు ప్రోత్సాహం కల్పిస్తోందని తెలిపారు. 2026-27 విద్యా సంపత్సరంలో విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, నాణ్యతతో పాటు సకాలంలో సామగ్రి అందించడంపై దృష్టి సారించిందని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడంతో పాటు, వారి భవిష్యత్తుకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కమిటీ ఎటు పోయింది? సీపీఎస్ రద్దుపై నిర్లక్ష్యం తగదు

2003 డీఎస్సీ బాధితులకు తక్షణమే పాత పెన్షన్ అమలు చేయాలి

తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 06 న్యూస్



సీపీఎస్ విధానం రద్దుపై ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్ డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దుపై మూడు నెలల కాలపరిమితితో కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ బాజ్ జేపీసీ నేతలకు హామీ ఇచ్చినప్పటికీ, అక్టోబర్ 1న జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు .హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నాగవెల్లి ఉపేందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని సుమారు 2.80 లక్షల సీపీఎస్ ఉద్యోగులు, వారి కుటుంబాలు పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే మూడు నెలల కాలపరిమితితో కమిటీ ఏర్పాటు చేయాలని, దశాబ్ద కాలంగా సీపీఎస్ రద్దే ప్రధాన డిమాండ్‌గా పోరాడుతున్న ఉద్యోగ సంఘాలకు కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పాత పెన్షన్ విధానంపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవడం ఉద్యోగులతో పాటు ప్రభుత్వానికి కూడా మేలు చేస్తుందని ఆయన అన్నారు.2003 డీఎస్సీ బాధితులకు పాత పెన్షన్ అమలు చేయాలి2003 డీఎస్సీ బాధితులకు పాత పెన్షన్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయడం ఆశ్చర్యకరమని నాగవెల్లి ఉపేందర్ అన్నారు. కమిటీ నిర్ణయంతో సంబంధం లేకుండా 2003 డీఎస్సీ బాధితులకు తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఉద్యోగుల దీర్ఘకాలిక డిమాండ్లను ప్రభుత్వం ఇకపై జాప్యం చేయకుండా పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి సనాతన బాలస్వామి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మన్నూరు నాగన్న, తిరుపతి, సందీప్, శ్రీనివాస్, శోభన్, విజయ్ భాస్కర్ రెడ్డి, వివిధ జిల్లాల అధ్యక్షులు కొరివి కృష్ణ, నేరెళ్ల దేవరాజు, దుర్గ ప్రసాద్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ సన్నిధిలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలి- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల జిల్లా మీడియా టుడే
ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 06)

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను జోగులాంబ సన్నిధిలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసి,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఘనంగా నిర్వహించాలన్నారు.భక్తులకు దర్శనం,ప్రసాదం, త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర ప్రాంతాలకు సులభంగా చేరుకునేలా స్పష్టమైన దిశా సూచికలు ఏర్పాటు చేయాలని సూచించారు .దైవదర్శనానికి వచ్చే విఐపిల ప్రోటోకాల్ విషయంలో సమస్యలు రాకుండా పూర్తి జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేసి,అక్కడి నుంచి దేవస్థానం వరకు షటిల్ వాహనాలు ఏర్పాటు చేయాలని సూచించారు అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ప్రత్యేక సిబ్బందిని నియమించి,ఫోన్ నంబర్‌కు విస్తృత ప్రచారం కల్పించాలని ఆదేశించారు అదనపు ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేసి,భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వేడుకలకు వచ్చే భక్తులకు త్రాగు నీటిని మిషన్ భగీరథ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు.పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా చేపట్టి దేవాలయ ప్రాంగణాన్ని, ఘాట్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు అత్యవసర సమయాలలో వైద్య సేవలు అందించే విధంగా మెడికల్ క్యాంపు ఒక అంబులెన్స్ ను ఏర్పాటు చేయాలని విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా నిరంతర విద్యుత్తు సరఫరాకు చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, వాహనాల రద్దీని నియంత్రించేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు .అలంపూర్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసులు,అలంపూర్ నుంచి దేవస్థానం వరకు ప్రత్యేక షటిల్ సర్వీసులు పెంచాలని ఆర్టీసీ డీఎంను ఆదేశించారు.ఘాట్ వద్ద భక్తుల భద్రత కోసం గజ ఈతగాళ్లను, లైఫ్ జాకెట్లను అందుబాటులో ఉంచాలని మత్స్యశాఖ అధికారిణిని ఆదేశించారు.భక్తుల సౌకర్యార్థం ఫుడ్ స్టాళ్లను అనువైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలన్నారు. తెప్పోత్సవ పడవలను ఇరిగేషన్ అధికారులు తనిఖీ చేసి,ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్న పడవలనే వినియోగించేలా చూడాలని సూచించారు .దేవాలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ ఇంజిన్‌ను సిద్ధంగా అందుబాటులో ఉంచాలని అగ్నిమాపక అధికారిని ఆదేశించారు.అలంపూర్ ఆలయాల చరిత్ర జోగులాంబ అమ్మవారి విశిష్టతను తెలియజేసే సౌండ్ అండ్ లైట్స్ షోతో పాటు దసరా ఉత్సవాలపై సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు.గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధు మోహన్ అదనపు ఎస్పీ శంకర్ ఆలయ ఈఓ దీప్తి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

SIR అక్రమాలపై రంగారెడ్డి కలెక్టరేట్ వద్ద అఖిలపక్ష నిరసన

ప్రజాస్వామ్యం, ఓటర్ల హక్కుల పరిరక్షణే లక్ష్యం: దేప భాస్కర్ రెడ్డి

బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి) అక్టోబర్ 06 న్యూస్ :

ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష ధోరణికి నిరసనగా, ా×= ప్రక్రియలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ, ఇండియా కూటమి పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద అఖిలపక్ష ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొంగర కలాన్‌లోని జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించిన నిరసన మార్చ్‌లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటర్ల హక్కుల సంరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ా×= ప్రక్రియలో చోటుచేసుకున్నట్లు ఆరోపి స్తున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఛీుఖ×, సేవాదళ్‌తో పాటు వివిధ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం..ఓటర్ల హక్కుల కోసం..ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం..అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

నేడు(అక్టోబరు7న)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో

బీజేవైఎం ఆధ్వర్యంలో సేవా జ్యోతి బైక్ ర్యాలీ కార్యక్రమం

విజయవంతం చేయాలని ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బీజేవైఎం మండల సమావేశం



ఆలేరు ఆర్సీ, అక్టోబరు6/మీడియా టుడే:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు మండల కేంద్రంలో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నేడు(అక్టోబరు 7న)నిర్వహించే సేవా జ్యోతి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బీజేవైఎం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి మండల అధ్యక్షులు కాశీనాథ్ మాట్లాడుతూ మోదీ 25 సంవత్సరాల "సేవ మరియు సమర్పణ" అభివృద్ధి చెందిన భారతదేశంగా అవతరించనున్న సందర్భంగా యువత అధిక సంఖ్యలో పాల్గొని నేడు(అక్టోబర్ 7న) జరిగే సేవా జ్యోతి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోరే లక్ష్మణ్,మండల ఉపాధ్యక్షులు పాకాల రాంబాబు ,సాయి రెడ్డి చంద్రారెడ్డి,బిజెపి జిల్లా నాయకులు బండారు సత్యనారాయణ,భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, యాస వెంకట్ రెడ్డి,బీజేవైఎం నాయకులు భాష బోయిన లింగయ్య యాదవ్, బొజ్జ పవన్,పొన్నగని సూర్య, బండారు సాయి,తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ వాలీబాల్ జట్టుకు సుంకిశాల ఉదయ్ కిరణ్ ఎంపిక

ఆలేరు ఆర్సీ, అక్టోబరు6/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లాఆత్మకూరు (ఎం) మండలంవాలీబాల్‌లో తనదైన శైలిలో రాణిస్తూ ప్రతిభను చాటుతున్న సర్వేపల్లి గ్రామానికి చెందిన సుంకిశాల ఉదయ్ కిరణ్ ప్రతిష్టాత్మక సౌత్ జోన్ వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యారు. తన అత్యుత్తమ ఆటతీరుతో ఆకట్టుకుంటున్న ఉదయ్ కిరణ్, సౌత్ జోన్ జట్టుకు ఎంపిక కావడం ఇది వరుసగా రెండోసారి కావడం విశేషం.నిరంతర సాధన, కఠోర శ్రమ, చెక్కుచెదరని పట్టుదలతో వాలీబాల్ క్రీడలో రానిస్తూ మరోసారి సౌత్ జోన్ స్థాయికి ఎంపిక కావడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు క్రీడాభిమానులు తీవ్ర ఆనందం, హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్‌కు పలువురు క్రీడా ప్రముఖులు, క్రీడాభిమానులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఆయన సాధించిన ఈ విజయం యువ క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులోనూ ఆయన మరిన్ని విజయాలు సాధించి, ఉన్నత స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించి మరింత పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

మూటకొండూరు.. సేవా జ్యోతి బైకు ర్యాలీ

ఆలేరు ఆర్సీ, అక్టోబరు6/మీడియా టుడే:



భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సేవా సంకల్ప అభియాన్లో భాగంగా అక్టోబర్ 7న నిర్వహించే సేవా జ్యోతి బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని మండల ఇన్చార్జి మచ్చ వివాకర్ అధ్యక్షన సన్నాహక సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ మోడీ 25 సంవత్సరాల సేవ మరియు సమర్పణ అభివృద్ధి చెందిన భారతదేశం అవుతున్నందున యువత అధిక సంఖ్యలో పాల్గొని అక్టోబర్ 7న జరిగే సేవా జ్యోతి బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్ గౌరవ వార్డు సభ్యులు రేగు మల్లేష్ ఆలేటి నాగరాజు సీనియర్ నాయకులు బాల నరసింహులు శనిగరం ప్రదీప్ భూమండ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆల్విన్ కాలనీ ఫేజ్--2లో 'దావా చాయ్' షాప్ ప్రారంభం

కూకట్‌పల్లి, అక్టోబర్ 06 (మీడియా టుడే ప్రతినిధి)



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేజ్--2 మెయిన్ రోడ్డులో పాపాలు ఆంజనేయులు నూతనంగా ఏర్పాటు చేసిన 'దావా చాయ్' షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై, ధాతు ఆయుర్వేదం ఫౌండర్ గుమ్మడి వెళ్లి శ్రీనివాస్తో కలిసి రిబ్బన్ కట్ చేసి షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా దావా చాయ్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.24 రకాల వనమూలికల మిశ్రమంతో ఈ చాయ్ తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజు గౌడ్, కొండారెడ్డి, సీహెచ్ భాస్కర్, ఈశ్వర్ రెడ్డి, స్వరాజ్యం, శ్రీనివాస్, మహేష్, ఖలీమ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవకు జాతీయ సత్కారం.. డా. శ్రీవాణికి భారత్ నిర్మాణ్ యోగదాన్ అవార్డు

- గోవాలో ఘనంగా అవార్డు ప్రదానం - సేవా రంగంలో విశిష్ట కృషికి గుర్తింపు

మీడియా టుడే, ఉప్పల్, సెప్టెంబర్:



తెలంగాణకు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, తెలంగాణ హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపక చైర్మన్ డా. శ్రీవాణి వ్యాసభట్ల చౌదరికి ప్రతిష్టాత్మక భారత్ నిర్మాణ్ యోగదాన్ అవార్డు--సెప్టెంబర్ 26న పణజింలోని మాక్వినెజ్ ప్యాలెస్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర విద్యుత్, కొత్త మరియు పునరుత్పాదక ఇంధన శాఖ సహాయ మంత్రి శ్రీపాద్ యెస్సో నాయక్ చేతుల మీదుగా డా. శ్రీవాణి అవార్డును అందుకున్నారు. సామాజిక సేవా రంగంలో ఆమె చేస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ జాతీయ అవార్డును ప్రదానం చేశారు.

నల్లమల ఘాట్ రోడ్డులో ఉదయం తీవ్ర విషాదం చోటుచేసుకుంది

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి
జి నాగరాజు (అక్టోబర్ 06)



కర్నూలు నుంచి కాకినాడ వెళ్తున్న ఆర్టీసీ హైటెక్ బస్సు, గుంటూరు నుంచి గద్వాల జిల్లా ఐజ మండలానికి వస్తున్న బొలెరో వాహనాన్ని ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి.మృతి చెందిన వారిలో జోగులాంబ గద్వాల జిల్లా ఎఐ చెందిన దేవేందర్ (ఐజ మండలం ఎక్లాస్‌పురం గ్రామం), నితిన్ (మల్దకల్ మండలం తాటికుంట గ్రామం)గా గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ఆసుపత్రికి తరలించారు.

చిలుకూరు మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పాటు

ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు



చిలుకూరు, అక్టోబర్ 6 మీడియా టుడే

చిలుకూరు మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ పత్రికలకు చెందిన పాత్రికేయులతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. పాత్రికేయుల ఐక్యత,సంక్షేమం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం వంటి అంశాలపై ప్రెస్ క్లబ్ తరపున కృషి చేయాలని నిర్ణయించారు.నూతన కమిటీ గౌరవ సలహాదారుగా గవిని ఆంజనేయులు (మన దీపం పత్రిక),అధ్యక్షుడిగా షేక్ మీరా సాహెబ్ (ప్రజావాణి పత్రిక), ఉపాధ్యక్షుడిగా నూకపంగు వీరబాబు (నినాదం పత్రిక), ప్రధాన కార్యదర్శిగా కందుకూరి వంశీకృష్ణ (జనంసాక్షి పత్రిక), సహాయ కార్యదర్శిగా అమరగాని కృష్ణ గౌడ్ (మీడియా టుడే పత్రిక) ఎంపికయ్యారు.కమిటీ సభ్యులుగా కందుకూరి కృష్ణమూర్తి (విజన్ ఆంధ్ర పత్రిక), మల్లెపంగు ఉపేందర్ (మన ప్రజాపక్షం పత్రిక), బొలిశెట్టి నాగేంద్రబాబు (అక్షిత పత్రిక), వేముల వెంకట్ (ఎన్24), షేక్ ఐనుద్దిన్ (జనం న్యూస్ పత్రిక) లను ఎంపిక చేశారు.నూతనంగా ఏర్పడిన కమిటీ ద్వారా చిలుకూరు మండలంలోని ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకురావడంతో పాటు పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. పాత్రికేయుల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు, అధికారులకు మధ్య వారధిగా నిలిచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఇండియా కూటమి మిత్రపక్షాల పార్టీల ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారతదేశ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధం



ఆలేరు ఆర్సీ, అక్టోబరు6/మీడియా టుడే:

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (సర్)ప్రక్రియకు వ్యతిరేకంగా మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట ఇండియా కూటమి మిత్రపక్షాల పార్టీల ఆధ్వర్యంలో డీసీసీ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సిపిఎం మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు భిక్షపతి, గోదా శ్రీరాములు, పిసిసి కార్యదర్శి పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్, పడిగెల ప్రదీప్, కేసగల్ల చందుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఓటు హక్కును పరిరక్షించడంలో కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఈసి) జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.సర్ ప్రక్రియలో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు బాధ్యులను అరెస్ట్ చేయాలని కోరారు.సర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని ఆరోపించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.సర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలను పూర్తి పారదర్శకంగా రూపొందించాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సర్ ప్రక్రియను నిలిపివేసి, అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజాస్వామ్యబద్ధంగా తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: అక్టోబర్ 06

మునిగడప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.వారికి విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దిన గురువులకు పూల వర్షంతో స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు అలనాటి జ్ఞాపకాలు స్మరించుకుంటూ ఒకరినొకరు ఆత్మీయకంగా పలకరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి మెమొంటొలను అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉపాధ్యాయ బృందానికి కార్యక్రమం విజయవంతం అవ్వడానికి సహకరించిన తొటి విద్యార్థులకు సహచర మిత్రుడు పాపకారి మధుకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టరేట్ వద్ద భారీ నిరసన కార్యక్రమం పాల్గొన్న ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ నాయకులు



ఆలేరు ఆర్సీ, అక్టోబరు6/మీడియా టుడే:

ఓట్ల చోరీ వ్యవహారంలో సిఈసి జ్ఞానేష్ కుమార్ తీసుకున్న వ్యవస్థ వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ, ఆయన వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ ఏఐసీసీ, పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇండియా కూటమి సిపిఐ సిపిఎం టీజేఎస్ ఎస్పీలతో కలిసి కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మోడీ ఈ దేశంలో ఓట్ల చోరీ పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలతో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.పాల్గొన్న వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందడి అనంత రెడ్డి, వర్క్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి జన్నాయికోడే నగేష్, పట్టణ అధ్యక్షులు భాస్కర్, పట్టణ వర్క్ ప్రెసిడెంట్ మల్లేష్, వివిధ శ్రేణుల నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

-పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 06 :

రెండేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి?నిర్దేశిత గడువులోగా 60,90 రోజుల్లో చార్జ్ షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. ?రౌడీ షీటర్లు, సంఘ విద్రోహ శక్తులపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. ?సైబర్ నేరాల మ్యూల్ ఖాతాలపై కఠిన చర్యలు , 29 బ్యాంక్ బ్రాంచ్‌లపై దృష్టి , ?దుర్గామాత ఉత్సవాల సందర్భంగా పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ?వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కమీషనరేట్ అధికారులతో సమగ్ర నేర సమీక్ష?కమీషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి పక్కా ప్రణాళికతో ముందడుగు వేయాలని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కమీషనరేట్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని డివిజన్ల ఏసీపీలు, సీఐలు, ఎస్సైలతో సమగ్ర నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ల వారీగా నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతి, కేసుల పరిష్కార డిస్పోజల్ వివరాలను క్షుణ్ణంగా సమీక్షించారు.?ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ జారీ చేసిన కీలక మార్గదర్శకాలు:?నిందితుల తక్షణ అరెస్ట్, రెండేళ్లకు పైబడి పెండింగ్‌లో ఉండి, నిందితులు పట్టుబడని కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాత కేసుల్లో తప్పించుకు తిరుగుతున్న నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపరచాలి.?సకాలంలో చార్జ్ షీట్లు: కేసు స్వభావాన్ని బట్టి నిర్దేశిత చట్టబద్ధమైన గడువు 60 లేదా 90 రోజుల్లోగా లో సమగ్ర దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జ్ షీట్లు దాఖలు చేయాలి. దర్యాప్తులో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు.రౌడీ షీటర్లపై కఠిన నిఘా: కమీషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు, పాత నేరస్థుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన ప్రివెంటివ్ డిటెన్షన్ చర్యలు చేపట్టాలి.?స్టేషన్ల వారీగా డిస్పోజల్ లక్ష్యాలు: పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేందుకు ప్రతి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ కార్యాచరణ రూపొందించుకోవాలి. బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు వేగవంతం చేయాలి.?మ్యూల్ ఖాతాలపై చర్యలు: సైబర్ మోసాలకు వినియోగిస్తున్న మ్యూల్ బ్యాంక్ ఖాతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి. ఇప్పటికే గుర్తించిన 29 బ్యాంక్ బ్రాంచుల ఆధారాల మేరకు బాధ్యులపై కేసులు నమోదు చేయాలి.?దుర్గామాత ఉత్సవాల భద్రత: రానున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను పర్యవేక్షించాలి. ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ పకడ్బందీ బందోబస్తు నిర్వహించాలి.?ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కమీషనరేట్ అదనపు డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు వెంకటస్వామి, విజయకుమార్, మాధవి, తదితర సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

పొలంబాట ఇవ్వనందుకు దాడి

భూ తగాదాలో ఐదుగురికి తీవ్ర గాయాలు

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు



గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు(అక్టోబర్ 06)

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం అరగిద్ద గ్రామంలో భూ తగాదాలు ఉద్రిక్తతకు దారితీశాయి. తమ పొలాలకు బాట ఇవ్వాలంటూ ఓ వర్గానికి చెందిన రైతులు మరో వర్గంపై దాడికి పాల్పడినట్లు సమాచారం.ఈ ఘటనలో రవి, నవీన్, పెద్ద తిమ్మప్ప, తిమ్మప్ప, కుంటన్న తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు.పొలంబాట విషయంలో ఇరు వర్గాల మధ్య గత కొంతకాలంగా వివాదం కొనసాగుతున్నట్లు సమాచారం. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.


ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , అక్టోబర్ 06 :

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులకు ఎన్నికల ద్వారా ఎంపికైంది. డిప్యూటీ కోఆపరేటివ్ ఆఫీసర్ సమక్షంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గంలో చైర్మన్‌గా సంగెం లక్ష్మణరావు, వైస్ చైర్మన్‌గా వుట్కూరి రాధాకృష్ణారెడ్డి, చీఫ్ అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా పెండ్యాల కేశవరెడ్డి, స్టేట్ ఈసీ మెంబర్‌గా కుందారపు మహేశ్వర్, కోశాధికారిగా గోనె శ్రీనివాస్ యుత్ కోఆర్డినేటర్ గా మొగలోజు రాకేష్ ఎన్నికయ్యారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులుగా కోల అన్నారెడ్డి, పెద్ది విద్యాసాగర్ , చిదుర సురేష్ , పి.శ్రీహరి రెడ్డి, రాగి శ్రీనివాస్ , సాయిని నరేందర్ ,హనుమాండ్ల రాజిరెడ్డి, కాస్పర్తి మనోహర్ రావు , ఎలుగందల మునీందర్ ఎన్నికయ్యారు.ఎన్నికల్లో విజయం సాధించిన నూతన జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జేఏసీ కన్వీనర్, జిల్లా టిజీఓల అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, ఐఏఎస్, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్లను వారి చాంబర్లలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కలెక్టర్, సీపీకి పూల బొకేలు, స్వీట్లు అందించి నూతన కార్యవర్గ సభ్యులను పరిచయం చేశారు. టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా చైర్మన్‌గా ఎన్నికైన విషయాన్ని తెలియజేస్తూ, నూతన కార్యవర్గ సభ్యులను పరిచయం చేశారు.అదేవిధంగా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ, డీఆర్ఓలను కూడా నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి తమ కార్యవర్గాన్ని పరిచయం చేసుకున్నారు.నూతనంగా ఎన్నికైన రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ సంగెం లక్ష్మణరావు మాట్లాడుతూ, తమ ఎన్నికలో ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జేఏసీ కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ తో పాటు ఉద్యోగ జేఏసీ నాయకులు కీలక పాత్ర పోషించారని తెలిపారు.అన్ని శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయ సంఘాలు, పెన్షనర్ సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, జిల్లా అధికారులు తదితరులను సమన్వయం చేస్తూ ఉద్యోగులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా నాయకులు కృషి చేశారని, తమ విజయానికి వారు వెన్నెముకగా నిలిచారని పేర్కొన్నారు.తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తామని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవలో ముందుంటామని అన్నారు. మానవతా సేవలకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ కరీంనగర్ జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతం చేస్తామని స్పష్టం చేశారు.నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా జిల్లాలో మానవతా సేవలను మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. రక్తదాన కార్యక్రమాలు, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, ఆరోగ్య సేవలు, యువతను సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.సమాజంలోని ప్రతి వర్గానికి రెడ్ క్రాస్ సేవలు మరింత చేరువయ్యేలా సమన్వయంతో పనిచేస్తామని, సంస్థ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు నూతన కార్యవర్గం కృషి చేస్తుందని తెలిపారు.నూతన కార్యవర్గ సభ్యులకు టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎడ్ల అరవింద్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సర్దార్ హర్మీందర్ సింగ్, పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, నాయకులు రాజశేఖర్ రెడ్డి, వెలిచాల సుమంత్రావు రామ్‌మోహన్ కోండల్ రెడ్డి జలాలుద్దిన్ అక్బర్ తదితరులు అభినందనలు తెలిపారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి ఆర్థిక సహాయం



జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే అక్టోబర్ 06:

ఇటీవల అనారోగ్యం తో గ్రామ పంచాయతీ సిబ్బంది అందే లక్ష్మయ్య మృతి చెందిగా వారి కుటుంబ సభ్యులకు కొడకండ్ల జీ పి పాలక మండలి సభ్యులు 25 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ లక్ష్మయ్య కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎండీ షన్నా, అందే అరుణకుమార్, కోట రాజు, తల్లపల్లి యాకయ్య, శివరాత్రి వెంకన్న, సరోజన, అందే సాయిదయ్య, స్వప్న వెంకన్న, ప్రేమలత ధర్మేందర్, బోడసు పద్మ సాయి,శైలజ,గణేష్ తదితరులు పాల్గొన్నారు

"సేవా సంకల్ప అభియాన్" కార్యక్రమంలో మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు : మందుల లక్ష్మి

మీడియా టుడే వలిగొండ అక్టోబర్ : 06



ప్రజాసేవే శ్వాసగా, వికసిత భారత్ లక్ష్యంగా దేశం కోసం నిరంతరం శ్రమిస్తున్న మన ప్రియతమ నేత, భారత ప్రధాని నరేంద్ర మోడీ 25 ఏళ్లుగా ప్రజాసేవలో మమేకమై ముందుకు సాగుతున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మందుల లక్ష్మీ ఆధ్వర్యంలో "సేవా సంకల్ప అభియాన్" కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు వలిగొండ మండలంలోని అంగన్వాడి కేంద్రాలు లోతుకుంట, నాతాళ్లగూడెం, లింగరాజు పల్లి, మొగిలి పాక, కేర్చిపల్లి, వెలువర్తి, బిసీ కాలనీ వలిగొండ ను సందర్శించి, అంగన్వాడి సేవలు గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లులకు అందుతున్న తీరును అడిగి తెలుసుకుని కేంద్ర ప్రభుత్వము అందిస్తున్న పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని సూచించడం జరిగింది. ఆ తర్వాత ఆమె పిల్లలకి పలకలను, బిస్కెట్లను పంపిణీ చేసారు. అంగన్వాడీ టీచర్లను ఆయాలను శాలువతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, రాస వెంకటేశం, జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు అంజమ్మ మండల ఉపాధ్యక్షులు మందుల నాగరాజు మండల ప్రధాన కార్యదర్శి గంగాధరి దయాకర్, బొడిగె ఆనంద్, శ్రీను,, ప్రభాకర్, మోటే బిచ్చయ్య, కాలే పరమేష్, నారీ లింగస్వామి, మోటే మణికంఠ, కౌడే రాములు, తదిరులు పాల్గొన్నారు.

అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లకు ఆత్మీయ సంస్కారం

మీడియా టుడే/మేధ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర అక్టోబర్ 06



నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవాసంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా చీర్యాల గ్రామం లో కీసర డివిజన్ అధ్యక్షులు కోల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం అంగన్వాడీ టీచర్లు మరియు ఆశ వర్కర్లకి ఆత్మీయ సత్కారంలి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బీజేపీ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ మరియు బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని జన్మదిన కార్యక్రమాలలో భాగంగా దేశవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అంగన్వాడీ మరియు ఆశ వర్కర్ సేవలని గుర్తించి వారికి ఆత్మీయ సత్కారం నిర్వహించమమన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, జిల్లాల తిరుమల రెడ్డి గారు, డివిజన్ ఇంచార్జి జగన్ గౌడ్ గారు,జిల్లా కార్యదర్శి బోడ శ్రీనివాస రావు గారు, మహిళా మోర్చ అధ్యక్షురాలు సంధ్యారెడ్డి, ప్రగతి, లిఖిత, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏలూరి సత్యనారాయణ,కన్వీనర్ ఉమారెడ్డి,శాలిని, డివిజన్ నాయకులు నాగరాజు , కోల మహేందర్, కోల మల్లేష్, పొట్ట ఆంజనేయులు, నవీన్ రెడ్డి, కీసర మండలంలోని అంగన్వాడీ టీచర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బనిగిండ్లపాడు పీహెచ్సీలో ఆశా డే

మీడియా టుడే ఎర్రుపాలెం:



ఎర్రుపాలెం మండలం బనిగిండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారి ప్రశాంత్, అశ్విని ఆధ్వర్యంలో ఆశాడే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రశాంత్ మాట్లాడుతూ అక్టోబర్ 1 నుంచి 31 తేదీ వరకు రొమ్ముక్యాన్సర్ అవగాహన మాసంగా నిర్వహిస్తున్నట్టు ఆయనతెలిపారు. ముఖ్యంగా 40 దాటిన మహిళలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి రొమ్ము క్యాన్సరు పరీక్షలు చేయించుకోవాలని,గడ్డలు అసాధారణరక్తస్రావం లేదా ఇతర మార్పులు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. వ్యాధి తొలి దశలో గుర్తిస్తే మెరుగైన చికిత్సల ద్వారా వ్యాధినీ నివారించవచ్చునని సూచించారు.ఈ ప్రక్రియలో భాగంగా ఆశ కార్యకర్తలు గ్రామాలలో మహిళలను చైతన్యం పరచి ఈ వ్యాధిపై అవగాహన కల్పించాలని తెలిపారు. సమావేశం అనంతరం సిబ్బంది మానవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్ వెంకట్ లాల్, సిహెచ్ ఓ కాంతమ్మ, హెడ్ నర్సింగ్ నాగ శిరోమణి, హెచ్ఈఓ భాస్కర్ రావు, సూపర్వైజర్ లంక కొండయ్య, లతాశ్రీ , లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు ఎంఎల్ఎస్పి లు , ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్స్ నస్రత్, అమృత్ మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

చేవెళ్ల డిగ్రీ కాలేజీలో షీ టీమ్స్ అవగాహన

చేవెళ్ల అక్టోబర్ 06 (మీడియా టుడే)



మహిళలు, బాలికల భద్రతతోపాటు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలపై వేధింపులు, అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీసులను ఆశ్రయించే విధానాలను వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. కాంచనలత మాట్లాడుతూ.. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, తమ హక్కులు, భద్రతా మార్గాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఎస్ఐ రాథోడ్ మహిళల భద్రత, వేధింపుల నివారణ, పోలీసుల సహాయం పొందే విధానాలను వివరించారు. హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్ అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫిర్యాదు చేసే విధానంపై అవగాహన కల్పించారు. షీ టీమ్ సభ్యురాలు గీత సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని రక్షించుకోవాలని సూచించారు. సైబర్ వేధింపులు ఎదురైతే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమాన్ని ఎ. కవిత సమన్వయం చేశారు.

గ్రామాల్లో ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.

మీడియా టుడే అచ్చంపేట (అక్టోబర్ 6):



ఎల్లనినో పరిస్థితుల దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు చేపట్టాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అధికారులను కోరారు. అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు, సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూగ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా అవసరమైన పనులను గుర్తించి, ప్రజలకు ఎక్కువగా ఉపాధి లభించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. గ్రామీణ ప్రజలకు ఆర్థికంగా అండగా నిలిచే విధంగా పనుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

సమర్థులను ప్రధాన మంత్రులను చేసిన ఘనత కాంగ్రెస్‌దే

-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , అక్టోబర్ 06 :

దేశానికి సమర్థవంతమైన నాయకులను ప్రధాన మంత్రులుగా అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం బెజ్జంకి మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ నుంచి డాక్టర్ మన్మోహన్ సింగ్ వరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాన మంత్రులంతా సమర్థవంతమైన పాలన అందించారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయీకరణ వంటి కీలక సంస్కరణలు చేపట్టి పేదల పక్షాన నిలిచారని అన్నారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో సాంకేతిక విప్లవానికి బాటలు వేశారని, పీవీ నరసింహారావు సరళీకృత ఆర్థిక విధానాలను అమలు చేసి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని చెప్పారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో విదేశీ పెట్టుబడులకు మార్గం సుగమం చేయడంతో పాటు ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటు, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఆధార్ వంటి పలు కీలక కార్యక్రమాలు రూపుదిద్దుకున్నాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు.65 మంది లబ్ధిదారులకు రూ.25.49 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయంబెజ్జంకి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 65 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, 41 మందికి కల్యాణలక్ష్మి చెక్కులతోపాటు మరో 12 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 65 మంది లబ్ధిదారులకు రూ.25.49 లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం మంజూరైనట్లు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం పేద కుటుంబాలకు కొంతమేరకు ఆసరాగా నిలుస్తుందని అన్నారు. గతంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల కోసం లబ్ధిదారులు చాలా కాలం వేచి చూడాల్సి వచ్చేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెక్కులను త్వరితగతిన మంజూరు చేసి అందిస్తున్నామని తెలిపారు. పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తోందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు.ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, బెజ్జంకి ప్యాక్స్ చైర్మన్ ఒగ్గు దామోదర్, పార్టీ జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ పులి కృష్ణ, మాజీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాతవాహనలో ఆదాయపు పన్ను రిటర్న్స్, జీఎస్టీ ఫైలింగ్‌పై రెండు రోజుల కార్యశాల

"ప్రతి పౌరుడికి ఆదాయపు పన్ను, జీఎస్టీపై అవగాహన అవసరం -- ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్"

"పన్నులపై అవగాహనతోనే దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యం- ఆచార్య కృష్ణ చైతన్య"



కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ వాణిజ్యశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అకడమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ -- 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా "ఆదాయపు పన్ను రిటర్న్స్ జీఎస్టీ ఫైలింగ్‌పై రెండు రోజుల ప్రాక్టికల్ స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్" కు అధ్యక్షత వహించిన కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి. శ్రీరంగ ప్రసాద్ మాట్లాడుతూ, తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను వాస్తవ జీవితంలో అన్వయించుకునే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ ప్రాక్టికల్ వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు వివిధ పన్నుల ద్వారా భాగస్వామి అవుతున్నారని తెలిపారు. ఆదాయపు పన్నుతో పాటు వివిధ రకాల ప్రత్యక్ష, పరోక్ష పన్నులపై ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పన్నులు చెల్లించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా దేశాభివృద్ధికి అందించే సహకారమని పేర్కొన్నారు. ముఖ్యంగా వాణిజ్యశాస్త్ర విద్యార్థులు పన్నుల వ్యవస్థ, పన్ను చట్టాలు, రిటర్నుల దాఖలు వంటి అంశాలపై ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.విశిష్ట అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, వస్తు సేవల పన్ను నిత్యజీవితంలో అంతర్భాగమైందని వివరించారు. ప్రతి కుటుంబం నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయడం ద్వారా జీఎస్టీ వ్యవస్థతో సంబంధం కలిగి ఉంటుందని తెలిపారు. మనం కొనుగోలు చేసే వస్తువుల ధరల్లో పన్నుల ప్రభావం ఉంటుందని, అందువల్ల సామాన్య ప్రజలు సైతం అవగాహన పెంపొందించుకోవాలని సూచిస్తూ పన్నులపై అవగాహనతో ఆర్థిక క్రమశిక్షణకు, బాధ్యతాయుతమైన వినియోగదారులుగా మారడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న ఉస్మానియా వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి ఆచార్య కె. కృష్ణ చైతన్య మాట్లాడుతూ, వాణిజ్యం లేని సమాజాన్ని ఊహించలేమని, మానవ జీవితంలో ప్రతి రోజూ అనేక కార్యకలాపాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వాణిజ్యంతో ముడిపడి ఉంటాయని వివరించారు. వస్తువుల కొనుగోలు, విక్రయాలు, బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులు, పెట్టుబడులు, వ్యాపార లావాదేవీలు వంటి అంశాలు వాణిజ్యశాస్త్ర ప్రాధాన్యాన్ని తెలియజేస్తాయన్నారు . ప్రస్తుత కాలంలో వాణిజ్యశాస్త్రానికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా ఆదాయపు పన్ను, జీఎస్టీ, అకౌంటింగ్, ఆడిటింగ్, టాక్స్ కన్సల్టెన్సీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాల్లో విద్యార్థులకు అనేక ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు సైద్ధాంతిక పరిజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే వృత్తిపరంగా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు.గౌరవ అతిథిగా పాల్గొన్న చార్టర్డ్ అకౌంటెంట్ సీఏ డి. నిరంజన చారి మాట్లాడుతూ, వ్యక్తులు, వ్యాపార సంస్థలు ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడంలో, జీఎస్టీ నమోదు, రిటర్నుల సమర్పణ, పన్నుల గణన, చట్టపరమైన నిబంధనల అమలులో చార్టర్డ్ అకౌంటెంట్లు కీలక పాత్ర పోషిస్తారని వివరించారు. ఆదాయపు పన్ను రిటర్న్ అంటే ఏమిటి, ఎవరు దాఖలు చేయాలి, ఆదాయ వివరాలు, పాన్ కార్డు, ఫారం-16 తదితర పత్రాల ప్రాముఖ్యత వంటి ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పించారు. వర్క్‌షాప్ కన్వీనర్, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి, ఉపకులపతి ఓఎస్డీ డాక్టర్ డి. హరికాంత్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఆదాయపు పన్ను, జీఎస్టీకి సంబంధించిన ప్రాథమిక అంశాలతో పాటు రిటర్నులను స్వయంగా దాఖలు చేసే విధానంపై ఆచరణాత్మక శిక్షణ అందించడమే ఈ రెండు రోజుల వర్క్‌షాప్ ప్రధాన లక్ష్యమని వివరించారు.ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ కో-కన్వీనర్లు డాక్టర్ కె. తిరుపతి, డాక్టర్ బి. నరేష్, డాక్టర్ బి. పరశురాములు, వాణిజ్యశాస్త్ర విభాగ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, వివిధ కళాశాలల విద్యార్థులు, విశ్వవిద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

చిలుకూరు మండల వార్డు సభ్యుల ఫోరం కమిటీ అధ్యక్షుడిగా బెల్లంకొండ సైదులు

మహిళా విభాగం అధ్యక్షురాలిగా రామినేని సీతమ్మ -వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వేమూరి కృష్ణయ్య



చిలుకూరు, అక్టోబర్ 6 మీడియా టుడే

తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా వార్డు సభ్యుల ఫోరం ఇంచార్జీ షేక్ నజీర్ పాషా సమన్వయంతో కోదాడ నియోజకవర్గ ఇంచార్జీ బట్టు చంద్రకళ ఠాకూర్ నాయక్ నేతృత్వంలో చిలుకూరు మండల వార్డు సభ్యుల ఫోరం కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.మండల అధ్యక్షుడిగా బెల్లంకొండ సైదులు,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వేమూరి కృష్ణయ్య, గౌరవ అధ్యక్షుడిగా తలారి శ్రీనివాసరావు, గౌరవ సలహాదారుగా రెమిడాల రాజు, ఉపాధ్యక్షులుగా రావులపెంట శ్రీనివాసరావు, మండవ నాగయ్య, పదిరి వీరబాబు, ఆరే రామారావు, రాము, ప్రధాన కార్యదర్శిగా షేక్ షకీర్ పాషా, కార్యదర్శులుగా రమేష్, బాలాజీ, వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీలుగా మామిడి బాలకృష్ణ, కె.గోపి, ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఉపేందర్, దొంగరి సతీష్, అధికార ప్రతినిధిగా గన్నె కోటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల యూత్ ఇంచార్జీగా అలవల భాస్కర్‌ను నియమించారు.

మహిళా విభాగం కమిటీ

మహిళా విభాగం మండల అధ్యక్షురాలిగా రామినేని సీతమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వంగూరి కంకరత్నం, ఉపాధ్యక్షులుగా పారపల్లి అరుణ, షేక్ జరీనా బేగం, బానోతు పార్వతీ, వెంకటమ్మ, కందుకూరి స్వప్నను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులుగా షేక్ ఫాతిమా గోరె సాహెబ్, బర్మావత్ స్వాతి, జాయింట్ సెక్రటరీలుగా ములకలపల్లి మాధవి బిక్షం, వంగూరి జ్యోతి, మాధవి, యడవెల్లి ఉపేంద్రను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వార్డు సభ్యుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ గనగాని రమేష్ గౌడ్, రాష్ట్ర లీగల్ సెల్ ఇంచార్జీ అందే రవికుమార్, రాష్ట్ర కోఆర్డినేటర్ పోగుల నాగార్జునరెడ్డి, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జీలు మదాసు నాగరాజు, జగదీష్ నాయుడు, వార్డు సభ్యుల ఫోరం మండల అధ్యక్షులు మిర్యాల శ్రీనుగౌడ్, సూరేపల్లి ఉప్పలయ్య, తుళ్లూరు కిషన్‌రావుతో పాటు చిలుకూరు మండలానికి చెందిన పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం రైతు వేదికలో పోషణ మాస సంబరాలు

మన అంగన్వాడి - మన బాధ్యత

అంగన్వాడి ఎక్కడ ఉంటుందో ఆరోగ్యం అక్కడ ఉంటుంది.. సిడిపిఓ కృష్ణ శ్రీ



మీడియా టుడే ఎర్రుపాలెం:

పోషకాలు ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు ఘనమని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మధిర సి డి పి ఓ కృష్ణ శ్రీ పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండల కేంద్రం రైతు వేదికలో మంగళవారం సిడిపిఓ కృష్ణ శ్రీ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ అంగన్వాడి టీచర్లు సూపర్వైజర్లు సంయుక్తంగా నిర్వహించిన 9వ పోషణ మాస సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తహసిల్దార్ సునీత ఎలిజిబెత్ ,ఎంపీడీవో ఎం.ఎస్ఎస్ శారదాదేవి హాజరై అంగన్వాడి టీచర్లు ఏర్పాటు చేసిన పుష్కలంగా లభించే అందరికీ అందుబాటులో ఉంటే ఆకుకూరలతో వివిధ రకాల పోషక విలువలతో కూడిన వంటకాలను తిను బండరాలను, పిండి వంటలను తయారుచేసిన స్టాల్ ను సందర్శించి, రుచి చూసి హర్షణ వ్యక్తం చేశారు .అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ పోషక విలువలు ఆరోగ్య సంరక్షణ విషయంలో అంగన్వాడీల పాత్ర అమోఘమని కొనియాడారు. నిండుగా మెండుగా పండగ వాతావరణ తలపించే విధంగా అంగన్వాడి స్త్రీమూర్తులు సాంప్రదాయ బద్ధమైన చీర కట్టులో చూడముచ్చటగా ఉన్నారని ఈ కార్యక్రమానికి రావటం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పసుపు, కుంకుమ,చీర సారే,గాజులు పండ్లు ఫలాలు అందించి సీమంతాలు నిర్వహించారు. ఈ క్రమంలో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం వారి చేతుల మీదుగా నిర్వహించి శుభాభినందనలు తెలియజేశారు. అంగన్వాడి ఎక్కడుంటుందో ఆరోగ్యం అక్కడ ఉంటుందని ఈ కార్యక్రమం ద్వారా తేటతెల్లమైందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు, ఆయాలు,గర్భిణీ స్త్రీలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు

తైక్వాండో పోటీల్లో గద్వాల జిల్లా క్రీడాకారుల పతకాల పంట

జాతీయ స్థాయిలో సత్తా చాటిన జోగులాంబ గద్వాల జిల్లా క్రీడాకారులు

గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (అక్టోబర్ 06)

జోగులాంబ గద్వాల జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో సత్తా చాటి పలు పతకాలను సాధించారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన గద్వాల ప్రాంతానికి చెందిన క్రీడాకారులు మధ్య ప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఈ నెల 2, 3, 4 తేదీల్లో నిర్వహించిన సబ్-జూనియర్, జూనియర్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొన్నారు.పూమ్సే, క్యోరగి విభాగాల్లో జరిగిన పోటీల్లో క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు, వెండి, కాంస్య పతకాలను సొంతం చేసుకున్నారు.పూమ్సే వ్యక్తిగత విభాగంలో సహస్ర వెండి పతకం సాధించింది. జంట విభాగంలో బన్వేష్, వేదాంశి బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. గ్రూప్ విభాగంలో అక్షయ, రిషిక, తన్వి, సుప్రీతి, అబ్దుల్ రజాక్ అద్భుత ప్రదర్శనతో బంగారు పతకాలు సాధించారు.క్యోరగి విభాగంలో భార్గవ్ కాంస్య పతకం, ఎన్. వాగ్దేవ్ రెడ్డి, టి. సమర్థ వాశిష్ట రెడ్డి కాంస్య పతకాలు సాధించారు.జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులను తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాస్టర్ కే.శ్రీహరి, జాతీయ రిఫ్రీ యల్, మల్లికార్జున్ గౌడ్, టీ, యమ్, మౌనిక. కోచ్‌లు హరి కృష్ణ, శివ కృష్ణ,తరుణ కూమార్ లు,తల్లిదండ్రులు, క్రీడాభిమానులు అభినందించారు. క్రమశిక్షణతో కూడిన సాధన, పట్టుదలతో క్రీడాకారులు జాతీయ స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో మరిన్ని పోటీల్లో పాల్గొని జిల్లా పేరును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింతగా నిలబెట్టాలని ఆకాంక్షించారు.



అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా అంగాన్ మిలాన్ కార్యక్రమం

మోదీ సేవా స్ఫూర్తితో చిన్నారులకు పండ్లు, బిస్కెట్ల పంపిణీ

- అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మహిళా గ్రూప్ సీఏలకు ఘన సన్మానం



పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి ప్రజా జీవితంలో 25 సంవత్సరాల సేవలను పురస్కరించుకుని నిర్వహిస్తున్నౠవీ సేవా సంకల్ప అభియాన్లో భాగంగా హుస్నాబాద్ రూరల్ మండలంలోని పందిళ్ల, దేవేందర్‌నగర్, పోట్లపల్లి, మడద అంగన్వాడీ క్లస్టర్ సెంటర్లలో అంగాన్ మిలాన్ కార్యక్రమాన్ని ఘనంగా??బిజెపి మండల అధ్యక్షుడు బుక్యా సంపత్ నాయక్ అధ్యక్షతన బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యురాలు లకావత్ శారదా నేతృత్వంలో చిన్నారులకు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మహిళా గ్రూప్ సీఏలను బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి లకావత్ శారద చీరలు అందజేసి, శాలువాలతో సత్కరించారుకార్యక్రమానికి అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, లక్కిరెడ్డి తిరుమల రెడ్డి, తోట స్వరూప, మాజీ ఎంపిటిసి బానాల జయలక్ష్మి, జిల్లా కార్యవర్గ సభ్యుడు వెల్దండి రాజేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి బైరి అరుణ్,ఓబీసీమోర్చా మండల అధ్యక్షుడు పుదారి కిష్టయ్య, నాయకులు నెల్లి శ్రీనివాస్, బొల్లి సుధాకర్, పెనాల శ్రీనివాస్, వెల్దండి సత్యనారాయణ, బొమ్మగాని జగన్నాథం హాజరయ్యారుఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సమాజంలోని వివిధ వర్గాలకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే లక్ష్యంతో ౠవీ సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, మహిళల సంక్షేమం కోసం అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని అందుకే వారిని సన్మానిస్తున్నామని పేర్కొన్నారు

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

త్రిపురారం
మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)



అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అలంపల్లి జానయ్యతో పాటు బుచ్చిరెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, రంగారెడ్డి, నరోత్తమ్ రెడ్డి, మారయ్య, వీరయ్య, బాలకృష్ణ, పద్మ, భాస్కర్, అశోక్, నర్సింహారెడ్డి, ధర్మనాయక్, నాగయ్య, సుధాకర్, మట్టయ్య, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీతో పొలం రోడ్ల నిర్మాణం

భైంసా అక్టోబర్ 06 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



ముధోల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా పొలం రోడ్ల పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం భైంసాలోని తన నివాసంలో ఎంపీడీవోలు, ఏపీవోలు, టీఏలు, ఈసీలతో సమీక్ష నిర్వహించారు. రైతుల సహకారంతో గ్రామసభలు నిర్వహించి రోడ్ల పనులు పూర్తి చేయాలని సూచించారు. ఇంకుడు గుంతలు, నీటి కుంటల నిర్మాణాలను కూడా వేగవంతం చేయాలని తెలిపారు. నిధులు సద్వినియోగం చేసి ప్రజలకు ఉపయోగపడేలా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నాణ్యత లేని మట్టి, ఇసుకతో నిర్మాణ పనులు?

బేస్‌మెంట్, ఫౌండేషన్ పనుల్లో ఇంజనీరింగ్ నిబంధనలు గాలికి వదిలేసిన గుత్తేదారు!

హాస్పిటల్ భవన నిర్మాణంపై స్థానికుల ఆరోపణలు.. నాణ్యతపై అధికారుల పర్యవేక్షణ ఏదీ?



ఏటూరునాగారం, అక్టోబర్ 6 (మీడియా టుడే):
ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో చేపడుతున్న హాస్పిటల్ భవన నిర్మాణ పనుల నాణ్యతపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భవనం నిర్మాణంలో ఇంజినీరింగ్ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. నిర్మాణ ప్రదేశంలో జరుగుతున్న బేస్‌మెంట్, ఫౌండేషన్ పనుల తీరును పరిశీలించిన స్థానికులు నాణ్యత విషయంలో అధికారుల పర్యవేక్షణ అవసరమని కోరుతున్నారు.నిర్మాణంలో భాగంగా బేస్‌మెంట్, ఫౌండేషన్ ప్రాంతాల్లో నాణ్యత లేని మట్టి, దుబ్బ ఇసుకను ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన, ఆమోదిత ఫిల్లింగ్ మెటీరియల్‌ను ఉపయోగించాల్సి ఉండగా, అందుబాటులో ఉన్న మట్టి, ఇసుకతోనే నింపుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిర్మాణ ప్రదేశంలో భారీగా మట్టి పేరుకుపోవడంతో పాటు కొన్ని ప్రాంతాల్లో నీరు నిలిచిన దృశ్యాలు కూడా కనిపిస్తున్నాయి.కాంపాక్షన్‌పై ప్రశ్నలుఫౌండేషన్ చుట్టూ మట్టి, ఇసుక నింపే సమయంలో ఇంజినీరింగ్ ప్రమాణాల ప్రకారం పొరల వారీగా నింపి, ప్రతి పొరను సక్రమంగా కాంపాక్షన్ చేయాల్సి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. అయితే ఆ ప్రక్రియ పూర్తిస్థాయిలో జరుగుతోందా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఎట్టి, ఇసుకను సరైన విధంగా కాంపాక్షన్ చేయకుండా నిర్మాణ పనులు కొనసాగిస్తే భవిష్యత్తులో నేల సెటిల్‌మెంట్, గోడలకు పగుళ్లు తదితర సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే దీనిపై తుది నిర్ధారణకు సంబంధిత సాంకేతిక నిపుణుల తనిఖీ, నాణ్యత పరీక్షలు అవసరమని వారు పేర్కొంటున్నారు.ఆర్‌సీసీ పనులపైనా అనుమానాలుఅదేవిధంగా ఆర్‌సీసీ పనుల్లో ఉపయోగిస్తున్న స్టీల్ రాడ్ల అమరిక, కాంక్రీట్ మిశ్రమ నిష్పత్తి, కాంపాక్షన్, రీన్ఫోర్స్‌మెంట్, కాంక్రీట్ కవర్ తదితర అంశాలను నిబంధనల ప్రకారం పాటిస్తున్నారా లేదా అనే విషయంపై కూడా స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.నిర్మాణంలో కీలకమైన ప్రతి దశలో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షించి, అవసరమైన నాణ్యత పరీక్షలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, అధికారుల పర్యవేక్షణకు సంబంధించి స్పష్టత లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.క్యూరింగ్‌లోనూ నిర్లక్ష్యమేనా?కాంక్రీట్ పనులు పూర్తయిన అనంతరం నిర్మాణ బలం కోసం అత్యంత కీలకమైన వాటర్ క్యూరింగ్ ప్రక్రియపైనా నిర్లక్ష్యం జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫౌండేషన్, బేస్‌మెంట్, ఆర్‌సీసీ పనులతో పాటు ఫిల్లింగ్, కాంపాక్షన్, క్యూరింగ్ వంటి ప్రతి దశను ఇంజినీరింగ్ అధికారుల సూచనలు, పర్యవేక్షణలో నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.నాణ్యతపై అధికారుల తనిఖీ చేయాలిలలప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ప్రభుత్వ హాస్పిటల్ భవనం నిర్మాణం కావడంతో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. నిర్మాణానికి ఉపయోగిస్తున్న మట్టి, ఇసుక, కాంక్రీట్, స్టీల్ తదితర మెటీరియల్ నాణ్యతను సంబంధిత అధికారులు సాంకేతికంగా పరిశీలించాలని కోరుతున్నారు.నిర్మాణ పనులపై ఉన్నతాధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించి, నిబంధనల ప్రకారం పనులు జరుగుతున్నాయా? మెటీరియల్ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉందా? కాంపాక్షన్, క్యూరింగ్ తదితర ప్రక్రియలు సక్రమంగా జరుగుతున్నాయా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాధనంతో నిర్మిస్తున్న హాస్పిటల్ భవనం కావడంతో భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఇప్పుడే నాణ్యతను నిర్ధారించాలని వారు కోరుతున్నారు.

కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ గుప్తాను

తొలగించే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుంది

సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శిలు ఎస్ఎండి ఫయాజ్, వి పర్వతాలు.



మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 6): కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం బిజెపి చేతుల్లో కీలుబొమ్మగా మారిన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ గుప్తాను తక్షణమే ఆ పదవి నుంచి తొలగించి అతని అరెస్టు చేసే విచారణ చేపించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా మంగళవారం సిపిఐ, సిపిఎం, పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ముట్టడి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం జిల్లా సీనియర్ కార్యవర్గ సభ్యులు ఆర్ శీను అధ్యక్షత వహించగా ఈ ఆందోళనకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వి. పర్వతాలు మాట్లాడుతూదేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్యక సంస్థలైన ఎన్నికల కమిషన్ సిబిఐ ఈడి సుప్రీంకోర్టు మీడియా లాంటి వ్యవస్థలన్నీ నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బస్సు పట్టాయని సంస్థల్లోకి చొరబడి మతోన్మాదాన్ని వారికి అనుకూలమైన విధానాన్ని అమలు చేసుకునే రకంగా అవలంబిస్తున్న తీరును వారు తీవ్రంగా ఖండించారు. ఎంతో ఉన్నతంగా ఉండాల్సిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ గుప్త బిజెపి నరేంద్ర మోడీకి ఏజెంట్ల వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు బిజెపికి మేలు చేసే రకంగా ఢిల్లీ పశ్చిమబెంగాల్ బీహార్ రాష్ట్రాల్లో అలాగే దేశవ్యాప్తంగా జ్ఞానేశ్వర్ కుమార్ చేసినటువంటి తతంగంతో బిజెపి గెలిచిందని ఆ రాష్ట్రాల ఎన్నికలు రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు అక్రమంగా దేశ పౌరుల 13 కోట్ల తొలగించిన ఓట్లను తిరిగి వెంటనే చేర్చాలని వివాదాలకు కారణమైన ఫామ్ సిక్స్ ను సవరించి ఎన్నికల కమిషన్ ని నియమించే నిబంధనలో కూడా మార్పులు తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు ఢిల్లీ నగరం అలాగే బాంబే పూణే ఇలా దేశంలోని అనేక నగరాలలో ఈ దేశంలోని జంజీ యువత విద్యార్థులు పెద్ద ఎత్తున వీధిలోకి వచ్చి ఈ అంశంపై తమ నెత్తురు ధారబోసి పోరాడుతూ ఉంటే కేంద్రంలోని రాక్షస ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా నేరపూరిత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు తీవ్రంగా విమర్శించారు. ఢిల్లీలో జరుగుతున్న ఆందోళన కవర్ చేయడానికి వెళ్ళిన మహిళా జర్నలిస్టుల పట్ల, విద్యార్థినుల పట్ల, ఢిల్లీ పోలీసుల అవలంబిస్తున్న తీరును వారు తీవ్రంగా ఖండించారు. జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుంచి తొలగించి అరెస్టు చేసి విచారణ చేపట్టే వరకు ఈ ప్రజా ఉద్యమం ఆగదని ఫయాజ్,పర్వతాలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, సిపిఎం జిల్లా నాయకురాలు గీత, సిపిఐ జిల్లా నాయకులు మారేడు శివశంకర్, తుమ్మల బీజ్జా, శ్రీనివాసులు, శివుడు, బండి లక్ష్మీపతి, కృష్ణాజి, టి కిరణ్ కుమార్, వి. రవీందర్, పి. పరశురాం, ఖుదబొద్దీన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు టి.మల్లేష్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రేమ్ కుమార్,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మధు గౌడ్, శివ, కృష్ణ,ఎండి యూసుఫ్,కొత్త రామస్వామి, ప్రజానాట్యమండలి నాయకులు పర్వతాలు, రామకృష్ణ, రాధాకృష్ణ, రామయ్య, ఆంజనేయులు, తారా సింగ్, సైదులు, అశోక్, భీమ్రాజ్, శివరాం, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులందరికీ ఇళ్లు ఇవ్వాలి

- ప్రభుత్వం వెంటనే స్పందించాలి

- పట్టాలున్నా ఫలితం శూన్యం, ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల బతుకులు మారలేదు.

- మహబూబ్ నగర్ అర్బన్ తహశీల్దార్ కార్యాలయం ముందు టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా.

- ఈ నెల 10న పాలమూరు టు ప్రజా భవన్ పాదయాత్ర.

మహబూబ్ నగర్, అక్టోబర్ 6 (మీడియా టుడే ప్రతినిధి): మహబూబ్ నగర్ పట్టణంలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టులకు ఇళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ప్రభుత్వం, జిల్లా అధికారులు జర్నలిస్టులకు ఇళ్లు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్ అన్నారు.మంగళవారం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అర్బన్ తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఇళ్ల కోసం అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నా పాలక యంత్రాంగం గానీ, జిల్లా అధికారులు గానీ పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్లు ఇవ్వాలంటే 360 డిగ్రీల పేరుతో సర్వేలు చేయించి అనర్హులుగా ప్రకటించే విధానాన్ని విడనాడాలని కోరారు.అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్లు ఇవ్వకపోగా కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఇళ్లు నిర్మించి పట్టాలు ఇచ్చినా కూడా తాళాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.గతంలో టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చేసిన రిలే దీక్షల సందర్భంగా 66 హామీలతో దీక్షలను విరమించడం జరిగిందని, కానీ ఆ హామీలు నేటి వరకు అమలు కాలేదని తెలిపారు. కొంతమంది జర్నలిస్టులు సొంత గూడు లేకపోవడంతో అనారోగ్యాల బారిన పడి చనిపోయారని, చాలా మంది కిరాయిలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో పట్టాలు ఇచ్చిన జర్నలిస్టులకు వెంటనే తాళాలు ఇవ్వాలని, ప్రభుత్వాలు మారినా జర్నలిస్టుల బతుకులు మారలేదని అన్నారు. ఇళ్ల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి జర్నలిస్టులకు అండగా నిలవాలని, లేనియెడల ఈ నెల 10వ తారీఖున పాలమూరు నుండి ప్రజా భవన్ వరకు జర్నలిస్టుల పాదయాత్ర ప్రారంభిస్తామని హెచ్చరించారు.

జిల్లాలో ప్రతి జర్నలిస్టుకు ఇళ్లు ఇవ్వాలి.

- గోపాల్ మహారాజ్.

జిల్లాలో మండల, తాలూకా కేంద్రాల్లో వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి మొలకపల్లి గోపాల్ మహారాజ్ డిమాండ్ చేశారు. మీడియా రంగంలో యువత ముందుకు వచ్చి ప్రజా సేవ కోసం పని చేస్తున్నారని, యూట్యూబ్ ఛానళ్లలో పనిచేసే వారికి కూడా ఇళ్లు ఇవ్వాలని కోరారు.

-చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.

చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఐఎఫ్డబ్ల్యూజే. జాతీయ కమిటీ సభ్యులు పసుపుల శ్రీనివాస్ కోరారు. ఇళ్లు లేని కొంతమంది జర్నలిస్టులు చనిపోయారని,



జిల్లా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మెట్టు కాడి ప్రభాకర్ మాట్లాడుతూ తక్షణమే ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం మహబూబ్ నగర్ అర్బన్ తహశీల్దార్ ఘని నాయక్ కు బండి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులకు ఇళ్లు ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రభుత్వ, అధికారుల నిర్లక్ష్యం నశించాలని నినాదాలు చేసి జర్నలిస్టు ఐక్యతను చాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండి నరసింహులు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి లింగగల్ల నరసింహులు, ఈఫిల్ జాతీయ కమిటీ సభ్యులు మోయాజ్, జిల్లా కమిటీ నాయకులు రామకృష్ణ, మేకల శ్రీనివాస్, చందు, జర్నలిస్టులు శ్రీనివాస్ గౌడ్, జి. శ్రీనివాస్, వెంకట్, అఫ్రోజ్, సమీర్, జక్కా గోపాల్, నిరంజన్, బాలరాజ్, రాఘవేందర్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

27 లక్షల మందికి ఏకకాలంలో అల్పాహారం.. ప్రపంచంలో ఎక్కడా లేదు

తెలంగాణలోనే తొలిసారి.. విద్యార్థుల పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి

బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదు.. మళ్లీ వచ్చేది ఎందుకో చెప్పాలి

సంక్షేమం ఉచితం కాదు.. రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి పెట్టుబడి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



కోదాడ, అక్టోబర్ 06 (మీడియా టుడే)-:
రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ వేడివేడి అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో మరెక్కడా లేదని, తెలంగాణలోనే ఈ వినూత్న పథకాన్ని అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం ఉచితం కాదని, అది రాష్ట్ర భవిష్యత్తు మానవ వనరులపై చేస్తున్న పెట్టుబడని పేర్కొన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో రాష్ట్ర ఉత్పత్తికి పెద్ద ఎత్తున తోడ్పడతారని, తద్వారా జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తారని చెప్పారు.సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని మునగాల గ్రామంలో పాఠశాలల విద్యార్థుల కోసం రూ.9.6 కోట్లతో నిర్మించనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడారు. 1,020 పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ఒకే కిచెన్ నుంచి పరిశు భ్రమైన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేడివేడి అల్పాహారం అందించేందుకు మునగాలలో ఈ గ్రీన్‌ఫీల్డ్ కిచెన్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు వారానికి ఆరు రోజులపాటు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందిస్తున్నామని చెప్పారు. ఇంటి వద్ద వంద మందికి వంట చేయడం కూడా కష్టమైన పరిస్థితుల్లో 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది తెలంగాణ ప్రభుత్వ మానవీయ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తని అన్నారు. ఎదిగే వయసులో పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం అందిస్తేనే వారు ఆరోగ్యవంతమైన మానవ వనరుగా ఎదుగుతారని చెప్పారు. అందుకే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు చిన్ననాటి నుంచే నాణ్యమైన ఆహారం అందిస్తూ, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని వివరించారు.

సంక్షేమం ఉచితం కాదు.. పెట్టుబడే

?ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా చూడొద్దని భట్టి విక్రమార్క అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులపై చేస్తున్న ఖర్చు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తిరిగి ప్రయోజనం చేకూర్చే పెట్టుబడిగా అభివర్ణించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండటం, పిల్లలు చదువుకోవడం, మహిళలు ఆర్థికంగా ఎదగడం, రైతులకు పెట్టుబడి సాయం అందడం ద్వారా రాష్ట్ర ఉత్పాదకత పెరుగుతుందని చెప్పారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, వడ్డీలేని రుణాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి కార్యక్రమాలన్నింటి అంతిమ లక్ష్యం పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగడమేనని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగితే ఆర్థిక కార్యకలాపాలు పెరిగి రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు.

బీఆర్ఎస్‌కు గతమే.. భవిష్యత్తు లేదు

?బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని చేస్తున్న ప్రకటనలపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో స్పందించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇప్పుడు మళ్లీ వస్తామని చెబుతున్నారని, అసలు ఏం చేయడానికి వస్తున్నారో ప్రజలకు చెప్పాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను ఆపడానికి వస్తారా? సన్నబియ్యం పంపిణీ నిలిపివేయడానికి వస్తారా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆపడానికి వస్తారా? మహిళల వడ్డీలేని రుణాలు నిలిపివేయడానికి వస్తారా? పేద విద్యార్థులకు అందుతున్న ఆర్థిక సాయాన్ని ఆపడానికి వస్తారా? అని భట్టి ప్రశ్నించారు. ప్రజలు అమాయకులు కాదని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదని వ్యాఖ్యానించారు.

నవంబర్ 19న ఇందిరమ్మ కుటుంబ బీమా

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి భద్రత కల్పించే లక్ష్యంతో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని తీసుకురానున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. కుటుంబ యజమానికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భద్రత కల్పించేలా ఈ పథకాన్ని రూపొందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పుట్టిన ప్రతి కుటుంబం తమ కుటుంబానికి భద్రత ఉందనే ధైర్యంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. దేశంలోనే ప్రత్యేకమైన పథకంగా ఇందిరమ్మ కుటుంబ బీమాను అమలు చేయనున్నట్లు తెలిపారు.

రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్

?ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాలకు చెందిన విద్యార్థులంతా ఒకే పాఠశాలలో ఒకే కుటుంబంలా చదువుకునేలా ఈ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంగ్లిష్ మీడియం విద్యతో పాటు క్రీడలు, స్టేడియం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు.

ప్రజలే మా కుటుంబం

కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంత ప్రజలే తమ కుటుంబమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెబుతున్నారని, ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే నాయకులు లభించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని భట్టి అన్నారు. ప్రజాప్రతినిధులు అధికారాన్ని ప్రదర్శించడానికి కాకుండా ప్రజలు అప్పగించిన బాధ్యతను నెరవేర్చడానికి పనిచేయాలని, ఆ కోవాలోనే ఉత్తం దంపతులు ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని అభివర్ణించారు. మునగాల హెలిప్యాడ్ నుంచి సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ శంకుస్థాపన ప్రాంతం వరకు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు సుమారు 500 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు.

అప్పారావు కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ,ఆర్థిక సాయం

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)

ఏదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్డు 28వ వార్డుకు చెందిన కోసూరి అప్పారావు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పరామర్శించారు. కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థిక సాయం అందించడంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు. కష్టకాలంలో కుటుంబానికి



అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్, నూకల రామ్మోహన్ రెడ్డి, కొట్టం శిరిషా రంజిత్ రెడ్డి, ప్రదుమ్న చారి, మిర్యాల నరుణ్ తేజ్, రెబ్బగొండ్ల గోపీ, అక్కినేపల్లి దేవయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

కోస్గిలో తీవ్ర ఉద్రిక్తత.. కోర్టు స్టే ఉన్నా కూల్చివేతలు చేపట్టారంటూ స్థానికుల ఆగ్రహం

మీడియా టుడే అక్టోబర్ 06



ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని కోస్గి మున్సిపాలిటీలో ఇటీవల చేపట్టిన ఆక్రమణల తొలగింపు, కూల్చివేతల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పట్టణంలో రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా అధికారులు, స్థానిక నేతలు జరిపిన ఈ కూల్చివేతలపై బాధితులు, స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.పట్టణంలోని శివాజీ చౌక్ సమీపంలో ఉన్న పలు వాణిజ్య సముదాయాలను (షాపులను) జెసిబి యంత్రాలతో కూల్చివేశారు. అయితే, సదరు నిర్మాణాలపై కోర్టు నుంచి ముందస్తుగా స్టే ఆర్డర్ ఉన్నప్పటికీ, వాటిని లెక్కచేయకుండా అక్రమంగా కూల్చివేతలు చేపట్టారని బాధితులు ఆరోపిస్తున్నారు.మున్సిపల్ అధికారులు అధికారికంగా నోటీసులు ఇవ్వకుండా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంపై స్థానికులు, వ్యాపారస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై నిరసనలకు దిగారు. దీంతో కోస్గి పట్టణంలో కాసేపు తోపులాట, ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.రోడ్డు విస్తరణ పేరుతో ముందస్తు నోటీసులు ఇవ్వకుండా పేదల పొట్ట కొడుతున్నారని, కోర్టు ఆదేశాలను సైతం గౌరవించకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని, నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నారు

జ్ఞానేష్ కుమార్ ను అరెస్టు చేసి విచారించాలి

ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి డిమాండ్ -ఢిల్లీలో సేవ్ డెమోక్రసీ ఆందోళనలో

మీడియా టుడే ఖమ్మం (అర్బన్)



ఖమ్మం: ఓటు చోరీకి సహకరించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్టు చేసి విచారించాలనే డిమాండ్ తో సేవ్ డెమోక్రసీ పేరుతో ఢిల్లీలో మంగళవారం ఈసీ కార్యాలయానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ఖర్గే, ప్రియాంకతో పాటు విపక్ష ఎంపీలు ర్యాలీ నిర్వహించగా.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. మకరద్వార్ నుంచి నిర్వాచన్ సదన్ వరకు ర్యాలీలో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా కోరుతూ ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు.ఇండియా కూటమి ఎంపీల ర్యాలీని పోలీసులు అడ్డుకోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అక్రమాలు జరిగాయని, ఫారమ్-6, ఫారమ్-7 దరఖాస్తుల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని ఆరోపిస్తూ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఓట్లు దొంగలించిన సీఈసీ, ప్రధానమంత్రి దిగిపోవాల్సిందేనని డిమాండ్ చేశారు.

అర్హులైన దివ్యాంగులందరికీ సదరం పత్రాలు అందించాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ కలెక్టరేట్:)మీడియా టుడే) అక్టోబర్ 06, 2026



అర్హులైన దివ్యాంగులందరికీ సదరం ధ్రువీకరణ పత్రాలు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సదరం ధ్రువీకరణ పత్రాల జారీపై సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇప్పటివరకు నిర్వహించిన శిబిరాలు, జారీ చేసిన సదరం సర్టిఫికెట్లు, పెండింగ్ సంఖ్య, తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు సదరం శిబిరాలు నిర్వహించి, అర్హులకు పారదర్శకంగా సదరం పత్రాలు అందజేయాలన్నారు. దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను నిర్వహించాలన్నారు. సదరం శిబిరం వద్ద అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. వెయిటింగ్ లిస్టులో ఉన్న దివ్యాంగులకు శిబిరాల నిర్వహణ తేదీ, సమయం వివరాలు ముందుగానే అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోబ్ వే కొరకు ఖిల్లా రామాలయ పరిశీలన

పర్వతమాల పథకం అమలుకు అడుగులు

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ ప్రతిపాదనతో కదిలిన యంత్రాంగం...

నిజామాబాదు అక్టోబర్ 06 (మీడియా టుడే ప్రతినిధి):



రాష్ట్రంలోనే చారిత్రక కట్టడమైన ఇందూరు ఖిల్లా రామాలయ అభివృద్ధి కి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అనేకసార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, గజేంద్ర సింగ్ షెకావత్ ను కలిసి ఖిల్లా రామాలయ అభివృద్ధికి పర్వతమాల పథకాన్ని అమలు చేయాలని కోరారు. ప్రధానంగా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 180 కోట్లతో రోబోవే తో పాటు అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి అందజేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొదటి అడుగు వేశాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు మంగళవారం ఖిల్లా రామాలయాన్ని పరిశీలించారుదేశంలోనే ప్రముఖ రోబ్ వే కంపెనీ అయిన సీఆర్ఎస్ ప్రతినిధులు ఆలయ పరిసరాలను పూర్తిగా పరిశీలించారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన డీపీఆర్ ను సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు. మోనో కేబుల్, బై కేబుల్, జిగ్ జాగ్, ట్రై కేబుల్ ఉంటాయని, ఇక్కడి పరిసరాలకు అనుగుణంగా డీపీఆర్ సిద్ధం చేస్తామన్నారు. ఆర్అండ్ బీ డీఈ మోహన్, రోబ్ వే కంపెనీ ప్రతినిధి తన్మయ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

ముదుగంటి శ్రీ రాజ్ వర్ధన్ రెడ్డి జన్మదినోత్సవం

సందర్భంగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పెన్నులు స్వీట్ పంపిణీ కార్యక్రమానికి హాజరైన బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా,



కోహెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిరంజీవి ముదుగంటి శ్రీ రాజ్ వర్ధన్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా చిన్నారి బాల బాలికలకు నోటు పుస్తకాలు పిన్నులు స్వీటు లు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ చేతుల మీదుగా చిన్నారి విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశ్రీ రాజ్ వర్ధన్ రెడ్డి రానున్న రోజుల్లో ఉన్నతమైన శిఖరాలు ఎదగాలని ఆయన ఆకాంకించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమండ్ల రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులు సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జూకంటి శ్రీకాంత్ సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ మండల కోఆర్డినేటర్ జాప మల్లారెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ ఆసుపత్రిలో డెంగ్యూ, మలేరియా జ్వరాల భయాందోళనలు!

జ్వరాలతో ఆసుపత్రికి క్యూ కడుతున్న ప్రజలు.. పారిశుద్ధ్యంపై ఆందోళన

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్



ఏటూరునాగారం, అక్టోబర్ 6 (మీడియా టుడే):
ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి జ్వరాలతో వచ్చే రోగుల సంఖ్య పెరుగుతుండటంతో ప్రజల్లో డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలపై భయాందోళనలు నెలకొంటున్నాయి. వర్షాకాలం ప్రభావంతో పలు ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడం, దోమల సంఖ్య పెరగడంతో జ్వరాల వ్యాప్తిపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఏటూరునాగారం మండలంలోని పలు గ్రామాల నుంచి జ్వరం, ఒళ్లు నొప్పులు, నీరసం తదితర లక్షణాలతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సాధారణ జ్వరాలతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులపై ప్రజల్లో భయం నెలకొంది. అయితే ప్రతి జ్వరం డెంగ్యూ లేదా మలేరియా అని నిర్ధారించలేమని, అవసరమైన పరీక్షలు నిర్వహించిన తర్వాతే వ్యాధిని నిర్ధారించాల్సి ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారుారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి అవసరంమండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. డ్రైనేజీలలో మురుగునీరు నిలవకుండా చూడడంతో పాటు, ఖాళీ ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.దోమల బెడద పెరగకుండా గ్రామాల్లో ఫాగింగ్, దోమల మందు పిచికారీ, నిల్వ నీటి తొలగింపు వంటి చర్యలను విస్తృతంగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.ముందస్తు పరీక్షలు నిర్వహించాలిెంగ్యూ, మలేరియా అనుమానిత లక్షణాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన పరీక్షలు అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు. జ్వరంతో బాధపడుతున్న వారిని నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని, అవసరమైన రక్త పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.మండలంలోని పరిస్థితిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, దోమల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేసి, నిల్వ నీటిని తొలగించి, అవసరమైన చోట ఫాగింగ్ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రజల్లో అవగాహన కల్పించాలిడెంగ్యూ, మలేరియా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరూ స్వయంగా మందులు వాడకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు.ఏటూరునాగారం మండలంలో జ్వరాలపై ప్రజల్లో నెలకొన్న భయాందోళనలను దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన పరీక్షలు, మందులు అందుబాటులో ఉంచడంతో పాటు దోమల నియంత్రణ చర్యలను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం మార్కెట్ కమిటీ

గిడ్డంగిని పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్

అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఆదేశం



నిజామాబాదు అక్టోబర్ 06 (మీడియా టుడే ప్రతినిధి):
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారంను అందించేందుకు ప్రభుత్వ భాగస్వామ్యంతో హరే కృష్ణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ కోసం నవీపేట మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ గిడ్డంగిని మంగళవారం సాయంత్రం ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులతో కలిసి పరిశీలించారు. సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటుకు గిడ్డంగి భవనం అన్ని విధాలుగా అనుకూలంగా ఉందని క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నిర్ధారించారు. సుమారు 70వేల మంది విద్యార్థిని విద్యార్థులకు దీని ద్వారా అల్పాహారం అందించడం జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఉదయం ఆకలితో తరగతి గదులకు రాకుండా.. వారికి నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఇందులో భాగంగానే తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు.విద్యార్థులకు ఉదయమే పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఏకాగ్రత, జ్ఞానాత్మక సామర్థ్యం, తరగతి గది భాగస్వామ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థుల హాజరు, సమయపాలన, విద్యా పనితీరు మెరుగుపడేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా రోజుకు 70 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల బాలబాలికలకు ఈ బ్రేక్‌ఫాస్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఇడ్లీ, దోశ, పూరీ, బోండా, సాంబార్ తయారు చేసే మిషన్లు ఏర్పాటు చేయనున్నారని, ఇక్కడి నుండే ఆయా ప్రభుత్వ బడులు, కళాశాలలకు అల్పాహారం సరఫరా అవుతుందని వివరించారు. పాత్రలు శుభ్రం చేసే మిషన్లు, పాల కేంద్రం, ఆహార పదార్థాల టెస్టింగ్ ల్యాబ్, కూరగాయలు కట్ చేసే మిషన్లు, కూరగాయలు కడిగే మిషన్లు, చట్నీ పౌడర్ తయారీ యంత్రాలను వినియోగిస్తూ పరిశుభ్రమైన నాణ్యతతో కూడిన అల్పాహారం అందిస్తారని అన్నారు. వేల సంఖ్యలో విద్యార్థులకు ఒకే విధమైన నాణ్యతతో, పరిశుభ్రమైన అల్పాహారం అందించడమే కేంద్రీకృత వంటశాలల ఉద్దేశమని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సెంట్రలైజ్డ్ కిచెన్ కోసం అవసరమైన విద్యుత్, నీటి వసతి, రోడ్డు సౌకర్యం వంటి అన్ని సదుపాయాలను సత్వరమే సమకూర్చాలని ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ప్రయోజనాలతో ముడిపడి ఉన్న అంశం అయినందున అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఆర్డీఓ సాయన్న, ట్రాన్స్కో ఎస్.ఈ రాజేశ్వర్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఈ.ఈ రాకేష్, మాజీ ఎమ్మెల్సీ ఆర్కల నర్సారెడ్డి, రాష్ట్ర గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు శేఖర్ గౌడ్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, తహసీల్దార్ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

2027లోగా గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి

త్వరలోనే నీళ్లు అందిస్తాం.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు

గ్రామ సమస్యల పరిష్కారమే 'పల్లె పల్లెకు పొన్నం అన్న' లక్ష్యం

రూ.26 లక్షలతో సీసీ రోడ్లు, పాఠశాల కాంపౌండ్ వాల్ పనులకు శంకుస్థాపన

పిట్టల క్రాంతి కుమార్ మీడియా టుడే సిద్దిపేట జిల్లా కోహెడ మండలం.

శ్రీరాములపల్లి: హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'పల్లె పల్లెకు పొన్నం అన్న--పల్లె పల్లెలో ప్రజాపాలన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శ్రీరాములపల్లి గ్రామాన్ని సందర్శించిన మంత్రి.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలోని 173 గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు సక్రమంగా అందుతున్నాయా లేదా పరిశీలించడంతో పాటు, స్థానికంగా ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

గౌరవెల్లి ప్రాజెక్టుకు ప్రాధాన్యం

గౌరవెల్లి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేసి త్వరలోనే నీటిని అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రాజెక్టు ద్వారా 714 ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అర్హులకు సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల వంటి ప్రభుత్వ పథకాలను అందిస్తామని చెప్పారు. గ్రామం అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, భూమి ఉన్న ప్రతి రైతు ఫార్మ్ పాండ్ నిర్మించుకోవాలని సూచించారు. ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలని రైతులకు, అధికారులకు సూచించారు.

ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలు గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవాలని మంత్రి సూచించారు. షుగర్, బీపీ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు గ్రామంలోని ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు.గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పాలు, గుడ్లు, పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పుట్టిన పిల్లలకు ఆరు సంవత్సరాల వరకు గుడ్లు, బాలామృతం వంటి పౌష్టికాహారం అందేలా చూడాలని తెలిపారు. పాఠశాల విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తూ, అవసరమైతే అదనపు ఉపాధ్యాయుడిని నియమించాలని సూచించారు.

గ్రామ సమస్యల పరిష్కారానికి హామీ

గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సోలార్ విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న వీ.ఓ. భవనం నిర్మాణానికి రూ.5 లక్షలు నిధులు మంజూరు చేశారు. వాటర్ ప్లాంట్ బోర్‌వెల్, గ్రామపంచాయతీ భవనం తదితర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



ఈ సందర్భంగా జాగిని సరోజన, మహంకాళి రేణుకలకు కళ్యాణలక్ష్మి చెక్కులను మంత్రి అందజేశారు. అనంతరం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.26 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకే గ్రామాల పర్యటన చేపడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

తిమ్మాపూర్‌లో వ్యక్తి అదృశ్యం

భైంసా అక్టోబర్ 06 మీడియా టుడే జిల్లా ప్రతినిధి



రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదుతిమ్మాపూర్ గ్రామానికి చెందిన షేక్ అజీమ్ (48) సెప్టెంబర్ 28న మధ్యాహ్నం 1 గంట సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి ఇప్పటివరకు తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ లభించకపోవడంతో సోమవారం భైంసా రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) అక్టోబర్ 06, 2026



ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియలు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వ్యవసాయ సంబంధిత అంశాలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండలాల వారిగా పూర్తి చేయాల్సిన ఫార్మర్ రిజిస్ట్రీ, డిజిటల్ క్రాప్ సర్వే, ఇప్పటి వరకు పూర్తయిన ప్రక్రియ, ఇంకనూ పూర్తి చేయాల్సిన ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏకకాలంలోనే డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియలను పూర్తి చేయాలని సూచించారు. వాలంటీర్లు అందరూ డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేసేలా అధికారులు పర్యవేక్షణ ఉంచాలని పేర్కొన్నారు. పంటల కోతల సమయానికి మునుపే డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ మొత్తాన్ని పూర్తిచేయాలని ఆదేశించారు. రాబోయే రబీ పంట కాలంలో రైతులు పంట మార్పిడి విధానాలు విస్తృతంగా పాటించేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి రైతుతో మాట్లాడి పంట మార్పిడి విధానాల ఆవశ్యకతను వివరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, మండల వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భార్య ఆత్మహత్య కేసులో భర్తకు ఐదేళ్ల కఠిన జైలుశిక్ష

నేరస్తుని కి శిక్ష పడే విధంగా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని అభినందించిన పోలీసు కమిషనర్

నిజామాబాదు అక్టోబర్ 06 (మీడియా టుడే ప్రతినిధి):



భార్య ఆత్మహత్య చెసుకోవడానికి కారకుడైన భర్తకు ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విదిస్తూ నిజామాబాద్ సెషన్స్ జడ్జి జీవిఎన్ భారత లక్ష్మీ మంగళవారం తీర్పు చెప్పినట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపిన వివరాలు ఇందల్వాయి మండలం చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన వేముల సాయిలు డిచ్ పల్లి గ్రామ వాస్తవ్యురాలు మనోజ కు 2016 వ సంవత్సరంలో వివాహం జరిగింది. పెళ్ళిలో ఎలాంటి నగదు వరకట్నం లేకుండా పెళ్లి నిర్వహించుకున్నారు. కొన్నాళ్ళకు నగదు వరకట్నం కావాలని సాయిలు భార్య మనోజ ను మానసిక , శరీరక చిత్రహింసలకు గురి చేసేవాడు. "భార్యను ఉద్దేశించి నువ్వు చనిపోతే నేను మరొక పెళ్లి చేసుకుంటే నగదు కట్నం డబ్బులు వస్తాయని బాధలకు , హింసకు గురి చేసేవాడు. భర్త పెట్టె చిత్రహింసలు భరించలేని ఆమె చంద్రాయన్ పల్లి గ్రామ శివారులోని పెద్ద పోషవ్వ గుడి దగ్గర వేప చెట్టుకు 2024 అక్టోబర్ , 13 న ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. డిచ్ పల్లి సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ కోర్టులో దాఖలు చేసిన చార్జీషీట్ అదారంగా సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసిన సెషన్స్ జడ్జి భారత లక్ష్మీ , ధ్రువీకరించుకున్న పత్రాలు , వస్తుగత సాక్ష్యాలు మార్క్ చేసిన అనంతరం ముద్దాయి వేముల సాయిలుపై నేర నిరూపణ అయినట్లు నిర్ధారిస్తు తీర్పు వెలువరించారు. భారతీయ న్యాయ సంహిత లోని సెక్షన్ 85 వరకట్న వేధింపులకు గాను మూడు సంవత్సరాల జైలుశిక్షతో పాటు వేయి రూపాయల జరిమానా విధించారు. ఆత్మహత్య చేసుకోవడానికి కారకుడైనందున సెక్షన్ 108 ప్రకారం ఐదు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష వేయి రూపాయల జరిమానా విదిస్తూ సెషన్స్ జడ్జి భారత లక్ష్మీ తీర్పు చెప్పారు.శిక్ష పడడంలో ప్రముఖ పాత్ర పోషించిన బ్రీఫింగ్గ్ ఆఫీసర్ బి. సుమలత , ఎస్.ఐ ఇందల్వాయి , కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ బి. మనోజ్ ఎస్ఐ , ఇందల్వాయి , పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి. రాజేశ్వర్ రెడ్డి , కోర్టు లైజన్ ఆఫీసర్ టీ , గోవింద్ ఎస్ఐ . సి.ఎం.ఎస్ , కోర్టు సి.డి.ఓ లను నిజామాబాదు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, ప్రశంసిస్తూ అభినందించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మార్కుక్ అక్టోబర్ 06మీడియా టూ డే



మర్కుక్ మండలం ఇప్పలగూడెం గ్రామానికి చెందిన కత్తెరపాక రాజు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న కోడూరు కర్ణాకర్ రెడ్డి, కొల్కూరి అంజిరెడ్డి పులికంటి భాస్కర్ రెడ్డి లు కత్తెరపాక రాజు కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి అండగా నిలిచారు. కుటుంబానికి ఆర్థిక సహాయంగా నగదు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపద సమయంలో బాధిత కుటుంబానికి తమ వంతు సహాయం అందించడం మానవతా బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. కత్రిపాక రాజు కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని వారి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.

అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకుని పోలీసు స్టేషన్ కి తరలించిన పోలీసులు

ఆలేరు ఆర్సీ, అక్టోబరు6/మీడియా టుడే:



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజు రాత్రి సుమారు 23:00 గంటలకు, నమ్మదగిన సమాచారం మేరకు కామునిగూడెం వాగు నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను గుర్తించి పట్టుకుని, ఆత్మకూరు (ఎం)పోలీస్ స్టేషన్‌కు తరలించాము. వాటిలో ఒక ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ నంబర్ టూ 30 ఖ 1941, దీనిని గుడేపురి నాగరాజు నడుపుతున్నాడు. మరొక ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ నంబర్-ూూ 22-ూజీ 7168, దీనిని బద్దుల మహేష్ నడుపుతున్నాడు. ఈ రెండు ట్రాక్టర్లు కామునిగూడెం గ్రామానికి చెందిన మాధ కిరణ్ యాజమాన్యంలో ఉన్నట్లు గుర్తించబడింది. దీనిపైన కేసు నమోదు చేయనైనది అని స్థానిక ఎస్సై లక్ష్మినారాయణ పత్రికలకు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన శానిటేషన్ వర్కర్‌కు ఎమ్మెల్యే పరామర్శ

- రెండు కాళ్లు విరిగి చికిత్స పొందుతున్న నరసింహకు రూ.10 వేల ఆర్థిక సాయం

మీడియా టుడే,నాచారం, అక్టోబర్ 06



: విధుల్లో భాగంగా హబ్సిగూడలో రోడ్డు శుభ్రం చేస్తుండగా వాహనం ఢీకొనడంతో శానిటేషన్ వర్కర్ నాగారం నరసింహ తీవ్రంగా గాయపడ్డారు. రెండు కాళ్లు విరగడంతో సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆసుపత్రికి వెళ్లి నరసింహను పరామర్శించారు. వైద్య సేవలపై ఆరా తీసి, కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. మెరుగైన వైద్యం అందించాలని ఈఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, నాగారం బాబు, ఎస్ఎఫ్ఏ ఏకస్వామి తదితరులు పాల్గొన్నారు.

జపాన్ సైకిల్ యాత్రకు త్రిలోక్

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘన సత్కారం

మీడియా టుడే, కాప్రా, అక్టోబర్ 06:



జపాన్‌లో అక్టోబర్ 9 నుంచి 20 వరకు జరిగే 2026 సీ2సీ4సీ ఆసియా పసిఫిక్ రైడ్‌లో భారత్ తరఫున పాల్గొననున్న కాప్రా--ఈసీఐఎల్ యువ అథ్లెట్ త్రిలోక్ కొత్తపల్లిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా సత్కరించి అభినందించారు. ఆరు దేశాలకు చెందిన 58 మంది రైడర్లు పాల్గొనే ఈ యాత్రలో సుమారు 1,800 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తూ క్యాన్సర్ అవగాహన, పరిశోధనకు మద్దతు అందించనున్నారు. త్రిలోక్ వ్యక్తిగతంగా రూ.లక్ష నిధులు సమీకరించగా, భారత రైడర్ల బృందం సుమారు రూ.12 లక్షలు సమీకరించింది. ఈ నిధులను టాటా మెమోరియల్ హాస్పిటల్‌లో క్యాన్సర్ పరిశోధన, రోగుల సంరక్షణకు వినియోగించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొత్త రామారావు, జి.అంజయ్య, నీలం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లలిత వైద్యానికి మరో రూ.2 లక్షల సాయం

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చొరవతో అదనపు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ

మీడియా టుడే,ఉప్పల్, అక్టోబర్ 06:



జనగామ జిల్లా పెద్దపహాడ్ గ్రామానికి చెందిన రామగిరి లలిత చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి అదనంగా రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరైంది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ నెల 3న చేసిన విజ్ఞప్తి మేరకు ఈ ఆర్థిక సహాయం మంజూరైనట్లు తెలిపారు.

ఇప్పటికే సెప్టెంబర్ 21న మంజూరైన ఎల్ఓసీకి అదనంగా ఈ మొత్తాన్ని మంజూరు చేశారు. పంజాగుట్టలోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో లలిత చికిత్సకు ఈ నిధులు వినియోగించుకునేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో సాక్షి రిపోర్టర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ ఆగ్రహం.. మేడ్చల్‌లో భారీ నిరసన

అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడాలి: వజ్రేష్ యాదవ్

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్.. కలెక్టరేట్ ఎదుట దిష్టిబొమ్మ దహనం

మీడియా టుడే, మేడ్చల్ జిల్లా ప్రతినిధి (పన్నాల వివేకానంద రెడ్డి)అక్టోబర్ 6:



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. అర్హులైన ఓటర్ల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని పేర్కొంటూ, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఏఐసీసీ, ఇండియా కూటమి పిలుపు మేరకు, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిసి మంగళవారం నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఓటు హక్కుతో చెలగాటం ఆడితే ఊరుకోం ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ,.. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాథమిక పునాది అని అన్నారు. ఎస్ఐఆర్ పేరుతో ఒక్క అర్హుడి ఓటు హక్కును తొలగించినా కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించడం, అనర్హుల పేర్లను చేర్చడం వంటి చర్యలకు తావులేకుండా ఎన్నికల సంఘం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం, సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ,.. ఎస్ఐఆర్ ప్రక్రియపై తమ అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ఓటర్ల హక్కుల పరిరక్షణకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో చోటుచేసుకున్నట్లు ఆరోపిస్తున్న అవకతవకలను ప్రజల ముందుకు తీసుకువచ్చి, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని వజ్రేష్ యాదవ్ తెలిపారు. అవసరమైతే ఇండియా కూటమి ఆధ్వర్యంలో మరింత పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని అన్నారు. నిరసనలో సీపీఐ (మాస్ లైన్) నాయకుడు సదానందం, టీజేఎస్ నాయకుడు లక్ష్మారెడ్డి, సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు రవికుమార్, మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి రామకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు, వివిధ నియోజకవర్గాల డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, యూత్ కాంగ్రెస్, ఓబీసీ, మైనారిటీ, ఎస్సీ సెల్, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లాలో రూ.200 కోట్లతో అంతర్జాతీయ స్థాయి రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం

పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యే లక్ష్యం -డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచేందుకు ప్రజలు సిద్ధం



గరిడేపల్లి:అక్టోబర్ 6: మీడియా టుడే:

పేదలకు మెరుగైన సంక్షేమ పథకాలు అందిస్తున్న తమ ప్రభుత్వానికి అండగా ఉండేందుకు ప్రజలు పూర్తిగా సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలో రూ.200 కోట్ల భారీ వ్యయంతో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మిస్తున్న సమీకృత (ఇంటిగ్రేటెడ్) రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు.?ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత అధిక నిధులు, వనరులతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆశించామని, అయితే గత పాలకులు రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని విమర్శించారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పగిస్తే గత ప్రభుత్వం కనీసం పేదలకు సన్నబియ్యం కూడా అందించలేకపోయిందని ఎత్తిచూపారు. నేడు ప్రస్తుత ప్రజా ప్రభుత్వం కోటి ఆరు లక్షలకు పైగా పేద ప్రజలకు సన్నబియ్యం అందిస్తోందని, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్‌ను అందజేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం మునగాల మండలంలో అత్యాధునిక వంటశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ?ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఇంటర్నేషనల్ పాఠశాల: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. తాము కూర్చున్న ప్రదేశంలో చరిత్ర సృష్టించేలా అత్యున్నత ప్రమాణాలతో ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆధునిక సదుపాయాలతో, పూర్తిగా ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన ఉంటుందన్నారు. పేద విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని కొనియాడుతూ.. ఉమ్మడి, ప్రత్యేక ఆంధ్రప్రదేశ్‌లో తనను గెలిపించిన ప్రజలే తనకు దేవుళ్లని భావోద్వేగంతో పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహకారంతో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని తెలిపారు.?ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్, తహశీల్దార్ స్రవంతి, హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతికి సంప్రదాయాలకు తెలంగాణ బతుకమ్మ ప్రతీక

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు- అక్టోబర్ 10 నుండి 18 వరకు తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుక

తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతిరూపం బతుకమ్మ - బతుకమ్మలో ప్రకృతి పరిమళం, తెలంగాణ సంస్కృతి వైభవం

గజ్వేల్ అక్టోబర్ 06 మీడియా టూ డే

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ఈ ఏడాది అక్టోబర్ 10 నుంచి 18వ తేదీ వరకు తొమ్మిది రోజులపాటు వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతి ఆరాధనకు, మహిళల ఐక్యతకు, తెలంగాణ సంస్కృతి గొప్పతనానికి ప్రతీక అని అన్నారు. పూలను అందంగా పేర్చి బతుకమ్మను తయారు చేసి భక్తిశ్రద్ధలతో పూజించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న గొప్ప సంప్రదాయమన్నారు. బతుకమ్మ కేవలం పూల పండుగ మాత్రమే కాదని, ప్రకృతిని గౌరవించడం, సంప్రదాయాలను కాపాడుకోవడం, మహిళల ఐక్యతను చాటడం వంటి గొప్ప సందేశాన్ని అందించే సాంస్కృతిక వేడుక అని రామకోటి రామరాజు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో బతుకమ్మ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తొమ్మిది రోజుల విశిష్టత:అక్టోబర్ 10న ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై, 11న అటుకుల బతుకమ్మ, 12న ముద్దపప్పు బతుకమ్మ, 13న నానబియ్యం బతుకమ్మ, 14న అట్ల బతుకమ్మ, 15న అలిగిన బతుకమ్మ, 16న వేపకాయల బతుకమ్మ, 17న వెన్నముద్దల బతుకమ్మ, చివరగా అక్టోబర్ 18న సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. అక్టోబర్ 10 – ఎంగిలిపూల బతుకమ్మ: మహాలయ అమావాస్య రోజు బతుకమ్మ పండుగ ప్రారంభమవుతుంది. ఈరోజు తక్కువ పూలతో బతుకమ్మను చేస్తారు. నైవేద్యంగా నువ్వులు, నూకలు, బియ్యం సమర్పిస్తారు. అక్టోబర్ 11 – అటుకుల బతుకమ్మ: రెండో రోజు. కొత్త బియ్యంతో చేసిన అటుకులను బెల్లంతో కలిపి నైవేద్యంగా పెడతారు. అక్టోబర్ 12 – ముద్దపప్పు బతుకమ్మ:మూడో రోజు పెసరపప్పు, బెల్లం, పాలతో చేసిన ముద్దపప్పును నైవేద్యంగా సమర్పిస్తారు. అక్టోబర్ 13 – నానబియ్యం బతుకమ్మ: నాలుగో రోజు. బియ్యాన్ని నానబెట్టి బెల్లం, పాలతో కలిపి నైవేద్యంగా పెడతారు. అక్టోబర్ 14 –



అట్ల బతుకమ్మ:ఐదో రోజు. బియ్యం పిండితో అట్లను చేసి అమ్మవారికి నైవేద్యంగా పెడతారు. అక్టోబర్ 15 – అలిగిన బతుకమ్మ:ఆరో రోజు అమ్మవారు అలిగినట్లు భావించి ఈరోజు బతుకమ్మను చేయరు. అక్టోబర్ 16 – వేపకాయల బతుకమ్మ: ఏడో రోజు బియ్యం పిండిని వేపకాయల ఆకారంలో చేసి, నూనెలో వేయించి నైవేద్యంగా సమర్పిస్తారు. అక్టోబర్ 17 – వెన్నముద్దల బతుకమ్మ ఎనిమిదో రోజు. నువ్వులు, బెల్లం, వెన్నతో చేసిన ముద్దలను నైవేద్యంగా పెడతారు. అక్టోబర్ 18 – సద్దుల బతుకమ్మ: చివరి రోజు అత్యంత ముఖ్యమైన పండుగ. ఈరోజు అతి పెద్ద బతుకమ్మను తయారు చేస్తారు. ఐదు రకాల సద్దులు, పిండివంటలు నైవేద్యంగా సమర్పించి, సాయంత్రం చెరువులలో బతుకమ్మను నిమజ్జనం చేస్తారు.

ఖర్జూర సాగులో మరో ఘనత: అకాలంలో పుష్పించిన చెట్లు

మెదక్ జిల్లా రామాయంపేటలో రైతు అన్నే సత్యనారాయణ ప్రయోగం విజయం

4-5 నెలల్లో చేతికి రానున్న తాజా ఆర్గానిక్ ఖర్జూరాలు

మీడియా టుడే న్యూస్ సైదాపూర్ ప్రతినిధి . వైష్ణవ్ అక్టోబర్ 6 రామాయంపేట (మెదక్):

రాష్ట్రంలో ఖర్జూర సాగు కొత్త పుంతలు తొక్కుతోంది. మెదక్ జిల్లా రామాయంపేట ప్రాంతంలో 'భారత్ డేట్స్' పేరిట ఖర్జూర తోటను సాగు చేస్తున్న ప్రముఖ రైతు అన్నే సత్యనారాయణ మరో అరుదైన విజయాన్ని సాధించారు. ఆయన తోటలోని ఖర్జూర చెట్లు సాధారణ సీజన్‌కు భిన్నంగా, అనూహ్య సమయంలో పుష్పించడం ప్రారంభించాయి. ఈ సందర్భంగా రైతు సత్యనారాయణ మాట్లాడుతూ.. భారతీయ నేలపై ఖర్జూర సాగును విజయవంతం చేసేందుకు తాము చేస్తున్న కృషికి ఈ అకాల పుష్పించే ప్రక్రియ ఒక గొప్ప నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. సరైన సాగు పద్ధతులు, ప్రకృతి అనుకూలత, నిరంతర శ్రమ వల్లే ఇదిసాధ్యమైందన్నారు. పూర్తిగా ఆర్గానిక్ పద్ధతుల్లో, భారతదేశంలోనే అత్యుత్తమ నాణ్యత కలిగిన తాజా ఆర్గానిక్ ఖర్జూరాలను వినియోగదారులకు



అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రస్తుతం వచ్చిన పుష్పాల ద్వారా మరో 4 నుంచి 5 నెలల్లో తాజా ఖర్జూరం పంట కోతకు రానుందని వెల్లడించారు. రైతు శ్రమకు ప్రకృతి తోడైతే వ్యవసాయంలో అద్భుత విజయాలు సాధించవచ్చని సత్యనారాయణ పేర్కొన్నారు. ఖర్జూర సాగుపై ఆసక్తి ఉన్న రైతులు, ఇతర సమాచారం కోసం తమను సంప్రదించవచ్చని కోరారు.

విద్యారంగంలో శాశ్వత మార్పులకు భారీ పెట్టుబడులు

పిల్లల పౌష్టికాహారం, నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం: భట్టి, ఉత్తమ్

60 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించేలా మునగాలలో మెగా కిచెన్

ఉత్తమ్, పద్మావతి విజ్ఞప్తితో సింగరేణి నుంచి రూ.9.60 కోట్ల సహకారం

వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే గడ్డిపల్లి పాఠశాల పూర్తి చేయాలని ఆదేశం

హైదరాబాద్ / సూర్యాపేట, అక్టోబర్ 06. మీడియా టుడే :

విద్యారంగంలో శాశ్వత మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం భారీ పెట్టుబడులు పెడుతోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాల పిల్లలకు పౌష్టికాహారం, నాణ్యమైన విద్య, ఆధునిక వసతులు అందించేందుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువు, భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా మునగాలలో అత్యాధునిక సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు మంగళవారం భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం గడ్డిపల్లిలో రూ.200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను పరిశీలించి పురోగతిని సమీక్షించారు. రోజూ 60 వేల మందికి పౌష్టిక అల్పాహారం మునగాల కమ్యూనిటీ కిచెన్ ద్వారా సూర్యాపేట జిల్లాలోని 1,029 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ పౌష్టిక అల్పాహారం అందించనున్నారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఈ వంటశాలలో ఆహార తయారీ, ప్యాకింగ్, రవాణా, విద్యాసంస్థలకు పంపిణీ వరకు సమగ్ర వ్యవస్థను రూపొందిస్తున్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి చేసిన విజ్ఞప్తుల మేరకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఈ ప్రాజెక్టుకు రూ.9.60 కోట్ల ఆర్థిక సహకారం అందిస్తోంది. శంకుస్థాపన కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం అందించడం వారి ఆరోగ్యం, చదువు, భవిష్యత్తుపై పెట్టుబడి పెట్టడమేనని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలను కేవలం ఉచితాలుగా చూడొద్దని సూచించారు. కుటుంబాలను బలోపేతం చేసి, ప్రజలు రాష్ట్రాభివృద్ధిలో మరింత సమర్థంగా భాగస్వాములయ్యేందుకు ఇవి తోడ్పడతాయని వివరించారు. విద్యతోపాటు పౌష్టికాహారం అవసరరిల్లల ఎదుగుదలకు తరగతి గదిలో అందించే విద్యతోపాటు పౌష్టికాహారం కూడా అవసరమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. చిన్న వయసు నుంచే సరిపడా ఆరోగ్యకరమైన ఆహారం అందితే వారి అభ్యసనానికి తోడ్పడుతుందని చెప్పారు. మునగాల కిచెన్ ద్వారా ప్రారంభంలో దాదాపు 60 వేల మందికి అల్పాహారం అందిస్తామని, భవిష్యత్తులో లబ్ధిదారుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అల్పాహారంతోపాటు పాలు, రాగిజావ అందిస్తామని చెప్పారు. ఆహార నాణ్యత, పౌష్టిక విలువలు, పరిశుభ్రత, సురక్షిత నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని ఉత్తమ్ తెలిపారు. అవసరాలను బట్టి ఎంపిక చేసిన జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజనం అందించేలా కూడా కార్యక్రమాన్ని విస్తరించే అవకాశం ఉందని అధికారులు వివరించారు. విద్యార్థుల సంక్షేమం, హాజరు, అభ్యసన ఫలితాలు, విద్యావకాశాలను మెరుగుపరిచే ప్రభుత్వ ప్రయత్నాలకు ఈ కార్యక్రమం తోడ్పడుతుందని ఉత్తమ్ అన్నారు. ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, జిల్లా అధికారులు, అమలు భాగస్వాములతో సమన్వయం చేసుకుంటూ కిచెన్ నిర్మాణం, నిర్వహణను తాను స్వయంగా పర్యవేక్షిస్తానని చెప్పారు. పాఠశాల పనులకు వారాల వారీ ప్రణాళికగడ్డిపల్లి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. అనుకున్న ప్రకారం ప్రవేశాలు ప్రారంభించేందుకు వీలుగా అధికారులు, నిర్మాణ సంస్థ వారాల వారీగా సమగ్ర పనుల ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. నిర్మాణంలో జాప్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. నిర్ణయించిన కాలపట్టికకు అనుగుణంగా పనుల పురోగతిని జిల్లా యంత్రాంగం నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆధునిక తరగతి గదులు, వసతి గృహాలు, క్రీడా సదుపాయాలు, ఇతర విద్యార్థి వసతులన్నీ ఒకే ఉండేలా గడ్డిపల్లి పాఠశాలను ఆదర్శ విద్యాలయంగా తీర్చిదిద్దుతున్నామని భట్టి తెలిపారు. గ్రామీణ తెలంగాణ భవిష్యత్తుపై పెట్టుబడిగా ఈ పాఠశాలను అభివర్ణించారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ప్రముఖ పాఠశాలలతో సమానమైన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు .గ్రామీణ, గురుకుల విద్యాసంస్థల్లో దీర్ఘకాలంగా కొనసాగుతున్న మౌలిక వసతుల కొరతను ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా పరిష్కరిస్తున్నామని ఉత్తమ్ తెలిపారు. అనేక విద్యాసంస్థలు అద్దె భవనాల్లో లేదా సరిపడని భవనాల్లో నడుస్తూ తరగతి గదులు, వసతి, పారిశుద్ధ్య సదుపాయాల కొరతను ఎదుర్కొన్నాయని చెప్పారు. గ్రామీణ పిల్లలకు కూడా ఇతర ప్రాంతాల్లో లభించే నాణ్యమైన విద్య, సదుపాయాలు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 105 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలుయంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 105 పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రూ.200 కోట్లతో చేపట్టిన గడ్డిపల్లి పాఠశాల ఈ కార్యక్రమంలో భాగమని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీతోపాటు ఇతర వర్గాల విద్యార్థులు కలసి చదువుకునేలా నాణ్యమైన విద్య, వసతి, క్రీడా సదుపా యాలు, సమగ్ర విద్యార్థి సహాయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నామని వివరించారు. గడ్డిపల్లి ప్రాజెక్టును మంజూరు చేయడంతోపాటు మారుమూల ప్రాంతానికి స్వయంగా వచ్చి పనులను సమీక్షించిన భట్టి విక్రమార్కకు ఉత్తమ్ కృతజ్ఞతలు తెలిపారు. నిర్మాణ సంస్థకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూస్తున్న ఆర్థిక శాఖకు ధన్యవాదాలు చెప్పారు. భూమి, అనుమతులు, పాఠశాలకు చేరుకునే రహదారి ఏర్పాట్లలో సహకరించిన సూర్యాపేట జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. పాఠశాల, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం అవసరమని పేర్కొన్నారు. హుజూర్‌నగర్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతాంగడ్డిపల్లి పాఠశాలతో హుజూర్‌నగర్ ని ం, పరిసర గ్రామీణ ప్రాంతాల పిల్లలకు ఇంటికి చేరువలోనే నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని ఉత్తమ్ తెలిపారు. హుజూర్‌నగర్‌ను తెలంగాణలోని అగ్రగామి నియోజకవర్గాల్లో ఒకటిగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తానని తెలిపారు. మునగాల కమ్యూనిటీ కిచెన్, గడ్డిపల్లి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా గ్రామీణ సూర్యాపేటలోని పిల్లల జీవన ప్రమాణాలు, పౌష్టికాహారం, విద్యావకాశాలను మెరుగుపరచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రులు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఎన్. పద్మావతిరెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కొండపోచమ్మ సన్నిధిలో కూరగాయల మార్కెట్.. 10న ప్రారంభోత్సవం

జగదేవ్‌పూర్, అక్టోబర్ 6 (మీడియా టుడే):

జగదేవ్‌పూర్ మండలం తీగుల్ నర్సాపూర్ గ్రామంలోని కొండపోచమ్మ దేవస్థానం వద్ద ఈ నెల 10న శనివారం వెజిటేబుల్ కూరగాయల మార్కెట్ ప్రారంభం కానుంది. ప్రతి శనివారం



సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మార్కెట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు, కూరగాయల వ్యాపారస్తులకు మార్కెట్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలు, వ్యాపారస్తులు ఈ మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఉపసర్పంచ్ కంచర్ల స్వామి కోరారు. ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

పుష్కరాల పనుల పర్యవేక్షణ



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 6:

రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామాన్ని ఎంపీడీవో చిరంజీవి మంగళవారం సందర్శించారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని నది వద్ద చేపట్టాల్సిన పనులు, అవసరమైన మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని పలు వీధులను సందర్శించి స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో అవసరమైన చోట డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత శాఖల అధికారులకు నివేదిస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూమేష్, మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ, ఇళ్ల కమిటీ సభ్యుడు కోడిపెల్లి ఆంజనేయులు, వార్డు సభ్యుడు రాజేశం, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుడు రాగుల సత్యం, పీడీసీ చైర్మన్ కొంతం రవీందర్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

పోషకాహారంతో మెరుగైన ఆరోగ్యం



రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 6:

పోషక విలువలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, ప్రోటీన్లు లభిస్తాయని మున్సిపల్ వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి అన్నారు. రాయికల్ మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డు అంగన్వాడి కేంద్రంలో వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో పోషణ మాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ, బాలింతలకు పోషణ మాసం వేడుకల గురించి అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు ఆరోగ్యం మెరుగుపడుతుందని ముఖ్యంగా పిల్లలు, గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు పోషకాహారం తీసుకోవాలని... వైద్యులు సూచించిన ప్రకారం ఐరన్, పోలిక్ యాసిడ్ మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అనంతరం పిల్లలకి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడి టీచర్లు ఎలిగేటి రజిత, సుమలత, వనిత, రాధిక, సింధూరి, పుష్పలత, తల్లులు, పిల్లలు, ఆయాలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ఎన్నికల జోష్



సిరిసిల్ల : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో గుర్తింపు సంఘం ఎన్నికల జోష్ మొదలైంది. పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో డిపోల వద్ద కార్మిక సంఘాలు ప్రచారం చేస్తున్నాయి. గత బీఆర్ఎస్ హయాంలో ఆర్టీసీలో గుర్తింపు సంఘాలను రద్దు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సుదీర్ఘకాలం తర్వాత ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణ చేపట్టడంతో కార్మికుల్లో ఉత్సాహం మొదలైంది. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు యూనియన్లు, వ్యూహ, ప్రతి వ్యూహాలపై దృష్టిపెట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డిపోలు ఉండగా 425 మంది ఓటు హక్కు కలిగిన కార్మికులు ఉన్నారు. ఇందులో సిరిసిల్లలో 207 మంది, వేములవాడలో 218 మంది ఉన్నారు. కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోవడానికి పారదర్శకంగా ఎన్నికల నిర్వహించేలా ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు రెండు డిపోల వద్ద మూడు కూటమిలుగా ఏర్పడిన యూనియన్లు ప్రచారం చేస్తుండడంతో సందడిగా మారింది.

సుదీర్ఘకాలం తర్వాత ఎన్నికలు

ఆర్టీసీలో రాష్ట్రవ్యాప్తంగా చివరిసారిగా 2016లో కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు జరిగాయి. గత ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ యూనియన్లను రద్దు చేయడంతో కార్మిక సంఘాల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. కార్మికులకు అండగా ఉండే యూనియన్ల గొంతు మూగబోయింది. గతంలో విధి నిర్వహణలో ఉద్యోగులు, కార్మికులకు ఇబ్బంది ఎదురైతే సంఘాల నేతలు అండగా ఉండేవారు. తమ సమస్యల పరిష్కారం, హక్కుల కోసం పోరాటాలు చేసేవారు. గత ప్రభుత్వ హయాంలో సంఘాల రద్దు కావడంతో కార్మికులు నిరుత్సాహపడ్డారు. ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ ప్రకటించడంతో కార్మిక సంఘాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 9న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల్లో ఆర్టీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. 9 తేదీన ఉదయం 5 గంటల నుంచి, సాయంత్రం 6 గంటల వరకు బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహిస్తారు. 14,15వ తేదీల్లో పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం కల్పించారు. 17వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు. సిరిసిల్ల, వేములవాడ డిపోలో పరిధిలోని ఓటర్లు ఆయా సంఘాలకు సంబంధించిన రాష్ట్ర గుర్తింపు కోసం ఒక ఓటు, జిల్లా గుర్తింపు కోసం మరో ఓటును కలిపి రెండు ఓట్లను ప్రతి ఓటరు వేయాల్సి ఉంటుంది. కార్మికులకు ఓటు హక్కు అర్హతగా సెప్టెంబర్ 1,2026 వరకు ప్రామాణికంగా నిర్ణయించారు. ఆ తేదీ నాటికి కనీసం 8 నెలల నిరంతర సర్వీస్ పూర్తిచేసి రెగ్యులర్, క్యాజువల్, కాంట్రాక్ట్, కన్సాలిడేటెడ్ పే, కార్మికులందరికీ ఓటు హక్కు కల్పించారు. అనారోగ్యంతో సెలవుల్లో ఉన్నవారు, సస్పెన్షన్, ఫుట్ ఆఫ్ డ్యూటీలో ఉన్న కార్మికులకు కూడా ఓటు హక్కు కల్పించారు. క్లాస్-2 సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లు, కండక్టర్లు, ప్రైవేట్ ఈవీ బస్ డ్రైవర్లు, ప్రైవేట్ టీవీ డ్రైవర్లు, రిటైర్డ్ సిబ్బందికి ఓటు హక్కు కల్పించలేదు. బస్సులపై, ఆర్టీసీ అస్తులపై ఎన్నికల బ్యానర్లు కట్టడంపై పూర్తిగా నిషేధం విధించింది. డిపోలో ప్రాంగణంలో యూనియన్ల సమావేశాలు నిర్వహించకూడదు. పోస్టల్ బ్యాలెట్ ముగిసే వరకు ఉద్యోగుల బదిలీలను తాత్కాలికంగా నిలిపివేసింది.

ఆసక్తికరంగా పోరు

ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. రాష్ట్రంలో 12 కార్మిక సంఘాలు ఆర్టీసీ ఎన్నికల బరిలో సత్తా చాటుకునే ప్రయత్నం చేస్తున్నాయి. తెలంగాణ మజ్దూర్ యూనియన్(ఏ) బలపరిచిన తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (టీడబ్ల్యూయూ), స్టాఫ్ వర్కర్స్ యూనియన్ (ఎస్‌దబ్ల్యూయూ), స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ ఒక కూటమిగా పోటీ చేస్తుండగా, ఎంప్లాయిస్ యూనియన్ (ఈయూ), తెలంగాణ మజ్దూర్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్(ఎన్ఎంయూ) ఒక కూటమిగా బరిలోకి దాగాయి. అలాగే తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ పోటీలో నిలిచింది. ఇందులో ప్రధానంగా రెండు కూటమిల మధ్య ముమ్మరంగా పోరు సాగుతోంది.

సర్ ప్రక్రియను నిలిపివేయాలి

గణేశ్‌నగర్, అక్టోబరు 6

: సర్ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో కరీంనగర్‌లో ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా మంగళవారం నిర్వహించారు. మోదీ, అమిత్‌షా, జ్ఞానేష్‌కుమార్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఎన్నికల సంఘం స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. సీఈసీ జ్ఞానేష్‌కుమార్‌ను తక్షణమే తొలగించి, ఆయనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ సీఈసీని తొలగించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ జ్ఞానేష్‌కుమార్‌ను తొలగించే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్లపై కఠిన నిఘా

- నిబంధనల ఉల్లంఘనలపై తక్షణ చర్యలు తీసుకోవాలి: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

- 24 గంటల వైద్య సేవలపై ప్రత్యేక తనిఖీలు.. తప్పుడు ప్రకటనలకు తావులేదు



మీడియా టుడే,మేడ్చల్ జిల్లా ప్రతినిధి,
(పన్నాల వివేకానంద రెడ్డి)అక్టోబర్ 6:

జిల్లాలోని క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్లలో ప్రజారోగ్య రక్షణే ధ్యేయంగా నిబంధనలు కచ్చితంగా అమలు కావాలని, ఉల్లంఘనలకు పాల్పడే సంస్థలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం నిర్వహించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ల రిజిస్ట్రేషన్లు, రెన్యూవల్స్, ఫైర్ సేఫ్టీ ఎన్ఓసీలు, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై ఈ సందర్భంగా సమీక్ష జరిపారు. తనిఖీల్లో సేకరించిన ఆధారాలు, పరిశీలించిన అంశాలు, అధికారుల వివరాలతో నివేదికలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన చోట రాత్రి వేళల్లోనూ తనిఖీలు నిర్వహించాలని, 24 గంటల వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొంటున్న సంస్థల్లో వాస్తవంగా సేవలు అందుబాటులో ఉన్నాయా లేదా పరిశీలించాలని సూచించారు.మందుల విక్రయం, ప్రిస్క్రిప్షన్‌పై నిఘా: క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్లలో మందుల విక్రయం, ప్రిస్క్రిప్షన్ నిబంధనలు, ఔషధ నియంత్రణ చట్టాల అమలును తనిఖీ చేయాలని, సంబంధిత రికార్డులను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ వివరాలు, అందిస్తున్న వైద్య సేవలు, తప్పనిసరి డిస్‌ప్లే బోర్డులను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలను తప్పుదోవ పట్టించే తప్పుడు ప్రకటనలు, హామీలు, ప్రచారాలను అనుమతించబోమని స్పష్టం చేశారు. వివిధ శాఖలు, ముఖ్యంగా పోలీస్ శాఖ నుంచి వచ్చిన ఫిర్యాదులపై సమీక్షించి, నిబంధనల ఉల్లంఘనలు తేలితే చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో 112ను వినియోగించుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, పర్యావరణహిత విధానాల అమలుపైనా చర్చించారు.అన్ని చట్టాలు, నిబంధనలు, ప్రభుత్వ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయడంతో పాటు సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, చేపట్టిన చర్యలపై యాక్షన్ టేకెన్ రిపోర్ట్స్ (ఏటీఆర్) సిద్ధం చేసి తదుపరి సమావేశంలో సమర్పించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్, ఏసీపీలు ఎస్. చక్రపాణి, శ్రీకృష్ణ ప్రసాద్, ఐఎంఏ ప్రతినిధి వెంకటేశ్వరరావు, డిప్యూటీ డెమో వసంతకుమారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నాన్న మమ్మల్ని వదిలి వెళ్ళిపోయావా.. ఏడ్చుకుంటూ అంటున్న నలుగురు కూతుర్లు

శవంతో రాస్తారోకో.. కుటుంబానికి దిక్కెవరు? - కేఎల్ఐ కాల్వలో బోరు మోటారు మరమ్మతు చేస్తుండగా విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

రూ.50 లక్షల పరిహారం కోసం డిమాండ్.. రూ.15 లక్షలు ఇచ్చేందుకు అంగీకారం

-అనాథలు అయినా మృతుడి భార్య,నలుగురు కూతుర్లు





మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 06

ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడంతో ఓ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం రాచాలపల్లి గ్రామంలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.తిమ్మనపల్లి గ్రామానికి చెందిన శ్యామ్ ముదిరాజ్ కేఎల్ఐ కాల్వలోని బోరు మోటారు మరమ్మతు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు.భార్య,నలుగురు కుమార్తెల కన్నీరుమున్నీరుశ్యామ్ ముదిరాజ్‌కు భార్య,నలుగురు కుమార్తెలు ఉన్నారు.కుటుంబ పోషణ కోసం వ్యవసాయం చేసేవాడని,అవసరమైన సమయంలో పొరుగువారి పొలాలను గుత్తకు తీసుకుని సాగు చేసేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు.ఇంటి పెద్దను అకస్మాత్తుగా కోల్పోవడంతో భార్య, నలుగురు కుమార్తెలు దిక్కుతోచని స్థితిలో కన్నీరుమున్నీరుగా విలపించారు.శ్యామ్ మృతి చెందడంతో తిమ్మనపల్లి గ్రామంలో విషాదఛాయలుఅల్ముకున్నాయిఆసుపత్రిలో విషాద ఛాయలుమృతదేహాన్ని ఆసుపత్రికి తరలించడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. భర్తను కోల్పోయిన భార్య,తండ్రి మృతితో తల్లడిల్లుతున్న నలుగురు కుమార్తెలను చూసి ఆసుపత్రికి వచ్చిన పలువురు కంటతడి పెట్టారు. కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు, గ్రామస్థులు డిమాండ్ చేశారు.మృతదేహంతో రాస్తారోకోకుటుంబానికి రూ.50 లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ కుటుంబ సభ్యులు,బంధువులు మృతదేహంతో చౌరస్తాలో రాస్తారోకో నిర్వహి ంచారు .దీంతో కొద్దిసేపు రహదారిపై రాకపోకలకు ం ఏర్పడింది. ఎలాంటిఅవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.రూ.15 లక్షల పరిహారానికి అంగీకారంచర్చల అనంతరం మృతుడి రూ.15 లక్షల పరిహారం అందించేందుకు అంగీకారం కుదిరింది.ఇందులో రూ.7.50 లక్షలను పది రోజుల్లో,మరో రూ.7.50 లక్షలను మూడు నెలల తర్వాత అందజేస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామ సర్పంచితెలిపారు.ఇచ్చిన హామీ మేరకు పరిహారంఅందించి కుటుంబానికి అండగా నిలవాలని బంధువులు కోరారు.

కొరుట్ల ఆర్టీఏ కార్యాలయంలో ఏసీబీ తనిఖీలు

డ్రైవింగ్ టెస్ట్‌లో కానిస్టేబుల్ అక్రమంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తింపు -ఏజెంట్ల ద్వారా ప్రజల నుంచి అదనపు వసూళ్లపై ఏసీబీ దృష్టి



ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

కొరుట్ల, అక్టోబర్ 6 (శుభోదయం భారత్):

జగిత్యాల జిల్లా కొరుట్లలోని రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో కరీంనగర్ రేంజ్ ఏసీబీ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కార్యాలయ రికార్డులు, ఆర్థిక లావాదేవీలు, చలాన్లు, పెండింగ్ దరఖాస్తులు, కార్యాలయ నిర్వహణ తీరును పరిశీలించారు.తనిఖీల సందర్భంగా ఎన్. గిరీష్ కుమార్ అనే ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్, ఎంవీఐ గైర్హాజరీలో డ్రైవింగ్ టెస్టులు నిర్వహించడం, వాహనాల రిజిస్ట్రేషన్ తనిఖీలు చేస్తున్నట్లు ఏసీబీ గుర్తించింది.అధికారిక పనులు చేయించేందుకు ఏజెంట్ల ద్వారా ప్రజల నుంచి అదనపు మొత్తాలను వసూలు చేస్తున్నట్లు కూడా ఏసీబీ అధికారులు గుర్తించినట్లు పేర్కొన్నారు. సాధారణ ప్రజలు సమర్పించిన దరఖాస్తుల విషయంలో ఏజెంట్లకు కార్యాలయంలో స్వేచ్ఛగా ప్రవేశం ఉండటం, సంబంధిత ఆర్టీఏ సిబ్బందితో పనులు పూర్తయ్యే వరకు వారు వ్యవహరిస్తున్న విషయాన్ని అధికారులు గమనించారు.అలాగే కార్యాలయంలో రికార్డులు, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించకపోవడం, సిబ్బంది విధులపై తగిన పర్యవేక్షణ లేకపోవడం వంటి లోపాలను ఏసీబీ గుర్తించింది.డ్రైవింగ్ పరీక్షలు నిర్వహించే ప్రదేశం రవాణా శాఖ ప్రమాణాలకు అనుగుణంగా లేదని, డ్రైవింగ్ ట్రాక్‌లో సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదని ఏసీబీ తనిఖీల్లో వెల్లడైంది.ప్రజల నుంచి లంచం డిమాండ్ చేసే ప్రభుత్వ ఉద్యోగులపై ఫిర్యాదు చేసేందుకు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సంప్రదించాలని అధికారులు సూచించారు.

ప్రజావాణి అర్జీలకు స్పందన కరువు...!

-నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు -మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం



అగస్టు 17న ప్రజావాణిలో ఫిర్యాదు...



సెట్ బ్యాక్ లేని నిర్మాణం...

రాయికల్-మీడియా టుడే-అక్టోబర్ 6:

రాయికల్ మండల వ్యాప్తంగా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణిలో సమర్పిస్తున్న అర్జీలపై సకాలంలో స్పందించే అధికారులు కరువైనారు. రాయికల్ పట్టణంకు సంబంధిత పిర్యాదుల పట్ల మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి కొనసాగుతోంది.. నెలలు గడుస్తున్నా కొన్ని ఫిర్యాదులను పరిష్కరించడం లేదని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి చెందిన మీనేష్ ఆగస్టు 17న జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. తన స్థలం ముందు సెట్ బ్యాక్ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదు చేసి 50రోజులు గడుస్తున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. మున్సిపల్ పరిధిలోఅక్రమ నిర్మాణాలు, స్థల వివాదాలు తదితర అంశాలపై సకాలంలో చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో వివాదాలు క్రిమినల్, సివిల్ సమస్యలకు దారితీసే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజావాణిలో అందిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి, నిబంధనల ప్రకారం విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో విజయవంతంగా మెగా రక్తదాన శిబిరం

ప్రధాని మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప అభియాన్-



కోదాడ, అక్టోబర్ 06(మీడియా టుడే)-:

భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సేవా సంకల్ప అభియాన్' మెగా రక్తదాన శిబిరం విజయవంతంగా జరిగింది. కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆపదలో ఉన్న వారికి రక్తం అందించి ప్రాణాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా భావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.మెగా రక్తదాన శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ బీజేపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, బ్లడ్ క్యాంప్ నిర్వాహకులు విద్యాసాగర్ రావు, కన్వీనర్ కొదుమూరి ప్రవీణ్, జల్లా జనార్దన్ రావు, నాగేంద్ర చారి, ఏపూరి సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వర స్వామి సన్నిధిలో టిఆర్ఎస్ చీఫ్ కవిత

- వేములవాడలో ప్రత్యేక పూజలు - సంప్రదాయబద్ధంగా స్వాగతం - వేద ఆశీర్వచనం అందజేసిన పండితులు





వేములవాడ, అక్టోబర్ 6 :
తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వేములవాడలోని ప్రసిద్ధ శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు వేద పండితులు, ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం కవితకు పూర్ణకుంభ స్వాగతం అందించిన అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమేశ్వర స్వామిని దర్శించుకుని రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేసినట్లు సమాచారం. ప్రత్యేక పూజల అనంతరం వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనం అందించారు. స్వామివారి మహిమ, ఆలయ విశిష్టతను వివరిస్తూ ఆమెకు ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను కవితకు అందజేశారు. ఆలయ మర్యాదల ప్రకారం శేషవస్త్రాలు సమర్పించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దేవస్థానం నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల వివరాలను ఆమెకు తెలియజేశారు. వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం దేశవ్యాప్తంగా భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిందని ఆలయ వర్గాలు పేర్కొన్నాయి. ప్రతిరోజూ వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కవిత ఆలయ దర్శనం ప్రశాంతంగా ముగియగా, పలువురు భక్తులు ఆమెతో కలిసి స్వామివారి ఆశీస్సులు పొందారు.


క్రిషాంక్ అరెస్ట్‌పై కేటీఆర్ ఆగ్రహం

- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

- ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని ఆరోపణ

- రాహుల్ గాంధీకి బహిరంగ సవాల్

హైదరాబాద్, అక్టోబర్ 6:
బీఆర్ఎస్ నాయకుడు మన్నె క్రిషాంక్ అరెస్ట్ వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. సామాజిక మాధ్యమ వేదికగా చేసిన వ్యాఖ్యల్లో రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎనుముల కుటుంబానికి సంబంధించిన అవినీతి అంశాలను ఆధారాలతో ప్రశ్నించినందుకే మన్నె క్రిషాంక్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నించే వారిని లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేయడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. విభిన్న అభిప్రాయాలను వ్యక్తం చేసే వారిని అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానంగా మారిందని విమర్శించారు. దేశానికి ప్రధానమంత్రి కావాలని ఆశిస్తున్న రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన సమయంలో నిరంకుశ ధోరణిని ప్రోత్సహిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఢిల్లీలో రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతూనే తెలంగాణలో మాత్రం భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార దుర్వినియోగం జరుగుతోందని, ప్రతిపక్ష నాయకులను వేధించడం సాధారణంగా మారిందని అన్నారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను ఇతర పార్టీల్లోకి



ఆహ్వానించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తోందని ఆరోపించారు.రాహుల్ గాంధీ తరచూ ఎన్నికల వ్యవస్థ, ఓటర్ల హక్కుల గురించి మాట్లాడుతున్నప్పటికీ తెలంగాణలో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఆధారాలతో ప్రశ్నించిన వారిపై చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. రాజకీయ విమర్శలను ఎదుర్కోలేక అరెస్టుల మార్గాన్ని ఎంచుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రతిపక్ష గొంతుకలను అణచివేసే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. మన్నె క్రిషాంక్ అరెస్ట్ అంశంపై పార్టీ న్యాయపరంగా, రాజకీయపరంగా పోరాడుతుందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను గౌరవించి రాజకీయ కక్షసాధింపు చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

దసరా, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లపై సమీక్ష

- ప్రజల భద్రతకు తొలి ప్రాధాన్యం - అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

- అధికారులకు మాజీ మంత్రి కొండా సురేఖ సూచనలు



వరంగల్, అక్టోబర్ 6
వరంగల్ నగరంలోని రంగలీల మైదానం, ఉర్సు గుట్ట, కరీమాబాద్, ఉర్సు ప్రాంతాల్లో నిర్వహించనున్న దసరా ఉత్సవాలు, రావణ వధ, సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై మాజీ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు భారీ సంఖ్యలో ప్రజలు, మహిళలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ దసరా, బతుకమ్మ వేడుకలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం వేలాది మంది ప్రజలు ఈ వేడుకల్లో పాల్గొంటారని, అందువల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూ డదని స్పష్టం చేశారు. వేడుకల నిర్వహణలో భద్రతా ఏర్పాట్లతో పాటు బారికేడింగ్, తాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని పోలీసు అధికారులను కోరారు. ఉత్సవ ప్రాంగణాల వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కొండా సురేఖ సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం అందుబాటులో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించాలని చెప్పారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, మున్సిపల్ కమిషనర్ టి. వెంకన్న, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. దసరా, సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రశాంతంగా, ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.

సైబర్ మోసాల ..(మొదటిపేజీ తరువాయి)



నకిలీ పెట్టుబడి పథకాల పేరుతో బాధితుడి నుంచి సేకరించిన రూ.11 కోట్లకు పైగా నగదు వివిధ మ్యూల్ ఖాతాల ద్వారా తరలించబడినట్లు విచారణలో బయటపడింది. డబ్బు బదిలీ మార్గాలను విశ్లేషించిన అధికారులు ఒక్కొక్క ఖాతా వెనుక ఉన్న మధ్యవర్తులను గుర్తించి భారీ ఆపరేషన్ చేపట్టారు. ఈ కేసులో అరెస్టయిన వ్యక్తుల వివరాలు, వారి ఆర్థిక లావాదేవీలు, సంబంధిత బ్యాంకు ఖాతాల సమాచారాన్ని సేకరిస్తూ మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు.సోదాల సమయంలో పెద్ద సంఖ్యలో డెబిట్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లు, ఖాళీ చెక్కులు, మొబైల్ ఫోన్లు, గుర్తింపు పత్రాలు, ఖాతాల వివరాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా నమోదైన అనేక సైబర్ నేర కేసుల్లో ఇదే నెట్‌వర్క్ ప్రమేయం ఉండవచ్చని అనుమానిస్తున్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ పెట్టుబడి మోసాలు, డిజిటల్ అరెస్టులు, ఉద్యోగాల పేరుతో మోసాలు, నకిలీ వ్యాపార పెట్టుబడి పథకాలు, ప్రేమ ఉచ్చుల ద్వారా జరిగే మోసాల్లో ఈ ఖాతాలను వినియోగించినట్లు ప్రాథమిక ఆధారాలు లభించినట్లు వెల్లడించారు. అరెస్టు చేసిన నిందితులందరినీ ట్రాన్సిట్ వారెంట్లపై హైదరాబాద్‌కు తరలించి ప్రత్యేక బృందాలు విచారిస్తున్నాయి. ఈ మోసాల వెనుక విదేశీ సైబర్ నేర ముఠాల హస్తం ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ముఖ్యంగా దుబాయ్‌తో పాటు ఇతర దేశాల్లో ఉన్న సూత్రధారులు దేశంలో ఉన్న మధ్యవర్తుల ద్వారా ఈ ఖాతాలను నిర్వహిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విదేశీ నేరగాళ్లతో జరిగిన ఆర్థిక లావాదేవీలు, సంభాషణల వివరాలను సేకరించేందుకు అంతర్జాతీయ స్థాయిలో కూడా సమాచారం మార్పిడి జరుగుతున్నట్లు తెలిసింది.సైబర్ నేరాలు కేవలం కంప్యూటర్లకే పరిమితం కాకుండా భారీ ఆర్థిక నేరాలుగా మారుతున్నాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. కొద్దిపాటి డబ్బు ఆశతో తమ పేర్లపై బ్యాంకు ఖాతాలు, పత్రాలు ఇతరులకు ఇవ్వడం తీవ్రమైన నేరమని స్పష్టం చేస్తున్నారు. ఇలాంటి ఖాతాలు సైబర్ మోసాలకు వేదికగా మారితే ఖాతాదారులే చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా సైబర్ నేరాలపై మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని, ఈ కేసులో ఇంకా అనేక మంది కీలక వ్యక్తులను గుర్తించే దిశగా దర్యాప్తు వేగవంతం చేసినట్లు సైబర్ సెక్యూరిటీ బ్యూరో వెల్లడించింది.

ఏడాదిలోపే ఇందిరమ్మ టవర్స్..

(మొదటిపేజీ తరువాయి)



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 7 వేలకుపైగా దరఖాస్తులు అందాయని, క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం 5,218 మంది అర్హులుగా గుర్తించినట్లు మంత్రి వివరించారు. అర్హులైన వారిలో పూర్తి పారదర్శకతతో లక్కీ డ్రా నిర్వహించి తొలి విడతలో 480 కుటుంబాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపిక ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించామని, ప్రతి లబ్ధిదారుడికి సంబంధిత ధ్రువపత్రాలు అందజేస్తామని చెప్పారు. ఇళ్ల కేటాయింపులో ఎలాంటి రాజకీయ, వ్యక్తిగత జోక్యాలకు తావు లేకుండా వ్యవస్థను రూపొందించినట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం కేటాయించిన 480 ఇళ్లతో కార్యక్రమం ముగిసిపోదని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని మంత్రి పేర్కొన్నారు. మరో మూడు విడతల్లో పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం సుమారు 7.5 ఎకరాల భూమి అందుబాటులో ఉండగా, నియోజకవర్గంలో ఉన్న ఇతర ప్రభుత్వ, గృహనిర్మాణ శాఖ భూములను కూడా గుర్తించి పేదలకు మరిన్ని ఇళ్లు నిర్మించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఇప్పటికే హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు.ఇందిరమ్మ టవర్స్ కేవలం గృహ నిర్మాణ కార్యక్రమం మాత్రమే కాదని, పేదల జీవన ప్రమాణాలను పెంచే సామాజిక మార్పు కార్యక్రమమని మంత్రి పేర్కొన్నారు. సొంత ఇంటి కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వేలాది కుటుంబాలకు ఇది భరోసా కల్పిస్తుందని అన్నారు. లబ్ధిదారులు కూడా తమ ఇళ్ల నిర్మాణాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడబోమని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తాము సొంతంగా నిర్మించుకున్న ఇంటిలా భావించేలా అత్యుత్తమ ప్రమాణాలతో ఇళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. పేదవాడి సొంతింటి కలను హామీలకే పరిమితం చేయకుండా కార్యరూపంలోకి తీసుకువస్తున్న ప్రభుత్వం ఇదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రజల చిన్న చిన్న ఆశయాలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన నివాస సౌకర్యం కల్పించే వరకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ శాఖ కార్యదర్శి వి.పి. గౌతమ్, జిల్లా కలెక్టర్ మను చౌదరి, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.